## Today's News (16.07.2025)

---

***Special Observances***:

- World Snake Day
- Artificial Intelligence Appreciation Day
- On July 16, 1945, the United States tested the world's first plutonium atomic bomb, named "Fat Man."
- On July 16, 1965, the Mont Blanc Road Tunnel connecting France and Italy was inaugurated.
- Birth anniversary (1872) of Roald Amundsen, a renowned Norwegian explorer who discovered the South Pole.

***International News:***

- Singapore has retained the title of the world's most expensive city for the third consecutive year, according to the annual report by Julius Baer.
- At the Shanghai Cooperation Organization (SCO) foreign ministers' summit held in Tianjin, Chinese President Xi Jinping urged member nations to enhance their systems to face security threats and build a protective shield.
- The United States has again warned that any country, including India, continuing trade with Russia may face tariffs up to 500%.
- A joint report by WHO and UNICEF revealed that more than half the children in nine countries, including India, are not receiving proper vaccinations.
- Denys Shmyhal, the Prime Minister of Ukraine, has announced his resignation.
- The Supreme Court of U.S  has approved the layoff of 1,400 staff from the Federal Department of Education.
- In Gaza, between Monday night and Tuesday morning, Israeli attacks claimed the lives of 93 people and left 278 injured.

***National News (India):***

- Indian astronaut Shubhamshu Shukla, who visited the International Space Station through the Axiom-4 mission, has safely returned to Earth via the Dragon spacecraft.
- Google announced that Indian students aged 18 and above will receive one-year free subscriptions to access Google Advanced AI tools.
- Scientists from the National Dairy Research Institute (NDRI), Karnal, Haryana have created a new calf using eggs from the cloned GIR cow named "Ganga."
- Manipur police reported the arrest of 7 individuals, including 5 militants from three banned organizations.
- The Yemen government has postponed the execution of a nurse named Nimisha from Kerala, just hours before it was scheduled.
- The Unique Identification Authority of India (UIDAI) has urged parents to update biometric data for children who have completed seven years of age.
- Tesla, the international electric vehicle company, has officially launched its sales operations in Mumbai, India, for the first time.

***State News (Andhra Pradesh):***

- Chief Minister Chandrababu Naidu, during his visit to Delhi, held meetings with Union Home Minister Amit Shah, NITI Aayog member Saraswat, and Delhi Metro officials.
- Microsoft plans to establish a Quantum Research Center in the Quantum Valley of Amaravati, the state capital.
- Due to a low-pressure system over Rajasthan and a monsoon trough over the Bay of Bengal, moderate rains are expected in several areas of the state over the next three days, according to the India Meteorological Department.
- Minister for Education and IT Nara Lokesh has directed officials to ensure internet facilities are available in the computer labs of every high school in the state.

***Sports News:***

- In Kingston, during the third Test match against West Indies, Australia bowled out the opponents for a mere 27 runs in their second innings, thereby sweeping the series 3-0.
- Indian women's T20 team opener Shafali Verma, who performed well in the T20 series against England, has secured the 9th position in the ICC Women's T20 Rankings.
- As part of the European tour, the Indian men's hockey team lost to England with a score of 2-3 in a match held in the Netherlands.
- In the ongoing Japan Open World Tour Super 750 Badminton Tournament in Tokyo, the Indian women's doubles pair Rutaparna Panda and Shwetaparna Panda were defeated in the first round.

## నేటి వార్తలు(16.07.2025)

---

**నేటి ప్రత్యేకత:**

ప్రపంచ పాముల దినోత్సవం

కృత్రిమ మేధ ప్రశంసా దినోత్సవం

"ఫ్యాట్ మ్యాన్" అనే పేరు గల ప్రపంచంలో మొట్టమొదటి ప్లూటోనియం అనుబాంబును అమెరికా జులై 16 1945 న పరీక్షించింది

ఫ్రాన్స్, ఇటలీ దేశాలను కలిపే మాంట్ బ్లాంక్ సొరంగం రోడ్డు మార్గము జులై 16 1965 న ప్రారంభమైంది

చంద్రుడు పై మొదటిసారిగా మానవుని దింపే లక్ష్యంతో అపోలో 11 రోదసీనౌక జులై 16 1969 న ఫ్లోరిడాలోని కేప్ కెన్నడి నుంచి బయలుదేరింది.

దక్షిణ ధ్రువాన్ని కనుగొన్న ప్రఖ్యాత నార్వే దేశస్తుడైన సాహస అన్వేషకుడు రోల్డ్ అముండ్సెన్ జయంతి(1872)

**అంతర్జాతీయ వార్తలు:**

- వరుసగా మూడవ ఏడాది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరంగా సింగపూర్ నిలిచిందని జూలియస్ బేర్ వార్షిక నివేదిక వెల్లడించింది.
- భద్రతాపరంగా ఎదురవుతున్న సవాళ్లను, ముప్పును ఎదుర్కొనేందుకు ఎస్సీఓ లోని దేశాలు తగిన వ్యవస్థను మెరుగుపరుచుకొని రక్షణ కవచాన్ని ఏర్పాటు చేసుకోవాలని నిన్న తియాంజిన్ లో ప్రారంభమైన షాంఘై సహకార సంస్థ (ఎస్ సి ఓ) విదేశాంగమంతుల సదస్సులో చైనా అధ్యక్షుడు షి జిన్ పింగ్ పిలుపునిచ్చారు.
- రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారతదేశంలో సహా ఇతర దేశాలపై 500% సుంకాలను విధిస్తామని అమెరికా మరోసారి హెచ్చరించింది.
- భారత్ తో సహా ప్రపంచంలోని 9 దేశాలలో సగానికి పైగా పిల్లలకు సరైన టీకాలు అందడం లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ సంయుక్త నివేదిక వెల్లడించింది.
- ఉక్రెయిన్ ప్రధానమంత్రి డెనిస్ ష్మిహాల్ నిన్న తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.
- అమెరికా ఫెడరల్ విద్యా శాఖలో 1400 మంది సిబ్బంది లే ఆఫ్ నకు నిన్న అమెరికా సుప్రీంకోర్టు అనుమతించింది.
- గాజాలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు ఇజ్రాయిల్ జరిపిన దాడులలో మొత్తం 93 మంది మృతిచెందగా 278 మంది గాయాల పాలయ్యారు.

**జాతీయ వార్తలు:**

- యాక్సియం -4 ప్రైవేటు యాత్ర ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లోకి అడుగుపెట్టిన భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా నిన్న డ్రాగన్ వ్యోమనౌక ద్వారా క్షేమంగా భూమికి తిరిగి వచ్చాడు.
- 18 ఏళ్లు అంతకు పైబడిన భారతీయ విద్యార్థులు ఏడాది పాటు గూగుల్ అడ్వాన్స్డ్ ఏ ఐ టూల్స్ ను ఉచితంగా వినియోగించుకునేలా ఉచిత సంస్క్రిప్షన్లను ఇవ్వనున్నట్లు గూగుల్ సంస్థ ప్రకటించింది.
- హర్యానాలోని కర్నాల్ జాతీయ డైరీ పరిశోధనా సంస్థ ఎన్.డి.ఆర్.ఐ శాస్త్రవేత్తలు క్లోనింగ్ సాంకేతికత ద్వారా సృష్టించిన "గంగ" అనే గిర్ ఆవు అండాల సహాయంతో మరొక ఆవు దూడను సృష్టించారు.
- మణిపూర్ లో మూడు నిషేధిత సంస్థలకు చెందిన ఐదుగురు మిలిటెంట్లు సహా ఏడుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియజేశారు.
- మరి కొన్ని గంటలలో ఉరిశిక్ష అమలు కావాల్సిన కేరళకు చెందిన నర్స్ నిమిషకు యెమెన్ ప్రభుత్వం ఉరిశిక్షను వాయిదా వేసింది.
- పిల్లలకు ఏడు సంవత్సరాలు వచ్చినప్పటికీ బయోమెట్రిక్ వివరాలు అప్డేట్ చేయకపోయి ఉంటే వెంటనే ఆ ప్రక్రియను పూర్తి చేయాలని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యు ఐ డి ఏ ఐ) సూచించింది.
- అంతర్జాతీయ విద్యుత్ కార్ల సంస్థ టెస్లా నిన్న తొలిసారిగా భారత దేశంలోని ముంబైలో అధికారికంగా విక్రయాలను ప్రారంభించింది.

**రాష్ట్ర వార్తలు:**

- ఢిల్లీలో పర్యటిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా నీతి అయోగ్ సభ్యుడు సారస్వత్ మరియు ఢిల్లీ మెట్రో యండీలతో సమావేశమయ్యారు.
- సాంకేతిక దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ రాష్ట్ర రాజధాని అమరావతి క్వాంటం వ్యాలీలో క్వాంటం పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది.
- రాజస్థాన్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న వాయుగుండం, బంగాళాఖాతంపై కొనసాగుతున్న ఋతుపవన ద్రోణి ప్రభావాలతో రాగల మూడు రోజులలో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఓ మోస్తరు వర్షాలు కురవనున్నట్లు భారత వాతావరణ విభాగం తెలియజేసింది
- రాష్ట్రంలోని ప్రతి ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్ ల్యాబ్ లో ఇంటర్నెట్ సదుపాయం కల్పించాలని విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు.

**క్రీడా వార్తలు:**

- కింగ్ స్టన్ లో వెస్టిండీస్ తో జరుగుతున్న మూడవ టెస్ట్ రెండవ ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా ప్రత్యర్థిని అత్యల్పంగా 27 పరుగులకు ఆలౌట్ చేసి విజయం సాధించడం ద్వారా 3- 0 తో సిరీస్ ను క్లీన్ స్వీప్ చేసింది.
- ఇంగ్లాండ్ తో జరిగిన టి20 సిరీస్ లో రాణించిన భారత మహిళల జట్టు ఓపెనర్ షెఫాలీ వర్మ నిన్న ప్రకటించిన ఐసీసీ మహిళల టి20 ర్యాంకింగ్స్ లో 9వ ర్యాంకును సాధించింది.
- ఐరోపా పర్యటనలో భాగంగా నిన్న నెదర్లాండ్స్ లో ఇంగ్లాండ్ తో జరిగిన మ్యాచ్ లో భారత పురుషుల హాకీ జట్టు 2- 3 గోల్స్ తేడాతో ఓటమిపాలైంది.
- టోక్యోలో జరుగుతున్న జపాన్ ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ సెవెన్ ఫిఫ్టీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో భారత మహిళల డబుల్స్ జోడి రుతుపర్ణ పాండా శ్వేతపర్ణ పాండా తొలి రౌండులో ఓటమి పాలయ్యారు.

**Today's News (17.07.2025)**

---

***Today's Significance:***

- World Emoji Day
- International Justice Day
- South Korea Constitution Day

***International News:***

- Israel carried out airstrikes on the capital city of Damascus yesterday, taking advantage of the ongoing clashes between government forces and the Druze rebel group in Syria.
- NATO warned that it would impose 100% tariffs on India, China, and Brazil if they continue trade relations with Russia.
- A stampede near the GHF (Gaza Humanitarian Fund) food distribution center in Khan Yunis, Gaza, led to the death of 19 people yesterday.
- In Yemen, the National Resistance Force (NRF) fighters, who support the exiled government, achieved their first victory against Houthi rebels yesterday.

***National News:***

- A central cabinet meeting led by Prime Minister Narendra Modi decided to implement the "Pradhan Mantri Dhan Dhanya Krishi Yojana" to support agriculture in 100 backward districts of the country.
- The central government has approved further investment by the public sector company NTPC in the field of renewable energy production.
- The CBSE Academic Director issued instructions to set up "oil boards" in all CBSE schools to display the oil and sugar content of various food items.
- Since the launch of the Aadhaar program, only 1.15 crore Aadhaar numbers have been deactivated, according to the Unique Identification Authority of India (UIDAI).

***State News (Andhra Pradesh):***

- In a meeting held under the Ministry of Jal Shakti, a committee has been formed to resolve water disputes related to the Krishna and Godavari rivers between Andhra Pradesh and Telangana.
- The Chief Minister, while participating in a CII conference held in Delhi, announced the goal of growing Andhra Pradesh's economy to $2.4 trillion in the next 24 years.
- The CM also requested the Union Finance Minister to provide an additional ₹10,000 crore under the Special Assistance to States for Capital Investment (SASCI) for infrastructure development in Andhra Pradesh.
- The Higher Education Department issued orders to allocate 1% quota in diploma, UG, and PG courses to candidates who won awards in NCC events.
- The rules for online degree admissions have been amended, as per the latest orders issued yesterday by the Secretary of Higher Education.
- Due to the low-pressure system expected to form in the Bay of Bengal by Saturday, the Weather Department forecasts heavy rainfall in parts of the state from Friday onwards.

***Sports News:***

- In the first ODI match of the three-match series against England held in Southampton yesterday, the Indian women's cricket team won by 4 wickets.
- In the Japan Open World Tour Super-750 Badminton Tournament being held in Tokyo:
    - PV Sindhu was defeated in the women's singles.
    - In men's events, Lakshya Sen and the doubles pair Satwiksairaj Rankireddy–Chirag Shetty advanced to the pre-quarterfinals.
- The first Test match of the two-match series between India Under-19 and England Under-19 teams held at Beckenham ended in a draw.
- In the FIDE Women's Chess World Cup, India's Divya Deshmukh won her first game in the pre-quarterfinals, currently ongoing in Georgia.
- As per the ICC Test Rankings announced yesterday, England's Joe Root continues to hold the top position.
- Indian women's hockey team striker Deepika won the Poligras Magic Skill Award.

**<u>నేటి వార్తలు(17.07.2025)</u>**

---

<u>నేటి ప్రత్యేకత:</u>

ప్రపంచ ఎమోజీ దినోత్సవం

అంతర్జాతీయ న్యాయ దినోత్సవం

దక్షిణ కొరియా రాజ్యాంగ దినోత్సవం

<u>అంతర్జాతీయ వార్తలు:</u>

- సిరియాలో ప్రభుత్వ దళాలకు, డ్రూజ్ రెబల్ గ్రూపునకు మధ్య జరుగుతున్న ఘర్షణను ఆసరాగా చేసుకుని రాజధాని డమాస్కస్ పై నిన్న ఇజ్రాయిల్ బాంబుదాడులు చేసింది.
- రష్యా తో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తే భారత్, చైనా, బ్రెజిల్ దేశాలపై 100% సుంకం విధిస్తామని నాటో హెచ్చరించింది.
- గాజా లోని ఖాన్ యూనిస్ వద్ద గాజా మానవతా నిధి (జి హెచ్ ఎఫ్) ఆహార పంపిణీ కేంద్రం వద్ద నిన్న జరిగిన తొక్కిసలాటలో 19 మంది మరణించారు.
- యెమెన్ లోని హుతీ రెబల్స్ పై అక్కడి ప్రవాస ప్రభుత్వ అనుకూల నేషనల్ రెసిస్టెన్స్ ఫోర్స్ (ఎన్ ఆర్ ఎఫ్) ఫైటర్లు నిన్న తొలి విజయం సాధించారు.

<u>జాతీయ వార్తలు:</u>

- దేశంలో వెనుకబడిన 100 జిల్లాలలో వ్యవసాయానికి చేయూతనందించడానికి "ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన"కార్యక్రమాన్ని అమలు చేయాలని నిన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది.
- పునరుత్పాదక ఇంధనోత్పత్తి రంగంలో మరిన్ని పెట్టుబడులు పెట్టడానికి ప్రభుత్వ రంగ సంస్థ ఎన్టిపిసి కి కేంద్రమంత్రి వర్గం అనుమతులు మంజూరు చేసింది.
- సీబీఎస్ఈ పరిధిలోని అన్ని పాఠశాలలలో వివిధ ఆహార పదార్థాలలో ఉండే నూనె, చక్కెర శాతాన్ని వివరించేలా "ఆయిల్ బోర్డులు" ఏర్పాటు చేయాలని సూచిస్తూ సిబిఎస్ఇ అకాడమిక్ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.
- ఆధార్ కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుంచి కేవలం 1.15 కోట్ల కార్డు నెంబర్లను మాత్రమే డి ఆక్టివేట్ చేసినట్లు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ వెల్లడించింది.

<u>రాష్ట్ర వార్తలు:</u>

- ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో గోదావరి కృష్ణా జలాలకు సంబంధించి వివాదాల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేయాలని కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయించారు.
- వచ్చే 24 సంవత్సరాల లో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లడం లక్ష్యమని నిన్న ఢిల్లీలో జరిగిన సిఐఐ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి ప్రకటించారు.
- రాష్ట్రంలో మౌలిక వస్తువుల కల్పనకు కేంద్రం అందించే ప్రత్యేక ఆర్థిక సాయం పథకం (ఎస్ ఏ ఎస్ సి ఐ) క్రింద ఈ ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ కు రూ 10,000 కోట్లు అదనంగా ఇవ్వాలని ముఖ్యమంత్రి కేంద్ర ఆర్థిక మంత్రిని కోరారు.
- ఎన్.సి.సి. ఈవెంట్ల లో అవార్డులు సాధించిన అభ్యర్థులకు డిప్లమా యుజిపిజి కోర్సులలో 1% కోటా సీట్ల భర్తీకి సంబంధించిన ఉత్తర్వులను నిన్న ఉన్నత విద్యా శాఖ జారీ చేసింది.
- డిగ్రీ ఆన్లైన్ ప్రవేశాలకు సంబంధించి నిబంధనలు సవరిస్తూ ఉన్నత విద్యా శాఖ కార్యదర్శి నిన్న ఉత్తర్వులు జారీ చేశారు.
- బంగాళాఖాతంలో శనివారం నాటికి ఏర్పడి అల్పపీడనం కారణంగా శుక్రవారం నుంచి రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

<u>క్రీడా వార్తలు:</u>

- ఇంగ్లాండ్ తో మూడు మ్యాచ్ ల వన్డే క్రికెట్ సిరీస్ లో భాగంగా నిన్న సౌతాంప్టన్ లో జరిగిన తొలి వన్డే మ్యాచ్ లో భారత మహిళా క్రికెట్ జట్టు 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది.
- టోక్యోలో జరుగుతున్న జపాన్ ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ - 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మహిళల సింగిల్స్ లో పివి సింధు ఓటమిపాలవగా పురుషుడు సింగిల్స్ లో లక్ష్యసేన్ డబుల్ స్లో సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి జోడీ ప్రి క్వార్టర్ ఫైనల్స్ లో ప్రవేశించారు.
- భారత అండర్ - 19, ఇంగ్లాండ్ అండర్ - 19 జట్ల మధ్య రెండు టెస్ట్ మ్యాచ్ల సిరీస్ లో భాగంగా నిన్న బెకన్ హామ్ లో ముగిసిన తొలి టెస్ట్ డ్రా గా ముగిసింది.
- జార్జియా లో జరుగుతున్న ఫిడే మహిళల చెస్ ప్రపంచ కప్ ప్రీ క్వార్టర్ ఫైనల్స్ తొలి గేమ్ లో భారత క్రీడాకారిణి దివ్య దేశ్ ముఖ్ విజయం సాధించింది.
- నిన్న ప్రకటించిన అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ లో ఇంగ్లాండ్ ఆటగాడు జో రూట్ అగ్రస్థానం లో కొనసాగుతున్నాడు.
- భారత మహిళల హాకీ జట్టు స్ట్రైకర్ దీపిక పోలిగ్రాస్ మ్యాజిక్ స్కిల్ అవార్డును గెలుచుకుంది.

**Today's News (18.07.2025)**

---

***Special Observances Today*:**

- World Listening Day
- International Nelson Mandela Day
- Birth anniversary of Nelson Mandela (1918), Nobel Peace Prize winner and anti-apartheid leader from South Africa.

***International News*:**

- A 7.3 magnitude earthquake struck near the coast of Alaska, USA on Thursday. Although tsunami warnings were issued, they were later withdrawn.
- Pakistan, Afghanistan, and Uzbekistan signed a trilateral agreement to build a railway line at a cost of $6.4 billion.
- In Pakistan, a bus transporting army personnel from Karachi to Quetta was attacked by the Fateh group of the Baloch Liberation Army (BLA), killing 27 soldiers.
- In Sri Lanka, remains of 65 skeletons linked to the 1990 clashes with LTTE were recently unearthed near Chemmani in Jaffna district.
- Ukrainian President Zelensky announced plans to appoint Yulia Svyrydenko, the current Deputy Prime Minister and Finance Minister, as the new Prime Minister, replacing Denys Shmyhal.
- The US Senate approved a $9 billion spending control bill proposed by former President Donald Trump.
- A ceasefire agreement brokered by Turkey and Arab nations between the Syrian government and the Druze minority group has come into effect.
- A massive fire in a five-storey shopping mall in Kut city, Iraq, claimed the lives of 61 people, according to officials.

***National News (India):***

- India successfully test-fired its indigenous short-range ballistic missiles, Prithvi-2 and Agni-1, from Chandipur, Odisha. Additionally, the Akash Prime missile was tested in Ladakh to boost high-altitude combat readiness.
- Due to continuous heavy rainfall over the past two days, the Amarnath Yatra has been temporarily suspended.
- The Supreme Court reaffirmed that tribal women or their legal heirs have equal rights in ancestral property.
- The High Court directed insurance companies to directly deposit accident compensation amounts into the victims' accounts.
- ISRO Chairman Dr. V. Narayanan announced that 23 space missions are planned for the coming year.
- The INS Nistar, a modern submarine rescue ship, will be dedicated to the nation today in Visakhapatnam.
- The Indian Institute of Astrophysics, Bengaluru released videos and time-lapse images of the newly discovered ATLAS comet.
- A list of 79 young entrepreneurs (under 30) who have significantly impacted the Indian economy was released by Avendus Wealth Hurun India. Among them, Zepto founders Kaivalya Vohra and Adit Palicha secured the top two positions.

***State News (Andhra Pradesh):***

- Andhra Pradesh won five awards in the Swachh Survekshan 2024–25 urban development competition organized by the Central Government.
  - Vijayawada, Guntur, and Tirupati won in the Super Swachh League.
  - Visakhapatnam was recognized in the special category.
  - Rajahmundry received the Swachh City of the State award.
- CM Chandrababu Naidu released water from the Handri-Neeva Sujala Sravanti Pumping Station in Malla village, Nandyal district.
- The state government announced chairpersons for 66 agricultural market committees, including 35 women.
- The Indian Meteorological Department forecasted gusty winds and heavy rains in various parts of the state till July 24.
- For the first time in the state, the Green Hydrogen Summit 2025 will be held today at APSCHE University, Amaravati, with the Chief Minister attending as chief guest.

***Sports News:***

- Indian Grandmasters Arjun Erigaisi and R Praggnanandhaa entered the quarterfinals of the Freestyle Grand Slam Tour Chess Tournament in Las Vegas.
- In the Japan Open World Tour Super 750 in Tokyo, the Indian men's doubles pair Satwik Sairaj and Chirag Shetty were eliminated in the pre-quarterfinals, and Lakshya Sen lost in men's singles.
- In the Swiss Open Tennis Tournament, Indian duo Arjun Khade and Vijay Sundar Prashanth defeated the second-seeded pair to enter the semifinals.
- Kenyan marathon runner Ruth Chepngetich, who set a world record, was suspended by the World Anti-Doping Agency.
- West Indies star all-rounder Andre Russell announced his retirement from international cricket yesterday.

## నేటి వార్తలు(18.07.2025)

---

**నేటి ప్రత్యేకత:**

ప్రపంచ వినికిడి దినోత్సవం

అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినోత్సవం

దక్షిణాఫ్రికాలో జాతి వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన నాయకుడు నోబెల్ శాంతి బహుమతి గ్రహీత నెల్సన్ మండేలా జయంతి (1918)

**అంతర్జాతీయ వార్తలు:**

- అమెరికాలోని అలస్కాతీరంలో 7.3 తీవ్రతతో గురువారం భూకంపం సంభవించగా సునామీ హెచ్చరికలు జారీచేసి తదనంతరం ఉపసంహరించారు.
- పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, ఉజ్బెకిస్తాన్ ల మధ్య 6.4 బిలియన్ డాలర్ల వ్యయంతో రైల్వే లైన్ ఏర్పాటు చేసే త్రైపాక్షిక ఒప్పందంపై మూడు దేశాలు నిన్న సంతకాలు చేశారు
- పాకిస్తాన్ లో కరాచీ నుంచి క్వెట్టా కు పాకిస్తానీ సైనికులను తరలిస్తున్న బస్సుపై బాలోచ్ లిబరేషన్ ఆర్మీ బి ఎల్ ఏ కు చెందిన ఫతే బృందం చేసిన దాడిలో 27 మంది సైనికులు మృతి చెందారు.
- శ్రీలంకలో జాఫ్నా జిల్లాలోని చెమ్మనీ వద్ద 1990లో జరిగిన ఎల్టిటిఈ ఘర్షణలు లో మృతి చెందిన 65 మంది అస్థిపంజరాలు తాజాగా బయటపడ్డాయి.
- ఉక్రెయిన్ ప్రధానమంత్రి గా డెనిస్ ష్మిహాల్ స్థానంలో ఉప ప్రధానమంత్రి, ఆర్థిక మంత్రి గా ఉన్న యూలియా స్వీరిడెంకో ను నియమించనున్నట్లు అధ్యక్షుడు జెలెన్ స్కీ ప్రకటించారు.
- అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 9 బిలియన్ డాలర్ల వ్యయ నియంత్రణ బిల్లుకు సెనేట్ నిన్న ఆమోదం తెలిపింది
- అమెరికా తుర్కియే అరబ్ దేశాల మధ్యవర్తిత్వంతో సిరియా ప్రభుత్వానికి ఆ దేశం లోని డ్రూజ్ మైనారిటీ వర్గానికి మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం నిన్నటి నుంచి అమలులోకి వచ్చింది.
- ఇరాక్ లోని కట్ నగరంలో ఓ అయిదంతస్తుల షాపింగ్ మాల్ లో చోటు చేసుకున్న ఘోర అగ్నిప్రమాదం లో 61 మంది వరకు ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలియజేశారు.

**జాతీయ వార్తలు:**

- దేశీయంగా తయారైన స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణులైన పృథ్వీ -2, అగ్ని - 1 లను ఒడిస్సా లోని చాందీపూర్ సమీకృత పరీక్షా కేంద్రం నుంచి , ఎత్తైన ప్రాంతాలలో పోరాట సామర్థ్యాలను పెంచుకునే లక్ష్యంతో ఆకాష్ ప్రైమ్ క్షిపణిని లద్దాఖ్ లో భారత సైన్యం నిన్న విజయవంతంగా పరీక్షించింది.
- గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అమర్నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు.
- గిరిజన మహిళలకు లేదా చట్టబద్ధమైన ఆమె వారసులకు పూర్వీకుల ఆస్తులలో సమాన వాటా ఉంటుందని నిన్న సుప్రీంకోర్టు తీర్పు విలువరించింది.
- వాహన ప్రమాద సంఘటనలలో బాధితుల నష్టపరిహారాన్ని భీమా సంస్థలు నేరుగా వారి ఖాతాలలోనే జమ చేయాలని హైకోర్టు పాలనాపరమైన ఉత్తర్వులు జారీ చేసింది.
- వచ్చే ఏడాది లో 23 అంతరిక్ష మిషన్లు చేపట్టబోతున్నట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్ డాక్టర్ వి నారాయణన్ తెలియజేశారు.
- ఆపదలో చిక్కుకునే జలాంతర్గాములను రక్షించడానికి ఆధునిక పరిజ్ఞానంతో నిర్మించిన ఐ.ఎన్.ఎస్ నిస్తార్ నౌకను నేడు విశాఖపట్నంలో జాతికి అంకితం చేయనున్నారు.
- బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ ఇటీవల గుర్తించిన అట్లా తోకచుక్క వీడియో, టైమ్ లాప్స్ చిత్రాల సమాహారాన్ని నిన్న విడుదల చేసింది.
- దేశంలో 30 ఏళ్లలోపు వయసులోనే ఆర్థిక వ్యవస్థ పై దానిని ఏమైనా ప్రభావం చూపుతున్న 79 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తల జాబితాను అవెండస్ వెల్త్ హురున్ ఇండియా విడుదల చేయగా ఈ జాబితాలో జెప్టో వ్యవస్థాపకులు కైవల్య వోహ్రా, ఆదిత్ పలిచా లు తొలి రెండు ర్యాంకులు సాధించారు

**రాష్ట్ర వార్తలు:**

- కేంద్ర ప్రభుత్వ పట్టణ అభివృద్ధి శాఖ నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2024- 25 పోటీలో ఆంధ్రప్రదేశ్ 5 అవార్డులను గెలుచుకుంది. సూపర్ స్వచ్ఛ లీగ్ లో విజయవాడ గుంటూరు తిరుపతి నగరాలు, ప్రత్యేక విభాగంలో విశాఖపట్టణం, స్వచ్ఛ షెహర్ ఆఫ్ ది స్టేట్ గా రాజమండ్రి అవార్డు కు ఎంపికయ్యాయి.
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిన్న నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యా లోని హంద్రీ నీవా సుజల స్రవంతి పంపింగ్ స్టేషన్ నుంచి నీటిని విడుదల చేశారు.
- రాష్ట్రవ్యాప్తంగా 66 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్ లను రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రకటించగా ఇందులో 35 మంది మహిళలు ఉన్నారు.
- రాబోయే రెండు రోజులలో ఈదురుగాలి వీచే అవకాశం ఉందని, రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఈనెల 24 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం తెలియజేసింది.
- రాష్ట్రంలోనే మొదటిసారిగా అమరావతి లోని ఏపీఎస్ఆర్యం విశ్వవిద్యాలయంలో నేడు గ్రీన్ హైడ్రోజన్ సమిట్ - 2025 జరగనుండగా దీనికి ముఖ్య మంత్రి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు

**క్రీడా వార్తలు:**

- లాస్ వేగాస్ లో జరుగుతున్న ఫ్రీ స్టైల్ గ్రాండ్ స్లామ్ టూర్ చెస్ టోర్నమెంట్ లో భారత గ్రాండ్ మాస్టర్లు అర్జున్ ఇరిగేశి, ప్రజ్ఞానంద లు క్వార్టర్ ఫైనల్స్ లో ప్రవేశించారు.
- టోక్యోలో జరుగుతున్న జపాన్ ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 750 టోర్నమెంట్ పురుషుల డబుల్స్ లో భారత జోడి సాత్విక్ సాయిరాజ్ చిరాగ్ శెట్టి జంట ప్రి క్వార్టర్ ఫైనల్స్ లో ఓటమి పాలవగా పురుషుల సింగిల్స్ లో లక్ష్యసేన్ ఓటమి పాలయ్యారు.
- స్విస్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ లో భారత జోడి అర్జున్ ఖడే, విజయ్ సుందర్ ప్రశాంత్ జంట రెండో సీడ్ జోడిని ఓడించి సెమీఫైనల్స్ లో ప్రవేశించింది.
- మహిళా మారథాన్ లో ప్రపంచా రికార్డు సృష్టించిన కెన్యా అథ్లెట్ రూత్ చెప్ గెటిచ్ పై ప్రపంచ డోపింగ్ సమగ్రత విభాగం సస్పెన్షన్ విధించింది.
- ప్రపంచ టి20 క్రికెట్ లో స్టార్ ఆల్ రౌండర్ వెస్టిండీస్ ఆటగాడు ఆండ్రీ రసెల్ నిన్న అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్మెంట్ ప్రకటించాడు.

## Today's News (19.07.2025)

***Special Events of the Day:***

- On July 19, 1969, the then Prime Minister of India, Indira Gandhi, nationalized 14 major banks that held deposits exceeding 50 crore rupees.
- Martyrs' Day is observed in Myanmar.
- Birth anniversary of Mangal Pandey (1827), the initiator of the Sepoy Mutiny.

***International News:***

- The United States has officially designated The Resistance Front (TRF), responsible for the terrorist attack in Pahalgam, as a terrorist organization.
- At the 9th East Asian Mathematics Education Conference held in Seoul, South Korea, traditional Indian mathematical methods received special recognition.
- The U.S. House of Representatives approved President Donald Trump's proposal to cancel a $1.1 billion fund allocated to the Corporation for Public Broadcasting (CPB) and $8 billion set aside for aid programs in various countries.
- A stampede near the Gaza Humanitarian Fund's (GHF) food distribution center in Khan Younis, Gaza, resulted in the death of 19 people.
- Brazil's Supreme Court has ordered former President Jair Bolsonaro to wear an electronic monitoring device to track his movements.

***National News:***

- During his visit to Bihar, Prime Minister Narendra Modi inaugurated development projects worth over ₹7,000 crore and addressed a public gathering in Motihari.
- Tata Group announced the establishment of a special trust with ₹500 crore for the victims of the Ahmedabad plane crash.
- The induction of the driving support vessel INS Nissar into the Indian Navy's defense system marks another significant milestone, said Minister of State for Defence Sanjay Seth.
- Due to monsoon impact, rainfall in India this year has been 9% higher than usual, according to the Meteorological Department's data.
- The central government informed the Supreme Court that it is making every effort to safely bring back Nimishapriya, an Indian nurse facing the death penalty in Yemen.

***State News (Andhra Pradesh):***

- During the Green Hydrogen Summit 2025 held at SRM University, Chief Minister announced that a Green Hydrogen Valley will be established in the state capital, Amaravati.
- The Disaster Management Authority forecasted widespread rains and strong winds across many regions of the state over the next five days.
- A ministerial committee reviewed the implementation of Rule of Reservation for SC/ST employees in promotions across various states.
- As part of the 3rd World Telugu Conference – 2026, to be held in Amaravati, the Andhra Saraswatha Parishat announced an international short film competition on the development of the Telugu language.
- The Higher Education Council has issued a notification allowing colleges to transition to a single-major subject system for degree courses.
- Departmental examinations for state government employees will be conducted from July 27 to August 1, announced APPSC.

***Sports News:***

- Indian players Humpy, Harika, Divya, and Vaishali have entered the quarterfinals of the FIDE Women's World Cup Chess Tournament being held in Batumi, Georgia.
- India is preparing with the aim of being in the top five medal-winning nations at the 2036 Olympics, announced Home Minister Amit Shah at the felicitation ceremony for the Indian contingent of the World Police and Fire Games.
- The BCCI earned a record ₹9,741 crore in revenue during the 2023–24 financial year.
- India's Under-31 team won the bronze medal at the recently concluded World Youth Team Bridge Championship in Italy.
- At the Asia Junior Mixed Team Badminton Tournament in Indonesia, India defeated Sri Lanka 110–69.
- In the Triangular T20 Series held in Harare, New Zealand defeated Zimbabwe by 8 wickets in yesterday's match.

## నేటి వార్తలు(19.07.2025)

---

**నేటి ప్రత్యేకత:**

1969 జూలై 19వ తేదీన అప్పటి భారత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 50 కోట్ల రూపాయలకు మించిన డిపాజిట్లు కలిగిన 14 ప్రముఖ బ్యాంకులను జాతీయం చేసింది.

మయన్మార్ లో అమరవీరుల దినోత్సవం

సిపాయిల తిరుగుబాటు ప్రారంభకుడు, మంగళ్ పాండే జయంతి(1827)

**అంతర్జాతీయ వార్తలు:**

- పహల్గాం ఉగ్రవాద దాడికి పాల్పడిన “ది రెసిస్టెన్స్ ఫ్రంట్” (టి ఆర్ ఎఫ్) ను ఉగ్రవాద సంస్థగా గుర్తిస్తూ అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది.
- దక్షిణ కొరియా రాజధాని నగరం సియోల్ లో జరుగుతున్న తూర్పు ఆసియా 9వ గణిత విద్యా సదస్సులో భారతీయ సంప్రదాయ గణిత పద్ధతులకు ప్రత్యేక గుర్తింపు లభించింది.
- అమెరికాలో పబ్లిక్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ సిపిబికి 110 కోట్ల డాలర్లు, వివిధ దేశాలలో సహాయ కార్యక్రమాలకు 800 కోట్ల డాలర్ల కేటాయింపును రద్దు చేయాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేస్తున్న విన్నపాన్ని అమెరికా కాంగ్రెస్ దిగువ సభ నిన్న ఆమోదించింది.
- గాజాలోని ఖాన్ యూనిస్ ప్రాంతంలో గాజా మానవతా నిధి (జిహెచ్ఎఫ్) ఆహార పంపిణీ కేంద్రం వద్ద జరిగిన తొక్కిసలాటలో 19 మంది మృతి చెందారు.
- బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైల్ బోల్సోనారో కాలికి ఎలక్ట్రానిక్ పర్యవేక్షక పరికరాన్ని అమర్చి ఆయన కదలికలని గమనించాలని బ్రెజిల్ సుప్రీంకోర్టు ఆదేశించింది.

**జాతీయ వార్తలు:**

- బీహార్లో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిన్న రూ. 7000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు అనంతరం మోతీహారీ లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు.
- అహ్మదాబాద్ విమాన ప్రమాద బాధితుల కోసం రూ 500 కోట్లతో ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు చేస్తున్నట్లు టాటా గ్రూపు నిన్న ప్రకటించింది.
- నౌకాదళ రక్షణ వ్యవస్థలోకి డ్రైవింగ్ సపోర్టు వెజల్ ఐఎన్ఎస్ నిస్సార్ ప్రవేశం మరో మైలురాయి వంటిదని రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ అన్నారు.
- దేశంలో ఈ ఏడాది ఇప్పటివరకు రుతుపవనాలు ప్రభావం కారణంగా 9 శాతం అదనంగా వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ గణాంకాలు వెల్లడించాయి.
- యెమెన్ లో మరణ శిక్షణ ఎదుర్కొంటున్న భారతీయ నర్సు నిమిషప్రియ ను దేశానికి సురక్షితంగా తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నిస్తోందని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది.

**రాష్ట్ర వార్తలు:**

- రాష్ట్ర రాజధాని అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ఏర్పాటు చేయనున్నట్లు నిన్న ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో నిర్వహించిన గ్రీన్ హైడ్రోజన్ సమిట్ - 2025 లో పాల్గొన్న ముఖ్యమంత్రి పేర్కొన్నారు.
- రాష్ట్రంలో ఐదు రోజులపాటు పలు ప్రాంతాలలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలియజేసింది.
- వివిధ రాష్ట్రాలలో పదోన్నతులలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ విధానం అమలుపై నిన్న మంత్రుల కమిటీ సచివాలయంలో సమీక్షించింది.
- అమరావతిలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు - 2026 సందర్భంగా తెలుగు భాషా వికాసం పై అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర సారస్వత పరిషత్తు తెలియజేసింది.
- డిగ్రీ అమలు చేయనున్న సింగిల్ మేజర్ సబ్జెక్టు విధానం లోకి కళాశాలలు మారెందుకు అవకాశం కల్పిస్తూ ఉన్నత విద్యా మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది.
- రాష్ట్ర ఉద్యోగులకు శాఖా పరమైన పరీక్షలు ఈనెల 27 నుంచి ఆగస్టు ఒకటి వరకు జరగనున్నాయని ఏపీపీఎస్సీ ప్రకటన విడుదల చేసింది

**క్రీడా వార్తలు:**

- జార్జియా లోని బటుమి లో జరుగుతున్న ఫిడే మహిళల ప్రపంచకప్ చెస్ టోర్నమెంట్ లో భారత క్రీడాకారిణి లు హంపి, హారిక, దివ్య, వైశాలి లు క్వార్టర్ ఫైనల్స్ లో ప్రవేశించారు.
- 2036 ఒలింపిక్స్ లో టాప్ - 5 లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు నిన్న ప్రపంచ పోలీస్ ఫైర్ క్రీడలలో పాల్గొనే భారత బృందం సన్మాన కార్యక్రమంలో హోం మంత్రి అమిత్ షా తెలియజేశారు.
- 2023 24 ఆర్థిక సంవత్సరంలో బీసీసీఐ రికార్డు స్థాయిలో 9741 కోట్ల ఆదాయాన్ని సంపాదించింది
- ఇటలీలో ముగిసిన ప్రపంచ యూత్ టీం బ్రిడ్జి ఛాంపియన్షిప్ లో భారత అండర్- 31 జట్టు కాంస్య పతకం సాధించింది.
- ఇండోనేషియాలో జరుగుతున్న ఆసియా జూనియర్ మిక్స్డ్ టీం బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో భారత జట్టు 110- 69 తో శ్రీలంకను ఓడించింది.
- ముక్కోణపు టి20 సిరీస్ లో భాగంగా నిన్న హరారే లో జింబాబ్వే తో జరిగిన మ్యాచ్ లో న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

## Today's News (21.07.2025)

---

***Today's Significance:***

- National Junk Food Day
- Belgium National Day
- Guam Liberation Day
- Birth anniversary of renowned American writer and Nobel Prize laureate in Literature, Ernest Hemingway (1899)
- On July 21, 1960, Sirimavo Bandaranaike took oath as the Prime Minister of Sri Lanka, becoming the first female Prime Minister in the world, creating history.

***International News:***

- Israel launched fierce airstrikes yesterday at two places in Gaza, targeting Palestinians waiting for food supplies, killing 86 people.
- Ukrainian President Zelensky stated that Ukraine is ready to resume peace talks with Russia that were halted last month.
- In Indonesia, a fire broke out on the ferry "KM Barcelona 5" en route to Manado, the capital of North Sulawesi province, resulting in the deaths of five people, including a pregnant woman.
- On the Russian Pacific Coast, five earthquakes occurred on Sunday, including a 7.5 magnitude quake, prompting a tsunami alert from the U.S. Geological Survey.
- Due to the Vipa Typhoon, massive destruction occurred in Hong Kong and China, while heavy rains in South Korea led to the death of 17 people.
- In Pakistan, 203 people have died since June due to heavy rains, with 123 deaths reported from the Punjab province, according to officials.

***National News:***

- Parliament sessions are set to begin today. An all-party meeting was held yesterday under the leadership of Rajya Sabha leader JP Nadda.
- Over 100 MPs have signed a motion for the impeachment of High Court Justice Yashwant Varma, who is facing allegations related to the seizure of large bundles of cash from his house, as stated by Parliamentary Affairs Minister Kiren Rijiju.
- The Indian Council of Medical Research (ICMR) is developing 'AdFalciVax', a multi-stage indigenous recombinant chimeric malaria vaccine to eradicate malaria.
- The Madras High Court criticized the Enforcement Directorate (ED) stating, "You are not a drone to attack every crime, nor a super cop to investigate everything that comes to your notice."
- ISRO Chairman Dr. V. Narayanan announced that India will establish its own space station by 2035.

***State News (Andhra Pradesh):***

- A surface trough formed over the west-central and northwest Bay of Bengal is expected to develop into a low-pressure system by Wednesday, likely to bring heavy rains to several parts of the state over the next five days, according to the Amaravati Meteorological Center.
- Social Welfare Minister Dola Sri Bala Veeranjaneya Swamy announced that free coaching for competitive exams will be provided soon to unemployed SC/ST youth through Ambedkar Study Circle.
- The web options deadline for admissions into diploma courses at Acharya N.G. Ranga Agricultural University has been extended until July 25, according to the university registrar.
- In the liquor scam case, arrested MP Peddireddy Mithun Reddy has been sent to judicial remand until August 1 by the Vijayawada ACB Court.

***Sports News:***

- In the FIDE Women's World Cup Chess Tournament held in Batumi, Georgia, Indian players Koneru Humpy and Vaishali Rameshbabu have reached the semi-finals, making history.
- In the World Athletics Continental Tour Meet held in Portugal, Indian long jumper Murali Sreeshankar secured first place with a jump of 7.75 meters.
- In the first match of a 3-match T20 series against Pakistan, held in Mirpur, Bangladesh, Bangladesh won by 7 wickets.
- In the IBSF World 6-Red Snooker Championship in Manama, Bahrain, Indian player Pankaj Advani has secured a knockout berth.
- In the Asian Junior Mixed Team Badminton Championship held in Solo, Indonesia, India defeated Hong Kong with a score of 110-100.
- In the World Championship of Legends (WCL), the match between India and Pakistan scheduled for yesterday was cancelled as Indian players refused to play against Pakistan.

**<u>నేటి వార్తలు(21.07.2025)</u>**

---

<u>*నేటి ప్రత్యేకత:*</u>
జాతీయ జంక్ ఫుడ్ దినోత్సవం
బెల్జియం జాతీయ దినోత్సవం
గువామ్ విముక్తి దినోత్సవం
ప్రముఖ అమెరికన్ రచయిత, నోబెల్ సాహిత్య బహుమతి గ్రహీత ఎర్నెస్ట్ హెమ్మింగ్వే జయంతి(1899)
1960 జులై 21వ తేదీన సిరిమావో బండారు నాయకే శ్రీలంక ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ద్వారా ప్రపంచంలోనే తొలి మహిళా ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించారు.

<u>*అంతర్జాతీయ వార్తలు:*</u>

- గాజాలో ఆహారం కోసం ఎదురుచూస్తున్న పాలస్తీనియన్లపై రెండు చోట్ల ఇజ్రాయిల్ నిన్న జరిపిన భీకర వైమానిక దాడులలో 86 మంది మరణించారు.
- రష్యాతో గత నెలలో నిలిచిపోయిన శాంతి చర్చలను పెరిగి ప్రారంభించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ప్రకటించారు.
- ఇండోనేషియాలో ఉత్తర సులవేసి ప్రావిన్స్ రాజధాని మనాడో కు బయలుదేరిన “కే ఏం బార్సిలోనా 5” అనే ఫెర్రీ లో మంటలు తలరేగిన సంఘటనలో ఓ గర్భిణీ సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.
- రష్యా పసిఫిక్ తీరంలో ఆదివారం నాడు రిక్టర్ స్కేలుపై 7.5 తీవ్రత గల భూకంపంతో సహా వరుసగా ఐదు భూకంపాలు సంభవించడంతో అమెరికా జియో లాజికల్ సర్వే సునామీ హెచ్చరిక జారీ చేసింది.
- విఫా తుఫాను ప్రభావంతో హాంకాంగ్, చైనాలలో భారీ విధ్వంసం సంభవించగా దక్షిణ కొరియాలో కురుస్తున్న భారీ వర్షాలకు 17 మంది మృతి చెందారు.
- పాకిస్తాన్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జూన్ నుంచి ఇప్పటివరకు 203 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఇందులో అత్యధికంగా పంజాబ్ ప్రావిన్స్ లో 123 మంది చనిపోయినట్లు అధికారులు తెలియజేశారు.

<u>*జాతీయ వార్తలు:*</u>

- నేటి నుండి పార్లమెంటు సమావేశాల ప్రారంభం కానుండగా రాజ్యసభాపక్ష నాయకుడు జేపీ నడ్డా అధ్యక్షతన నిన్న అఖిలపక్ష సమావేశం జరిగింది.
- ఇంట్లో నోట్ల కట్టలు దొరికిన సంఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ పై పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న అభిశంసన తీర్మానంపై 100 మందికి పైగా ఎంపీలు సంతకం చేశారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలియజేశారు
- మలేరియా వ్యాధిని రూపుమాపడానికి భారత వైద్య పరిశోధన మండలి (ఐ సి ఎం ఆర్) అడ్ ఫ్యాల్సీవ్యాక్స్ అనే బహుళ దశల స్వదేశీ రికాంబినెంట్ చిమేరిక్ మలేరియా టీకాను అభివృద్ధి చేస్తోంది.
- ప్రతి నేరానికి సంబంధించి దాడులు నిర్వహించడానికి మీరు డ్రోన్ కాదని, అలాగని మీ దృష్టికి వచ్చిన ప్రతిదానిపై విచారణ చేపట్టడానికి మీరు సూపర్ కాప్ కూడా కాదని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ని ఉద్దేశించి మద్రాస్ హైకోర్టు వ్యాఖ్యానించింది.
- భారతదేశం 2035 నాటికి సొంత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయనుందని ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ తెలియజేశారు.

<u>*రాష్ట్ర వార్తలు:*</u>

- పశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం బుధవారం నాటికి అల్పపీడనంగా మారే అవకాశం ఉందని దీని ప్రభావంతో రాబోయే ఐదు రోజులలో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలియజేసింది.
- త్వరలో నిరుద్యోగ ఎస్సీ ఎస్టీ యువతకు అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు.
- ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డిప్లమా కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వెబ్ ఆప్షన్ల గడువును ఈనెల 25 వరకు పొడిగించినట్లు రిజిస్ట్రార్ తెలియజేశారు.
- మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి విజయవాడ ఏసిబి కోర్టు ఆగస్టు 1వ తేదీ వరకు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది.

<u>*క్రీడా వార్తలు:*</u>

- జార్జియా లోని బటుమి లో జరుగుతున్న ఫిడే మహిళల ప్రపంచకప్ చెస్ టోర్నమెంట్ లో భారత క్రీడాకారిణి లు కోనేరు హంపి, సెమీ ఫైనల్స్ లో ప్రవేశించి చరిత్ర సృష్టించారు.
- పోర్చుగల్ లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ మీట్ లో భారత లాంగ్ జంప్ క్రీడాకారుడు మురళి శ్రీ శంకర్ 7.75 మీటర్లు దూరంతో అగ్రస్థానం దక్కించుకున్నాడు.
- పాకిస్తాన్ తో 3 t20 మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా నిన్న బాంగ్లాదేశ్ లోని మీర్పూర్ లో జరిగిన తొలి మ్యాచ్ లో బంగ్లాదేశ్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.
- బహ్రాయిన్ రాజధాని మనామాలో జరుగుతున్న ఐబీఎస్ఎఫ్ ప్రపంచ 6 రెడ్ స్నూకర్ ఛాంపియన్షిప్ లో భారత ఆటగాడు పంకజ్ అద్వానీ నాకౌట్ బెర్త్ ను ఖరారు చేసుకున్నాడు.
- ఇండోనేషియాలోని సోలో జరుగుతున్న ఆసియా జూనియర్ మిక్స్డ్ టీం బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ లో భారత జట్టు 110-100 తో హాంకాంగ్ పై విజయం సాధించింది.
- వరల్డ్ ఛాంపియన్షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూ సి ఎల్) లో భాగంగా నిన్న భారత పాకిస్తాన్ మధ్య జరగాల్సిన మ్యాచ్ భారత ఆటగాళ్లు పాకిస్తాన్ తో ఆడేందుకు తిరస్కరించడంతో రద్దయింది.

# Today's News (22.07.2025)

***Today's Significance***:

- World Brain Day
- World Fragile X Syndrome Awareness Day
- World Mango Day
- On July 22, 1947, the Constituent Assembly of India officially adopted the tricolour designed by Pingali Venkayya as the national flag.
- Birth anniversary of Gregor Mendel (1822), the Augustinian monk known as the "Father of Genetics".
- Birth anniversary of Dasarathi Krishnamacharya (1925), Telangana's legendary poet and a scholar in Sanskrit, English, and Urdu, recipient of the Sahitya Akademi Award.

***International News:***

- In Dhaka, Bangladesh, a training jet crashed into a school yesterday, killing 20 people and injuring 171 others.
- Japanese Prime Minister Shigeru Ishiba's coalition government lost its majority in the upper house of parliament.
- 25 countries, including the UK, France, Australia, Canada, and Japan, issued a joint statement urging an immediate ceasefire in Gaza and called on Israel to respect international laws.
- The Palestinian death toll in the ongoing 21-month war in Gaza has exceeded 59,000, according to the Ministry of Health.
- Russia launched missile and drone attacks on Kyiv, Ukraine, on Monday, resulting in 2 deaths and 15 injuries, Ukrainian President Zelenskyy announced.
- The United States criticized Israel for interfering in the ongoing conflict between armed groups in Syria.

***National News:***

- Vice President Jagdeep Dhankhar submitted his resignation to President Droupadi Murmu, citing health reasons.
- V.S. Achuthanandan, a veteran communist leader and founding member of CPI(M), passed away yesterday due to health complications in Kerala.
- A motion to impeach Justice Verma, facing corruption charges, has been signed by 152 Lok Sabha members and 63 Rajya Sabha members.
- The Monsoon Session of Parliament, which began yesterday, allotted 16 hours in Lok Sabha for special discussion on Operation Sindhoor.
- In connection with the betting app promotion case, the Enforcement Directorate (ED) issued summons to popular actors Prakash Raj, Daggubati Rana, Vijay Deverakonda, and Manchu Lakshmi.
- The Karnataka Government ordered police to not use sirens during VIP movements.
- In the 2006 Mumbai train blasts case, the Bombay High Court acquitted all 12 accused, who were previously sentenced to death or life imprisonment.
- The CBSE (Central Board of Secondary Education) directed all schools under its jurisdiction to mandatorily install high-resolution CCTV cameras with audio-visual capabilities to enhance school safety.
- The Ministry of External Affairs announced that Prime Minister Narendra Modi will attend the Maldives Independence Day celebrations on July 25 and 26 as the chief guest.

***State News (Andhra Pradesh)***:

- The Chief Minister directed the formulation of policies to attract ₹8 lakh crore investments in the electronics components manufacturing sector under Electronics Components Manufacturing Policy 4.0.
- Due to the southwest monsoon and a surface circulation over the Bay of Bengal, widespread rains have been occurring across many parts of the state.
- Chief Minister Chandrababu Naidu announced the "Amaravati Green Hydrogen Valley – Amaravati Declaration", aiming to make the state a leading green hydrogen production hub in the country.
- The CM instructed officials to issue "Zero Fare Tickets" for women under the free travel scheme in RTC buses starting from August 15.
- Students selected in the National Means-cum-Merit Scholarship (NMMS) exams held on December 8 must submit their application details online by August 31, as per the Director of Government Examinations (DGE).

***Sports News:***

- Divya Deshmukh of India entered the semi-finals in the FIDE Women's World Cup Chess Tournament being held in Batumi, Georgia.
- The FIDE World Cup, scheduled from October 30 to November 27, will be hosted by India, announced the International Chess Federation.
- Indian player Aditya Mehta secured a knockout berth at the ongoing IBSF World 6-Red Snooker Championship in Manama, Bahrain.
- At the Asia Junior Mixed Team Badminton Championship in Solo, Indonesia, India lost to Japan 104–110 and exited the tournament.
- In the first T20 match of the five-match series held in Kingston, Australia defeated West Indies by 3 wickets.

# నేటి వార్తలు(22.07.2025)

---

నేటి ప్రత్యేకత:
వరల్డ్ బ్రెయిన్ డే
ప్రపంచ ఫ్రాజిల్ ఎక్స్ సిండ్రోమ్ అవగాహన దినోత్సవం
ప్రపంచ మామిడిపండు దినోత్సవం
పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకం 1947 జులై 22న భారత రాజ్యాంగ సభలో జాతీయ జెండాగా ఆమోదించబడింది
జన్యు శాస్త్ర పితామహుడు, అగస్టినియన్ సన్యాసి జాన్ గ్రిగర్ మెండెల్ జయంతి (1822)
తెలంగాణ మహాకవి సంస్కృత ఆంగ్ల ఉర్దూ భాషలో పండితుడు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత దాసరతి కృష్ణమాచార్య జయంతి (1925)

అంతర్జాతీయ వార్తలు:

- బంగ్లాదేశ్ రాజధాని ఢాకా లో నిన్న పాఠశాలపై శిక్షణ యుద్ధ విమానం కూలిన ఘటనలో 20 మంది మరణించగా 171 మంది గాయాల పాలయ్యారు.
- జపాన్ ప్రధానమంత్రి షిగేరు ఇషిబా నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం పార్లమెంటు ఎగువ సభలో మెజారిటీ కోల్పోయింది.
- గాజాలో వెంటనే యుద్ధం ఆగిపోవాలని, అంతర్జాతీయ చట్టాలను ఇజ్రాయిల్ గౌరవించాలని బ్రిటన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, కెనడా, జపాన్ లతో సహా మొత్తం 25 దేశాలు నిన్న ఒక సంయుక్త ప్రకటన వెలువరించాయి.
- గాజా ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధంలో గడిచిన 21 నెలలలో మరణించిన పాలస్తీనా వారి సంఖ్య 59000 దాటిపోయిందని వైద్య మంత్రిత్వ శాఖ తెలియజేసింది.
- ఉక్రెయిన్ రాజధాని కీవ్ పై రష్యా సోమవారం నాడు క్షిపణి, డ్రోన్ లతో జరిపిన దాడిలో ఇద్దరు మరణించగా, 15 మంది గాయపడ్డారని అధ్యక్షుడు జెలెన్ స్కీ ప్రకటించారు.
- సిరియాలో సాయుధ ముఠాలమధ్య జరుగుతున్న పోరాటంలో ఇజ్రాయిల్ జోక్యం చేసుకోవడం సరికాదని అమెరికా విమర్శించింది.

జాతీయ వార్తలు:

- అనారోగ్య కారణాలవల్ల తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ నిన్న తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు పంపారు.
- సిపిఎం వ్యవస్థాపక సభ్యులలో ఒకరు కేరళకు చెందిన కమ్యూనిస్టు నాయకుడు మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ నిన్న అనారోగ్యంతో మరణించారు.
- అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ వర్మ అభిశంసన తీర్మానంపై 152 మంది లోక్ సభ సభ్యులు 63 మంది రాజ్యసభ సభ్యులు సంతకాలు చేశారు.
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నిన్న ప్రారంభం కాక ఆపరేషన్ సిందూర్ పై ప్రత్యేక చర్చకు లోక్సభలో 16 గంటలు కేటాయించారు.
- బెట్టింగ్ యాప్ ప్రచారం కేసులో విచారణకు హాజరుకావాలని ప్రముఖ సినీ నటులు ప్రకాష్ రాజ్, దగ్గుపాటి రానా, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి లకు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈ డి) నిన్న నోటీసులు జారీ చేసింది.
- కర్ణాటకలో వీఐపీలు వెళ్లే సమయంలో పోలీసులు సైరన్ మోగించవద్దని కర్ణాటక ప్రభుత్వం నిన్న ఆదేశించింది.
- 2006లో జరిగిన ముంబై రైలు పేలుళ్ల కేసులో ఉరిశిక్ష, జీవిత ఖైదు పడిన 12 మందిని బాంబే హైకోర్టు నిన్న నిర్దోషులుగా ప్రకటించింది.
- పాఠశాలలలో భద్రతను మరింత బలోపేతం చేసేలా తమ పరిధిలోని అన్ని పాఠశాలలలో హై రిజల్యూషన్ తో పాటు ఆడియో, దృశ్య సౌకర్యమున్న సీసీటీవీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) ఆదేశాలు జారీ చేసింది.
- ఈనెల 25, 26వ తేదీలలో మాల్దీవుల స్వాతంత్ర్య దినోత్సవాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిధిగా హాజరు కాబోతున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ ప్రకటించింది

రాష్ట్ర వార్తలు:

- రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీ రంగంలో రూ ఎనిమిది లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0 పై సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి ఆదేశించారు.
- నైరుతి రుతుపవనాలు బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.
- దేశంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్ తయారీ కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో "అమరావతి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ - అమరావతి డిక్లరేషన్" ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిన్న ప్రకటించారు.
- రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఆగస్టు 15 నుంచి అమలు చేయనున్న ఉచిత ప్రయాణ పథకంలో "జీరో ఫేర్ టిక్కెట్" జారీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.
- గత డిసెంబర్ 8న జరిగిన నేషనల్ మీన్స్ కం మెరిట్ ఉపకార వేతనాల పరీక్షల ఎంపికైన విద్యార్థులు ఆగస్టు 31 లోపు వెబ్ సైట్ లో వివరాలను నమోదు చేసి దరఖాస్తు సమర్పించాలని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు (డీజీఈ) తెలియజేశారు.
-

క్రీడా వార్తలు:

- జార్జియా లోని బటుమి లో జరుగుతున్న ఫిడే మహిళల ప్రపంచకప్ చెస్ టోర్నమెంట్ లో భారత క్రీడాకారిణి దివ్య దేశ్ ముఖ్ సెమీఫైనల్స్ లో ప్రవేశించింది.
- అక్టోబర్ 30 నుంచి నవంబర్ 27 వరకు జరగబోయే చెస్ ప్రపంచ కప్ కు భారతదేశం ఆతిథ్యమివ్వనున్నట్లు అంతర్జాతీయ చెస్ సమాఖ్య నిన్న ప్రకటించింది.
- బహ్రాయిన్ రాజధాని మనామాలో జరుగుతున్న ఐబీఎస్ఎఫ్ ప్రపంచ 6 రెడ్ స్నూకర్ ఛాంపియన్షిప్ లో భారత ఆటగాడు ఆదిత్య మెహతానాకౌట్ బెర్త్ ను ఖరారు చేసుకున్నాడు.
- ఇండోనేషియాలోని సోలో జరుగుతున్న ఆసియా జూనియర్ మిక్స్డ్ టీం బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ లో భారత జట్టు 104 - 110 తో జపాన్ పై ఓటమిపాలై టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది.
- వెస్టిండీస్తో ఐదు మ్యాచ్ ల టి20 సిరీస్ లో భాగంగా నిన్న కింగ్ స్టన్ లో జరిగిన తొలి మ్యాచ్ లో ఆస్ట్రేలియా 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

**Today's News (23.07.2025)**

---

***Today's Significance***:

- Egypt National Day
- Founding Day of Bharatiya Mazdoor Sangh
- Birth anniversary of Indian nationalist Bal Gangadhar Tilak (1856), known for the slogan "Swaraj is my birthright"
- Birth anniversary of Indian freedom fighter Chandrashekhar Azad (1906), a leader of the Hindustan Socialist Republican Association

***International News:***

- The United States has announced its withdrawal from UNESCO once again, citing the organization's bias against Israel.
- In the past 48 hours, 20 people reportedly died of starvation and another 20 died due to Israeli attacks in Gaza, according to Hamas.
- In Bangladesh's capital Dhaka, an F-7 BGI training fighter jet of the Air Force crashed on a school, raising the death toll to 31.
- The Maharashtra government has challenged the Bombay High Court's decision acquitting 12 accused in the Mumbai train blast case in the Supreme Court.
- As part of a two-nation tour, Indian Prime Minister Narendra Modi is set to visit Britain today and will hold talks with British PM Keir Starmer.
- In Kyiv, Ukraine, Russian attacks on four cities killed one child and injured 24 people.
- In Pakistan-occupied Kashmir's Gilgit-Baltistan region, flash floods killed four tourists, injured two, and 15 others are missing.
- According to the Henley Passport Index – 2025, Singapore ranks first among the world's most powerful passports, while India stands at 77th position.

***National News:***

- Vice President Jagdeep Dhankhar's resignation was accepted by President Droupadi Murmu yesterday.
- Three Apache attack helicopters, meant to enhance India's military strike capability, arrived in the country yesterday.
- Officials announced that the Indian Air Force will completely retire the MiG-21 fighter jets, which served as a backbone for over 60 years.
- A special intensive revision (SIR) of the voters list conducted in Bihar before elections disrupted proceedings in both houses of Parliament yesterday.
- The Supreme Court has asked central and state governments to express views on whether courts can direct governors to take decisions on state-passed bills within a specific timeframe.

***State News (Andhra Pradesh):***

- The state government issued orders yesterday to limit the stamp duty on development agreements (sale cum GPA) with landowners in the real estate sector to 1% from the earlier 4%.
- The Chief Minister instructed irrigation department officials to release water for irrigation needs through all canals, ensuring it reaches even the tail-end areas.
- Andhra Pradesh Public Service Commission (APPSC) yesterday released a notification for filling 100 Section Officer posts in the State Forest Department.
- Justice Battu Devanand will take oath as Judge of Andhra Pradesh High Court on the 28th of this month.
- To reduce Caesarean deliveries, the health minister Satyakumar Yadav announced plans to appoint a maternity assistant at every PHC.
- The seat allotment list for engineering admissions counseling will be released today afternoon.
- Dr. NTR University of Health Sciences invited applications for filling MBBS and BDS seats under convenor quota in medical and dental colleges for the current academic year.
- The state government has decided that 36% of medical seats allocated to Telangana under the State Reorganization Act will now be allotted to Andhra Pradesh students.
- Due to a surface trough over the Bay of Bengal, heavy rains are likely today in coastal districts, according to the Amaravati Weather Center.

***Sports News:***

- In the third ODI against England held at Chester-le-Street yesterday, the Indian women's team won by 13 runs and clinched the series 2–1.
- The fourth Test between Indian and England men's cricket teams will begin today in Manchester.
- India's top badminton player HS Prannoy entered the quarterfinals of the China Open World Tour Super 1000 Tournament being held in Changzhou.
- The ICC honored the USA cricket team with a special award at its annual meeting for their excellent performance in the 2024 T20 World Cup.
- Bangladesh defeated Pakistan by 8 runs in the second T20 match held in Dhaka, thus winning the three-match series 2–0 with one match remaining.
- In the triangular ODI series, New Zealand defeated South Africa by 7 wickets in a match held in Harare, Zimbabwe.

**నేటి వార్తలు(23.07.2025)**

---

*నేటి ప్రత్యేకత:*

- ఈజిప్టు జాతీయ దినోత్సవం
- భారతీయ మజ్దూర్ సంఘ్ వ్యవస్థాపక దినోత్సవం
- భారత జాతీయ నాయకుడు “స్వరాజ్యం నా జన్మ హక్కు” అనే నినాదాన్ని ఇచ్చిన బాలగంగాధర్ తిలక్ జయంతి (1856)
- భారత స్వాతంత్ర్య సమరయోధుడు, హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ నాయకుడు చంద్రశేఖర్ ఆజాద్ జయంతి (1906)

*అంతర్జాతీయ వార్తలు:*

- ఐక్యరాజ్యసమితి విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ (యునెస్కో) ఇజ్రాయిల్ పట్ల ప్రదర్శిస్తున్న వ్యతిరేకత కారణంగా ఆ సంస్థ నుంచి తాము మరోసారి వైదొలుగుతున్నట్లు అమెరికా నిన్న ప్రకటించింది.
- గడిచిన 48 గంటల్లో గాజా ప్రాంతంలో 20 మంది ఆకలితో మరణించగా ఇజ్రాయిల్ దాడులలో మరో 20 మంది మరణించినట్లు హమాస్ నిన్న ప్రకటించింది.
- బంగ్లాదేశ్ రాజధాని ఢాకా లో పాఠశాల పై వైమానిక దళానికి చెందిన ఎఫ్ - 7 బిజిఐ శిక్షణ యుద్ధ విమానం కూలిన సంఘటనలో మృతుల సంఖ్య 31 చేరింది.
- ముంబై రైలు పేలుళ్ల కేసులో నిందితులుగా ఉన్న 12 మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది.
- రెండు దేశాల పర్యటనలో భాగంగా నేడు బ్రిటన్ వెళ్లబోతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తో చర్చలు జరపనున్నారు.
- ఉక్రెయిన్ రాజధాని కీవ్ లోని 4 నగరాలపై నిన్న రష్యా చేసిన దాడులలో ఓ చిన్నారి మృతి చెందగా 24 మంది గాయపడ్డారు.
- పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ పిఓకే లోని గిల్ గిత్ బాల్టిస్తాన్ లో వరదల కారణంగా నలుగురు పర్యాటకులు మృతి చెందగా ఇద్దరు గాయపడ్డారు మరో 15 మంది గల్లంతయ్యారు.
- ప్రపంచంలో శక్తివంతమైన పాస్పోర్టుల జాబితాను విడుదల చేసిన హెన్లీ పాస్పోర్ట్ సూచి - 2025 ప్రకారం సింగపూర్ తొలి స్థానంలో నిలవగా భారతదేశం 77 వ స్థానంలో ఉంది..

*జాతీయ వార్తలు:*

- ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ చేసిన రాజీనామాను నిన్ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్ను ఆమోదించారు.
- భారత సైనిక పోరాట సామర్థ్యాన్ని పెంచే విధంగా మూడు అపాచీ పోరాట హెలికాప్టర్లు నిన్న మన దేశానికి చేరాయి.
- భారత వాయిస్ ఆయనకు 60 ఏళ్ల పాటు వెన్నెముకగా నిలిచిన మిగ్- 21 యుద్ధ విమానాలను సర్వీస్ నుంచి పూర్తిగా ఉపసంహరించనున్నట్లు అధికారులు తెలియజేశారు.
- ఎన్నికలకు ముందు బీహార్ లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ ఐ ఆర్) నిన్న పార్లమెంటు ఉభయ సభలను స్తంభింపజేసింది.
- శాసనసభలు ఆమోదించిన బిల్లులపై నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకోవాలని గవర్నర్లు రాష్ట్రపతికి కోర్టులు నిర్దేశించే విషయంపై అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు కోరింది.

*రాష్ట్ర వార్తలు:*

- స్థిరాస్తి రంగానికి సంబంధించి భూ యజమానులతో చేసుకునే అభివృద్ధి ఒప్పందం (డెవలప్మెంట్ అగ్రిమెంట్) సేల్ కం జిపిఏ కింద 4% వరకు చెల్లించాల్సిన స్టాంప్ డ్యూటీని ఒక శాతానికి పరిమితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఉత్తర్వులు జారీ చేసింది.
- రాష్ట్రంలోని అన్ని కాలువల ద్వారా సాగు అవసరాలకు నీటిని విడుదల చేయాలని చివరి ఆయుకట్టు వరకు అందేలా చూడాలని గెలవనరుల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.
- రాష్ట్ర అటవీ శాఖలో 100 సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నిన్న నోటిఫికేషన్ విడుదల చేసింది.
- ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్ ఈనెల 28న ప్రమాణ స్వీకారం చేయనున్నారు.
- రాష్ట్రంలో సిసిరియన్ పసవాలు తగ్గించడానికి ప్రతి పీహెచ్సీకి ప్రసూతి సహాయకురాలను నియమించనున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు.
- రాష్ట్రంలో ఇంజనీరింగ్ ప్రవేశాలకు నిర్వహించిన కౌన్సిలింగ్ సీట్ల కేటాయింపు జాబితాను నేటి మధ్యాహ్నం విడుదల చేయనున్నారు
- ప్రస్తుత విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని మెడికల్ దంత వైద్య కళాశాలలలో ఎంబిబిఎస్ బిడిఎస్ కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ తెలియజేశారు.
- రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణ ప్రాంతాన్ని కేటాయించిన 36% మెడికల్ సీట్లు ఇకపై ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థుల కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండడంతో కోస్తా జిల్లాలలో నేడు భారీ వర్షాలకు అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలియజేసింది.

*క్రీడా వార్తలు:*

- ఇంగ్లాండ్ తో 3 వన్డే మ్యాచ్ లా సిరీస్ లో భాగంగా నిన్న చెస్టర్ లీ స్ట్రీట్ లో జరిగిన మూడవ మ్యాచ్ లో భారత మహిళల జట్టు 13 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్ ను 2- 1 తో గెలుచుకుంది.
- భారత ఇంగ్లాండ్ పురుషుల క్రికెట్ జట్ల మధ్య మాంచెస్టర్ లో నేడు నాలుగవ టెస్ట్ ప్రారంభం కానుంది.
- చాంగ్ జౌ లో జరుగుతున్న చైనా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 1000 టోర్నమెంట్ లో భారత అగ్రసేని ఆటగాడు హెచ్ఎస్ ప్రణయ్ పురుషుల సింగిల్స్ లో క్వార్టర్ ఫైనల్స్ లో ప్రవేశించాడు.
- 2024 t20 ప్రపంచ కప్ లో మెరుగైన ప్రదర్శన చేసిన అమెరికా జట్టుకు ఐసీసీ వార్షిక సమావేశంలో ప్రత్యేక బహుమతి దక్కింది.
- పాకిస్తాన్తో మూడు టి20 మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా నిన్న ఢాకా లో జరిగిన రెండవ మ్యాచ్ లో బాంగ్లాదేశ్ 8 పరుగుల తేడాతో విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2- 0 తో సిరీస్ ను గెలుచుకుంది.
- ముక్కోణపు వన్డే సిరీస్ లో భాగంగా నిన్న జింబాబ్వే లోని హరారే లో జరిగిన మ్యాచ్ లో న్యూజిలాండ్ 7 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై విజయం సాధించింది.

## Today's News (24.07.2025)

---

***Today's Significance:***

- National Income Tax Day
- International Self-Care Day
- Death Anniversary of Sir Arthur Cotton (1899) – British Army Officer and Irrigation Engineer
- Death Anniversary of Gurajada Jashua (1971) – Renowned Telugu poet, Sahitya Akademi Awardee, and Padma Bhushan recipient

***International News:***

- The International Court of Justice has declared that access to a clean, healthy, and holistic environment is a human right.
- U.S. President Donald Trump announced a trade agreement with the Philippines, and stated that 90% tariffs would be imposed on goods imported from that country.
- Protests have erupted across Europe, including Kyiv, against a bill signed by Ukrainian President Zelensky, which is being seen as weakening anti-corruption agencies.
- From midnight Tuesday to Wednesday morning, Israeli airstrikes on Gaza claimed the lives of 21 Palestinian civilians.
- The Indian Government announced a ban on all types of flights from Pakistan until August 24.
- China has stated that the hydropower dam being constructed on the Brahmaputra River will not impact downstream regions like India and Bangladesh.

***National News:***

- The Central Government has agreed to hold a discussion in the Lok Sabha on July 28 regarding "Operation Sindhoor", which was launched by the Indian Army in retaliation for the Pahalgam terrorist attack on Pakistani terror bases.
- Prime Minister Narendra Modi arrived in London last night, starting his four-day visit to the UK and Maldives.
- Following the resignation of Vice President Jagdeep Dhankhar, the Election Commission (EC) has initiated the process to conduct elections and establish the electoral college.
- The Government has announced the resumption of tourist visas for Chinese nationals this week, after a five-year suspension following the Galwan Valley conflict.
- The Centre has formed a National Crisis Management Committee (NCMC) to monitor and coordinate emergency responses to national-level disasters.
- Scientists at Centre for Cellular and Molecular Biology (CCMB), Hyderabad, have discovered a key feature in bacterial cell walls that can help improve the effectiveness of antibiotics.

***State News (Andhra Pradesh):***

- Due to a surface circulation over the North Bay of Bengal, a low-pressure area is expected to form today. The India Meteorological Department (IMD) forecast heavy to very heavy rains from tomorrow to Monday in several parts of Coastal Andhra Pradesh.
- The Railway Board has approved the Detailed Project Report (DPR) for the South Coastal Railway Zone, headquartered in Visakhapatnam.
- At the Investopia Global AP - 2025 summit held in Vijayawada, Chief Minister Chandrababu Naidu announced that the government aims to attract ₹10 lakh crore investments within a year, with policies launched in 15 key sectors.
- The ninth meeting of the State Investment Promotion Board (SIPB) was held yesterday at the Secretariat, chaired by CM Chandrababu Naidu.
- With continuous inflows from upstream regions, water was released from the Srisailam Reservoir downstream yesterday.

***Sports News:***

- In the fourth Test match of the five-match series against England, which began yesterday in Manchester, India scored 264/4 in their first innings.
- The Union Sports Minister Mansukh Mandaviya introduced the National Sports Governance Bill in the Lok Sabha yesterday to reform the governance of sports in the country.
- Indian chess player Divya Deshmukh has entered the finals of the FIDE Women's Chess World Cup being held in Batumi, Georgia.
- The second Youth Test match between India and England U-19 teams at Chelmsford ended in a draw.
- At the China Open World Tour Super 1000 tournament in Changzhou, PV Sindhu won her first-round match, while Indian doubles team Satwik Sai Raj and Chirag Shetty advanced to the quarterfinals.
- At the IBSF World 6-Red Snooker Championship in Manama, Bahrain, Indian players Pankaj Advani and Aditya Mehta progressed to the quarterfinals.
- In the Asian Junior Badminton Championships taking place in Solo, Indonesia, Indian women shuttlers Tanvi Reddy and Vennela Kalagotla entered the third round of the singles category.

## నేటి వార్తలు(24.07.2025)

---

**నేటి ప్రత్యేకత:**

జాతీయ ఆదాయపు పన్ను దినోత్సవం

అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం

బ్రిటిష్ సైనికాధికారి, నీటిపారుదల ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి (1899)

ప్రముఖ తెలుగు కవి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, పద్మభూషణ్ గుర్రం జాషువా వర్ధంతి (1971)

**అంతర్జాతీయ వార్తలు:**

- స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, సమగ్రమైన పర్యావరణం మానవ హక్కు అని అంతర్జాతీయ న్యాయస్థానం ప్రకటించింది..
- ఫిలిప్పీన్స్ తో అమెరికా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు, ఆ దేశం నుంచి వచ్చే ఉత్పత్తులపై అమెరికాలో 90% సుంకం విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.
- అవినీతి నిరోధక సంస్థలను బలహీనపరిస్తూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఓ బిల్లుపై సంతకం చేయడానికి నిరసిస్తూ రాజధానికి కీవ్ తో సహా యూరప్ అంతటా ఆందోళనలు జరుగుతున్నాయి.
- మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్ నిర్వహిస్తున్న దాడులలో 21 మంది సాధారణ పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోయారు.
- పాకిస్తాన్ కు చెందిన అన్ని రకాల విమానాలపై ఆగస్టు 24వ తేదీ వరకు నిషేధం విధిస్తున్నట్లు కేంద్రం నిన్న ప్రకటించింది.
- బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మిస్తున్న జల విద్యుత్ రావి చెట్టు కారణంగా దిగువ పరివాహక ప్రాంతాలైన భారత, బంగ్లాదేశ్ లపై ప్రభావం ఉండదని చైనా ప్రకటించింది.

**జాతీయ వార్తలు:**

- పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాల మీద భారత సైన్యం చేపట్టిన "ఆపరేషన్ సింధూర్" పై ఈనెల 28న లోక్సభలో చర్చకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.
- బ్రిటన్ మరియు మాల్దీవులలో నాలుగు రోజుల పర్యటనకు బయలుదేరిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిన్న రాత్రి లండన్ చేరుకున్నారు.
- జగదీప్ ధన్కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించినట్లు ఎలక్టోరల్ కాలేజ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు ఎన్నికల సంఘం (ఈసీ) వెల్లడించింది.
- గల్వాన్ లోయలో జరిగిన సైనిక ఘర్షణ తర్వాత ఐదేళ్ల క్రితం చైనా దేశస్థులకు నిలిపివేసిన భారత పర్యాటక వీసాలను ఈ వారం నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది.
- జాతీయస్థాయి పర్యవసానాలకు దారి తీయగల విపత్తులకు సంబంధించి సహాయక చర్యల పర్యవేక్షణకు కేంద్ర ప్రభుత్వం జాతీయ సంక్షోభ నిర్వహణ కమిటీ (ఎన్ సి ఎం సి) నియమించింది.
- యాంటీబయాటిక్ పనితీరును మరింత మెరుగుపరిచే బ్యాక్టీరియా కణ గోడ రహస్యాన్ని హైదరాబాదులోని సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సి సి ఎం బి) శాస్త్రవేత్తలు కనుగొన్నారు.

**రాష్ట్ర వార్తలు:**

- ఉత్తర బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం కారణంగా నేడు అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని దీనివలన రేపటి నుంచి సోమవారం వరకు కోస్తాంధ్రలోని కొన్ని ప్రాంతాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం (ఐ.ఎం.డి)తెలియజేసింది.
- విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డి పి ఆర్) కు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది.
- ఏడాదిలో రూ 10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలన్నదే లక్ష్యమని అందుకు అనుగుణంగా 15 రంగాలలో పాలసీలు తీసుకువచ్చినట్లు నిన్న విజయవాడలో జరిగిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏ పి - 2025 సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి తెలియజేశారు.
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన సచివాలయంలో పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపిబి) తొమ్మిదవ సమావేశం నిన్న జరిగింది.
- ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి ప్రవాహం కొనసాగుతుండడంతో శ్రీశైలం జలాశయం నుంచి నిన్న నీటిని దిగువకు విడుదల చేశారు.

**క్రీడా వార్తలు:**

- ఇంగ్లాండ్ తో ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా నిన్న మాంచెస్టర్ లో ప్రారంభమైన నాల్గవ టెస్ట్ తొలి ఇన్నింగ్స్ లో భారత జట్టు 4 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది.
- దేశంలో క్రీడా పాలనలో సంస్కరణల కోసం రూపొందించిన జాతీయ క్రీడల పాలన బిల్లును కేంద్ర క్రీడల మంత్రి మన్ సుఖ్ మాండవీయ నిన్న లోక్సభలో ప్రవేశపెట్టారు.
- జార్జియా లోని బాటుమి లో జరుగుతున్న ఫిడే మహిళల చెస్ ప్రపంచ కప్ లో భారత క్రీడాకారిణి దివ్య దేశ్ ముఖ్ ఫైనల్స్ గృహప్రవేశించింది.
- భారత్ ఇంగ్లాండ్ అండర్ -19 క్రికెట్ జట్ల మధ్య చెమ్స్ ఫోర్డ్ లో జరిగిన రెండవ యూత్ టెస్ట్ డ్రాగా ముగిసింది.
- చాంగ్ జౌ లో జరుగుతున్న చైనా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 1000 టోర్నమెంట్ లో భారత క్రీడాకారిణి పి వి సింధు తొలి రౌండులో విజయం సాధించగా భారత డబుల్స్ క్రీడాకారులు సాత్విక్ సాయిరాజ్ చిరాగ్ శెట్టి లు క్వార్టర్ ఫైనల్స్ లో ప్రవేశించారు..
- బహ్రెయిన్ రాజధాని మనామా లో జరుగుతున్న ఐ బి ఎస్ ఎఫ్ ప్రపంచ 6-రెడ్ స్నూకర్ చాంపియన్షిప్ లో భారత ఆటగాళ్లు పంకజ్ అద్వానీ, ఆదిత్య మెహతా లు క్వార్టర్ ఫైనల్స్ లో ప్రవేశించారు.
- ఇండోనేషియా లోని సోలో లో జరుగుతున్న ఆసియా జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్స్ మహిళల సింగిల్స్ లో భారత షట్లర్లు తన్విరెడ్డి, వెన్నెల కలగొట్ల మూడో రౌండ్ లో ప్రవేశించారు.

# Today's News (25.07.2025)

***Today's Significance***:

- World Drowning Prevention Day
- On July 25, 1978, the world's first test-tube baby, Louise Joy Brown, was born at Oldham General Hospital, England.
- Republic Day of Tunisia

***International News:***

- U.S. President Donald Trump expressed anger over American tech companies setting up industries in China and hiring Indian workers.
- In a cross-border clash between Thailand and Cambodia, 11 people were killed and 28 injured yesterday in Thailand.
- A plane belonging to Angara Airlines, carrying 49 people, crashed near the China-Russia border, resulting in all 49 fatalities.
- The U.S. Federal Appeals Court ruled that President Trump's decision to revoke birthright citizenship is unconstitutional.
- The U.S. State Department approved the supply of modern weapons and advanced missiles worth $322 million to strengthen Ukraine's air defense capabilities.

***National News:***

- During his visit to Britain, Indian Prime Minister Narendra Modi and UK Prime Minister Keir Starmer signed a historic Free Trade Agreement between the two nations.
- The central government appointed Ajay Seth as the new chairman of the Insurance Regulatory and Development Authority of India (IRDAI).
- The Enforcement Directorate (ED) conducted raids at multiple locations in connection with allegations of ₹3,000 crore bank fraud by companies owned by Reliance Group Chairman Anil Ambani.
- The Supreme Court of India stayed the Bombay High Court verdict that had acquitted 12 accused in the Mumbai train blast case.
- The Supreme Court rejected a petition seeking mandatory installation of six airbags in passenger vehicles.
- Union Home and Cooperation Minister Amit Shah announced a new National Cooperation Policy, designed by a committee headed by former Union Minister Suresh Prabhu, to promote collaboration in tourism, taxi services, insurance, and non-conventional energy sectors.
- The Southern Regional Power Committee (SRPC) meeting will be held for two days starting today in Udaipur, Rajasthan.

***State News (Andhra Pradesh***):

- The state cabinet approved the report submitted by Justice Satyanarayana Murthy Commission on the stampede incident during Vaikuntha Ekadashi in Tirupati.
- The cabinet decided to call tenders for Metro Rail Projects in Vijayawada and Visakhapatnam.
- Due to a low-pressure system over the north Bay of Bengal, the Amaravati Meteorological Center forecasts heavy rains in North Andhra Pradesh today.
- As part of Brand AP promotion, Chief Minister N. Chandrababu Naidu will tour Singapore from July 26 to 31 to attract investments to the state.
- Under the NTR Bharosa Scheme, 1.09 lakh new beneficiaries will receive spouse pensions from August 1, said Minister Kondapalli Srinivas.
- The School Education Department Secretary issued orders yesterday fixing the fee structure for the 25% reserved seats in private schools under the Right to Education Act.

***Sports News:***

- In the fourth test match of the five-match series against England, India was all out for 358 runs in the first innings at Manchester.
- Indian chess player Koneru Humpy entered the finals of the FIDE Women's World Cup, being held in Batumi, Georgia.
- In the China Open World Tour Super 1000 Tournament in Changzhou, young Indian shuttler Unnati Hooda defeated P.V. Sindhu in the pre-quarterfinals.
- Indian cueist Pankaj Advani was defeated in the finals of the IBSF World 6-Red Snooker Championship being held in Manama, Bahrain.
- Indian shuttlers Tanvi Reddy and Vennela Kalagotla entered the quarterfinals in women's singles at the Asia Junior Badminton Championships in Solo, Indonesia.

# నేటి వార్తలు(25.07.2025)

---

**నేటి ప్రత్యేకత:**

ప్రపంచ ముంపు నివారణ దినోత్సవం ( World Drowning Prevention Day)

ప్రపంచంలో తొలి టెస్ట్ ట్యూబ్ బేబీ లూయిస్ జాయ్ బ్రౌన్ జులై 25, 1978 న ఇంగ్లాండ్ లోని ఓల్డ్ హామ్ జనరల్ హాస్పిటల్ లో జన్మించింది.

ట్యునీషియా రిపబ్లిక్ దినోత్సవం

**అంతర్జాతీయ వార్తలు:**

- అమెరికాకు చెందిన టెక్ కంపెనీలు చైనాలో పరిశ్రమల నిర్మించడం భారతీయ ఉద్యోగులను నియమించుకోవడంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
- థాయిలాండ్, కాంబోడియా దేశాలు సరిహద్దులలో పరస్పరం దాడులు చేసుకున్న సంఘటనలో నిన్న థాయిలాండ్ లో 11 మంది మృతిచెందగా 28 మంది గాయాల పాలయ్యారు.
- రష్యాలో నిన్న 49 మంది తో వెళ్తున్న అంగారా ఎయిర్ లైన్స్ కు చెందిన ఏ ఎన్ 24 విమానం చైనా సరిహద్దులలో కూలిపోయిన సంఘటనలో మొత్తం 49 మంది దుర్మరణం పాలయ్యారు.
- జన్మతః పౌరసత్వం కల్పించే విధానాన్ని రద్దు చేయడంపై అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని అమెరికా ఫెడరల్ అప్పీళ్ళ కోర్టు నిన్న తీర్పు వెలువరించింది.
- ఉక్రెయిన్ గగనతల రక్షణ సామర్థ్యం పెంపొందించేందుకు 32.2 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలు, అత్యాధునిక క్షిపణులను అందించేందుకు అమెరికా విదేశాంగశాఖ అంగీకరించింది.

**జాతీయ వార్తలు:**

- బ్రిటన్ లో పర్యటిస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ లు నిన్న రెండు దేశాల మధ్య చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పై సంతకాలు చేశారు.
- భారత బీమా నియంత్రణ అభివృద్ధి సంస్థ (ఐఆర్డీఏఐ) చైర్మన్ గా అజయ్ సేథ్ ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం నిన్న ప్రకటించింది.
- రిలయన్స్ గ్రూపు చైర్మన్ అనిల్ అంబానీ కి చెందిన కంపెనీలు రూ 3,000 కోట్ల విలువైన బ్యాంకు రుణ మోసానికి పాల్పడ్డాయని ఆరోపణలపై నమోదైన మనీ లాండరింగ్ కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడి) నిన్న పలుచోట్ల సోదాలు నిర్వహించింది.
- ముంబై రైలు పేలుళ్ల కేసులో నిందితులుగా ఉన్న 12 మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు నిన్న స్టే విధించింది.
- ప్రయాణికుల వాహనాలలో ఆరు ఎయిర్ బ్యాగులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలంటూ దాఖలైన పిటిషన్ ను నిన్న సుప్రీంకోర్టు తిరస్కరించింది.
- పర్యాటకం, టాక్సీ సేవలు, బీమా, సాంప్రదాయేతర ఇంధన రంగాలలో సహకార స్ఫూర్తిని విస్తరించేందుకు కేంద్ర మాజీ మంత్రి సురేష్ ప్రభు నేతృత్వంలోని కమిటీ రూపొందించిన జాతీయ సహకార విధానాన్ని నిన్న కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు.
- దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ విద్యుత్ కమిటీ (ఎస్ఆర్పిసి) సమావేశం రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నేటి నుంచి రెండు రోజులపాటు జరగనుంది.

**రాష్ట్ర వార్తలు:**

- తిరుపతిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా జరిగిన తొక్కిసలాట సంఘటనపై జస్టిస్ సత్యనారాయణమూర్తి కమిషన్ అందించిన నివేదికను నిన్న మంత్రిమండలి ఆమోదించింది.
- విజయవాడ, విశాఖ పట్టణం నగరాలలో మెట్రో రైలు ప్రాజెక్టులకు టెండర్లు పిలవాలని నిన్న సమావేశమైన రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయించింది.
- ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి నేడు మరింతగా బలపడుతుండడంతో ఉత్తరాంధ్ర ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలియజేసింది
- బ్రాండ్ ఏపీ ప్రమోషన్ లో భాగంగా రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 26 నుంచి 31వ తేదీ వరకు ఆరు రోజులపాటు సింగపూర్ లో పర్యటించనున్నారు.
- ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఆగస్టు ఒకటో తేదీన కొత్తగా 1.09 లక్షల మందికి స్పౌజ్ పింఛన్లు అందించనున్నట్లు సెర్ఫ్ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలియజేశారు.
- విద్య హక్కు చట్టం కింద ప్రైవేటు పాఠశాలలలో భర్తీ చేస్తున్న 25% సీట్లకు ఫీజులను ఖరారు చేస్తూ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి నిన్న ఉత్తర్వులు జారీ చేశారు.

**క్రీడా వార్తలు:**

- ఇంగ్లాండ్ తో ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా మాంచెస్టర్ లో జరుగుతున్న నాల్గవ టెస్ట్ తొలి ఇన్నింగ్స్ లో భారత జట్టు 358 పరుగులకు ఆల్ ఔట్ అయింది.
- జార్జియా లోని బాటుమి లో జరుగుతున్న ఫిడే మహిళల చెస్ ప్రపంచ కప్ లో భారత క్రీడాకారిణి కోనేరు హంపి ఫైనల్స్ లో ప్రవేశించింది.
- చాంగ్ జౌ లో జరుగుతున్న చైనా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 1000 టోర్నమెంట్ లో భారత యువ క్రీడాకారిణి ఉన్నతి హుడా ప్రి క్వార్టర్ ఫైనల్స్ లో పి వి సింధు ను ఓడించింది.
- బహ్రెయిన్ రాజధాని మనామా లో జరుగుతున్న ఐ బి ఎస్ ఎఫ్ ప్రపంచ 6-రెడ్ స్నూకర్ చాంపియన్షిప్ లో ఫైనల్స్ లో భారత ఆటగాడు పంకజ్ అద్వానీ ఓటమి పాలయ్యాడు.
- ఇండోనేషియా లోని సోలో లో జరుగుతున్న ఆసియా జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్స్ మహిళల సింగిల్స్ లో భారత షట్లర్లు తన్విరెడ్డి, వెన్నెల కలగొట్ల క్వార్టర్ ఫైనల్స్ లో ప్రవేశించారు.

**Today's News (26.07.2025)**

---

***Today's Significance***:

- Kargil Vijay Diwas
- International Day for the Conservation of the Mangrove Ecosystem
- Maldives Independence Day
- On July 26, 1956, Egyptian President Gamal Abdel Nasser nationalized the Suez Canal

***International News:***

- As part of his two-nation visit, Prime Minister Narendra Modi arrived in Male, the capital of the Maldives, yesterday and held bilateral talks with Maldivian President Mohamed Muizzu, following which he announced a loan of ₹4,859 crore to the Maldives.
- Clashes between Cambodia and Thailand continued for the second day. The Prime Minister of Thailand warned that if the situation persists, it could lead to a full-scale war.
- With growing global outrage over Israel's attacks on Gaza, French President Emmanuel Macron announced that France will officially recognize Palestine as a state.
- In Pakistan, 14 people died and 17 were injured on Friday due to heavy rainfall.
- In the Philippines, 25 people died due to continuous rains caused by Typhoon "Komei." The government declared school holidays in flood-affected areas, including Manila, the capital.
- In an effort to boost tourism and economic development, Sri Lanka will offer free tourist visas to citizens of 40 countries, announced Foreign Minister Ali Sabry.

***National News:***

- The Supreme Court, while investigating the death of a NEET aspirant, issued 15-point guidelines making it mandatory for educational institutions with over 100 students to appoint a qualified counsellor to safeguard students' mental health.
- DRDO (Defence Research and Development Organisation) successfully conducted flight trials of the UAV-Launched Precision Guided Missile (ULPGM) v3 at the National Open Area Range in Kurnool district yesterday.
- In Jhalawar district of Rajasthan, seven students died and 28 were seriously injured when the roof of a school building collapsed yesterday.
- The central government has decided to extend President's Rule in the northeastern state of Manipur by another six months starting from August 13.
- The central government has banned several OTT platforms that were broadcasting objectionable video content.
- The PM Viksit Bharat Rojgar Yojana, which aims to create jobs in the manufacturing sector, will be implemented from August 1, announced the Ministry of Labour.
- ISRO Chairman Dr. V. Narayanan received the prestigious G.P. Birla Memorial Award yesterday at B.M. Birla Science Centre, Hyderabad.

***State News (Andhra Pradesh***):

- As part of the P4 program aimed at poverty eradication, Chief Minister N. Chandrababu Naidu announced that he will personally adopt "Bangaru Kutumbalu" (Golden Families) and act as a guide for the program.
- A low-pressure system in the Bay of Bengal has intensified into a cyclonic circulation and is moving northwest towards West Bengal and Bangladesh, but will not impact Andhra Pradesh, according to weather experts.
- Dr. NTR University of Health Sciences has invited applications for management/NRI quota seats in MBBS/BDS courses in private medical and dental colleges for this academic year.
- To expand AYUSH services, the State Health Department has approved recruitment for 358 posts, said Health Minister Satya Kumar Yadav.
- The state government has decided to transfer management of High School Plus (Intermediate) schools with more than 30 students to the Intermediate Education Department.

***Sports News:***

- In the ongoing fourth Test of the five-match series against England at Manchester, India scored 358 runs in the first innings, while England scored 544 runs for the loss of 7 wickets.
- In the FIDE Women's Chess World Cup being held in Batumi, Georgia, Indian players Koneru Humpy and Divya Deshmukh will face each other in the final today.
- In the China Open BWF World Tour Super 1000 tournament held in Changzhou, Indian doubles pair Satwik Sairaj Rankireddy and Chirag Shetty have entered the semi-finals.
- Akula Sreeja from Hyderabad has reached the semi-finals in the Lagos WTT Contender Table Tennis Tournament in Nigeria.
- At the World Junior Squash Championships in Cairo, Indian girl Anahat Singh won a bronze medal after losing in the semi-finals.

# నేటి వార్తలు(26.07.2025)

---

నేటి ప్రత్యేకత:
కార్గిల్ విజయ్ దివస్
ప్రపంచ మడ అడవుల దినోత్సవం
మాల్దీవుల స్వాతంత్ర్య దినోత్సవం
ఈజిప్ట్ అధ్యక్షుడు గమాల్ అబ్దుల్ నాజర్ 1956, జులై 26 న సూయజ్ కాలువను జాతీయం చేశారు

అంతర్జాతీయ వార్తలు:

- రెండు దేశాల పర్యటనలో భాగంగా నిన్న మాల్దీవుల రాజధాని మాలే కు చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు తో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు అనంతరం మాల్దీవులకు రూ 4,859 కోట్ల రుణాన్ని ప్రకటించారు.
- కాంబోడియా థాయిలాండ్ ల మధ్య ఘర్షణలు రెండవ రోజు కొనసాగగా పరిస్థితులు ఇలాగే కొనసాగితే పూర్తిస్థాయి యుద్ధాన్ని ప్రారంభిస్తామని థాయిలాండ్ ప్రధానమంత్రి హెచ్చరించారు.
- గాజా లో ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులపై ప్రపంచవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తం అవుతున్న నేపథ్యంలో పాలస్తీనాను దేశం గా గుర్తిస్తామని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ప్రకటించారు.
- భారీ వర్షాల కారణంగా పాకిస్తాన్ లో శుక్రవారం నాడు 14 మంది మరణించగా 17 మంది గాయపడ్డారు.
- ఫిలిప్పీన్స్ లో "కో - మే" తుఫాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల 25 మంది మృతి చెందగా, రాజధాని మనీలా సహా వరద ప్రాంతాలలో పాఠశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది.
- శ్రీలంక పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు, ఆర్థిక అభివృద్ధి ఉద్దేశంతో 40 దేశాలకు ఉచిత టూరిస్ట్ వీసా అందించనుందని శ్రీలంక విదేశాంగ మంత్రి విజిత హెరాత్ తెలియజేశారు.

జాతీయ వార్తలు:

- నీట్ విద్యార్థిని మృతి కేసును విచారిస్తున్న సుప్రీంకోర్టు విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడడానికి 100 మంది విద్యార్థులు ఉన్న ప్రతి విద్యా సంస్థ తప్పనిసరిగా క్వాలిఫైడ్ కౌన్సిలర్ ను నియమించుకోవాలని 15 అంశాలతో కూడిన మార్గదర్శకాలు జారీ చేసింది.
- భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ నిన్న కర్నూలు జిల్లాలోని నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ లో డ్రోన్ నుంచి క్షిపణిని ప్రయోగించగల యుఏవి లాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ మిస్సైల్ (యూ ఎల్ పి జీ ఎం) వి3 ఫ్లైట్ ట్రయల్స్ ను విజయవంతంగా నిర్వహించింది.
- రాజస్థాన్ లోని ఝాలావాడ్ జిల్లాలో నిన్న పాఠశాల పై కప్పు కూలి ఏడుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోగా మరో 28 మంది తీవ్రంగా గాయపడ్డారు.
- ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లో ఆగస్టు 13 నుంచి మరో ఆరు నెలల పాటు రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు కేంద్రం నిర్ణయించింది.
- ఓటిటి వేదికలలో అభ్యంతరకర వీడియోలను ప్రసారం చేస్తున్న వివిధ యాప్ లపై కేంద్ర ప్రభుత్వం నిన్న నిషేధం విధించింది.
- ఉత్పాదక రంగంలో ఉద్యోగాల కల్పనకు ప్రోత్సాహం అందించే పీఎం వికసిత్ భారత్ రోజ్గార్ యోజన పథకం వచ్చే 1 ఒకటి నుంచి అమలులోకి రానుందని కేంద్ర కార్మిక శాఖ ప్రకటించింది .
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్ డాక్టర్ వి నారాయణన్ నిన్న హైదరాబాదులోని బి.యం.బిర్లా సైన్స్ సెంటర్ లో ప్రతిష్టాత్మక జిపిబిర్లా స్మారక అవార్డును అందుకున్నారు.

రాష్ట్ర వార్తలు:

- రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం చేపట్టిన పి4 కార్యక్రమంలో తాను స్వయంగా మార్గదర్శక మారి బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని నిన్న పి4 కార్యక్రమ లోగో ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు.
- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడి పశ్చిమ వాయువ్య దిశగా, పశ్చిమ బెంగాల్, బాంగ్లాదేశ్ వైపు కదులుతుండడంతో రాష్ట్రంపై దీని ప్రభావం ఉండదని వాతావరణ నిపుణులు తెలియజేశారు.
- ఈ విద్యా సంవత్సరానికి గాను రాష్ట్రంలోని వైద్య దంత వైద్య కళాశాలలలో ఎంబీబీఎస్/బీడీఎస్ కోర్సులలో అందుబాటులో ఉన్న సెల్ఫ్ ఫైనాన్సింగ్ యాజమాన్య ఎన్ఆర్ఐ కోటా సీట్లలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం ప్రకటించింది.
- రాష్ట్రంలో ఆయుష్ సేవలను విస్తరించడానికి 358 పోస్టుల భర్తీకి నిర్ణయించినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలియజేశారు.
- రాష్ట్రంలోని హై స్కూల్ ప్లస్ పాఠశాలలలోని ఇంటర్మీడియట్ లో 30 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న వాటిని ఇంటర్మీడియట్ విద్యా శాఖకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- ఆగస్టు ఒకటవ తేదీన ఉద్యోగులకు నిర్వహించాల్సిన శాఖ పరమైన రెండు పరీక్షలు పేపర్ కోడ్ 165, 166 లను వాయిదా వేసినట్లు ఏపీపీఎస్సీ తెలియజేసింది.

క్రీడా వార్తలు:

- ఇంగ్లాండ్ తో ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా మాంచెస్టర్ లో జరుగుతున్న నాల్గవ టెస్ట్ తొలి ఇన్నింగ్స్ లో భారత జట్టు 358 పరుగులకు ఆల్ ఔట్ కాగా ఇంగ్లాండ్ 7 వికెట్ల నష్టానికి 544 పరుగులు చేసింది.
- జార్జియా లోని బాటుమి లో జరుగుతున్న ఫిడే మహిళల చెస్ ప్రపంచ కప్ లో భారత క్రీడాకారిణులు కోనేరు హంపి దివ్య దేశ్ ముఖ్ లు నేడు ఫైనల్స్ లో తలపడనున్నారు.
- చాంగ్ జౌ లో జరుగుతున్న చైనా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 1000 టోర్నమెంట్ పురుషుల డబుల్స్ లో భారత జోడి సాత్విక్ సాయిరాజ్ చిరాగ్ శెట్టి సెమీ ఫైనల్స్ లో ప్రవేశించారు.
- నైజీరియా లో జరుగుతున్న లాగోస్ డబ్ల్యు టి టి కంటెండర్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ లో హైదరాబాద్ కు చెందిన ఆకుల శ్రీజ సెమీఫైనల్స్ లో ప్రవేశించింది.
- కైరో లో జరుగుతున్న ప్రపంచ స్క్వాష్ జూనియర్ ఛాంపియన్షిప్ లో భారత అమ్మాయి అనహత్ సింగ్ సెమీఫైనల్స్ లో ఓటమిపాలై కాంస్య పతకం సాధించింది.

Today's News (28.07.2025)

---

***Special Observances Today***:

- World Hepatitis Day
- World Nature Conservation Day
- Independence Day of Peru
- Birth Anniversary of Kasu Brahmananda Reddy (1909), former Chief Minister of United Andhra Pradesh

***International News:***

- In Eastern Congo, rebels from the Allied Democratic Forces (ADF), supported by the Islamic State, attacked a Catholic church yesterday, killing 34 people.
- Thailand and Cambodia, which have been engaging in border gunfire exchanges for the past four days, have agreed to ceasefire talks, according to a statement by U.S. President Donald Trump.
- Israel has decided to implement a daily 10-hour ceasefire in three densely populated areas of Gaza.
- In Michigan, USA, a man attacked 11 people with a knife at a Walmart store in Traverse City yesterday.
- In several areas of Gaza, 38 Palestinians were killed in Israeli airstrikes yesterday.
- In Bibirach district, 136 km from Munich in Southwest Germany, several passengers were injured when a passenger train derailed.

***National News (India***):

- In Haridwar, Uttarakhand, a stampede at the Mansa Devi temple led to the death of 8 devotees and injuries to 30 others.
- Prime Minister Narendra Modi participated in the 1000th-year celebration of the Gangai Konda Cholapuram temple in Ariyalur district, Tamil Nadu.
- The central government has amended the Cinematography Act, introducing up to 3 years of imprisonment and a fine of up to 5% of the film's production cost for illegal recording or broadcasting of movies.
- Prime Minister Modi, during the "Mann Ki Baat" program, stated that following the success of Chandrayaan-3 in 2023, over 200 startups have emerged in the space sector—a positive development.
- The Supreme Court is set to hear a case today regarding the controversial Special Intensive Revision (SIR) of Bihar's voter list.
- The National Centre for Disease Control (NCDC) reported that 7,192 heatstroke cases and 14 related deaths occurred across India this summer.

***State News (Andhra Pradesh):***

- As part of his five-day Singapore tour, Andhra Pradesh Chief Minister Nara Chandrababu Naidu addressed the Telugu diaspora at an event organized yesterday.
- ISRO Chairman Narayanan is set to inaugurate 11 projects worth hundreds of crores today at the Satish Dhawan Space Centre (SHAR) in Tirupati district.
- The state government issued orders yesterday allocating land in Vijayawada and Visakhapatnam for the establishment of Lulu Malls.
- The government has granted permission to the company "ReNew" to establish a 6-gigawatt solar panel manufacturing unit in Rambilli, Anakapalli district.
- The Agriculture Department has begun a comprehensive survey on the usage of farm machinery in hostels through village agricultural assistants, which is to be completed by August 31.
- Final counseling for admissions into Polytechnic courses concluded yesterday, with 57% of seats filled, according to the convenor.

***Sports News:***

- The fourth Test match between India and England, held in Manchester as part of a five-match Test series, ended in a draw.
- In the second-round match of the FIDE Women's Chess World Cup Finals held in Batumi, Georgia, the game between Indian players Koneru Humpy and Divya Deshmukh ended in a draw.
- In the Women's 3000m Steeplechase event at the World University Games in Germany, Indian athlete Ankita Dayani won a silver medal.
- Chinese swimmer Yu Jidi entered the semifinals in the Women's 200m Individual Medley at the World Swimming Championship, which started yesterday in Singapore.
- In the fourth match of the T20 cricket series held in St. Kitts, Australia defeated the West Indies by three wickets and took a 4-0 lead in the series.

## నేటి వార్తలు(28.07.2025)

---

**నేటి ప్రత్యేకత:**

ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం
ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం
పెరూ దేశ స్వాతంత్ర్య దినోత్సవం
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి జయంతి(1909)

**అంతర్జాతీయ వార్తలు:**

- తూర్పు కాంగో లో ఇస్లామిక్ స్టేట్ మద్దతు ఉన్న అలైడ్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఏ డి ఎఫ్) కు చెందిన తిరుగుబాటుదారులు నిన్న ఓ కేథలిక్ చర్చి పై దాడి చేసి 34 మందిని హత హతమార్చారు.
- నాలుగు రోజులుగా సరిహద్దులలో కాల్పుల జరుపుకుంటున్న థాయిలాండ్ కాంబోడియా దేశాలు కాల్పుల విరమణ చర్చలకు అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిన్న ప్రకటించారు
- గాజాలో జనాభా అధికంగా ఉన్న మూడు ప్రాంతాలలో రోజుకు 10 గంటల పాటు కాల్పుల విరమణను అమలు చేయాలని ఇజ్రాయిల్ నిర్ణయించింది.
- అమెరికా లోని మిషిగన్ లో ట్రావెర్స్ సిటీ లోని వాల్ మార్ట్ స్టోర్ లో నిన్న ఓ వ్యక్తి 11 మందిని కత్తితో గాయపరిచాడు.
- గాజా లోని పలు ప్రాంతాలలో నిన్న ఇజ్రాయిల్ జరిపిన దాడులలో 38 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు.
- నైరుతి జర్మనీలోని మ్యూనిక్ కు 136 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిబిరాచ్ జిల్లాలో ఓ ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పిన సంఘటనలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు.

**జాతీయ వార్తలు:**

- ఉత్తరాఖండ్ లోని హరిద్వార్ లోని మానసా దేవి ఆలయంలో జరిగిన తొక్కి సలాట సంఘటనలో 8 మంది భక్తులు మృతి చెందగా 30 మంది గాయపడ్డారు.
- తమిళనాడులోని అరియలురు జిల్లాలోని గంగైకొండచోళపురం నువ్వు నిర్మించి 1000 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్నారు.
- చట్ట విరుద్ధంగా సినిమాల రికార్డింగ్, ప్రసారం చేసేవారికి మూడేళ్ల జైలు శిక్షతోపాటు, సినిమా నిర్మాణ వ్యయంలో ఐదు శాతం వరకు జరిమానా విధించేలా కేంద్ర ప్రభుత్వం సినిమాటోగ్రఫీ చట్టాన్ని సవరించింది.
- 2023లో చంద్రయాన్ - 3 విజయవంతమైన తర్వాత అంతరిక్ష రంగంలో 200కు పైగా అంకురాలు ఏర్పాటు కావడం శుభ పరిణామమని నిన్న జరిగిన మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి తెలియజేశారు.
- వివాదాస్పదంగా మారిన బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ ఐ ఆర్) పై సుప్రీంకోర్టు నేడు విచారణ జరపనుంది.
- ఈ వేసవిలో దేశవ్యాప్తంగా 7,192 వడదెబ్బల కేసులు నమోదు కాగా 14 మంది చనిపోయినట్లు నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ( ఎన్ సి డి సి) వెల్లడించింది.

**రాష్ట్ర వార్తలు:**

- ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో భాగంగా సింగపూర్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న తెలుగు డయాస్పోరా నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగించారు.
- తిరుపతి జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) లో రూ.వందల కోట్లతో నిర్మించిన 11 ప్రాజెక్టులను ఇస్రో ఛైర్మన్ నారాయణన్ నేడు ప్రారంభించనున్నారు.
- విజయవాడ, విశాఖపట్నం నగరాలలో లులు మాల్స్ ఏర్పాటుకు సంబంధించి భూములు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఉత్తర్వులు జారీ చేసింది.
- అనకాపల్లి జిల్లా రాంబిల్లి లో 6 గిగావాట్ల సోలార్ ప్యానెల్స్ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఆర్ ఈ న్యూ సంస్థకు అనుమతులు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
- హాస్టల్ లోని గ్రామ వ్యవసాయ యంత్రాల వినియోగంపై సమగ్ర సర్వేను గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ప్రారంభించి ఆగస్టు 31 లోగా పూర్తి చేయనున్నట్లు వ్యవసాయ శాఖ డైరెక్టర్ తెలియజేశారు.
- పాలిటెక్నిక్ కోర్సులలో ప్రవేశాల తుది కౌన్సిలింగ్ నిన్నటితో ముగియగా మొత్తం 57% సీట్లు భర్తీ అయినట్లు కన్వీనర్ తెలియజేశారు.

**క్రీడా వార్తలు:**

- భారత్ ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా మాంచెస్టర్ లో జరుగుతున్న నాల్గవ టెస్ట్ డ్రా గా ముగిసింది.
- జార్జియా లోని బాటుమి లో జరుగుతున్న ఫిడే మహిళల చెస్ ప్రపంచ కప్ ఫైనల్స్ లో భాగంగా భారత క్రీడాకారిణులు కోనేరు హంపి దివ్య దేశ్ ముఖ్ ల మధ్య జరిగిన రెండవ రౌండ్ మ్యాచ్ డ్రా గా ముగిసింది.
- జర్మనీలో జరుగుతున్న ప్రపంచ యూనివర్సిటీ క్రీడల మహిళల 3000 మీ స్టీపుల్ చేజ్ లో భారత క్రీడాకారిణి అంకిత దయాని రజత పతకం గెలుచుకుంది.
- ఆదివారం నాడు సింగపూర్లో ప్రారంభమైన ప్రపంచం స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ లో చైనాకు చెందిన యు జిడి మహిళల 200 మీ వ్యక్తిగత మెడ్లే లో సెమీఫైనల్స్ లో ప్రవేశించింది.
- వెస్టిండీస్ తో టి20 క్రికెట్ సిరీస్ లో భాగంగా నిన్న సెయింట్ కిట్స్ లో జరిగిన నాలుగో మ్యాచ్ లో ఆస్ట్రేలియా మూడు వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్ లో 4-0 ఆధిక్యం సాధించింది.

## Today's News (29.07.2025)

---

***Today's Significance***:

World Oral Rehydration Solution (ORS) Day
International Tiger Day
National Education Policy (NEP) - 2020 was launched by the Government of India on July 29, 2020.
Birth anniversary of Ratan Tata (1904), India's pioneer of aviation and former Chairman of Tata Group.
Birth anniversary of renowned Telugu poet and Jnanpith Award recipient C. Narayana Reddy (1931).
Death anniversary of Bengali educationist and social reformer Ishwar Chandra Vidyasagar (1891).

***International News:***

- Cambodian Prime Minister Hun Manet and Thailand's interim Prime Minister Pumtham Wechayachai have agreed to an unconditional immediate ceasefire, as announced in a joint statement by Malaysian Prime Minister Anwar Ibrahim.
- Visiting Scotland, U.S. President Donald Trump stated that had he not intervened at the right time, a war between India and Pakistan would have continued.
- A cyberattack on Russia's national airline "Aeroflot" led to the cancellation of over 100 flights yesterday due to a disruption in their computer systems.
- Scientists at Tianjin University in China have developed a smart capsule, which can be controlled through a smartphone app, to regulate gut bacteria.

***National News (India):***

- In an encounter under "Operation Mahadev" conducted by the Indian Army in the forest areas near Srinagar, Jammu & Kashmir, the terrorist responsible for the Pahalgam attack was killed yesterday.
- The Supreme Court has suggested that the Election Commission should consider Aadhaar and Voter ID during the intensive revision of the voter list in Bihar.
- NASA, in collaboration with ISRO, is set to launch the most expensive Earth-observation satellite named NISAR (NASA-ISRO Synthetic Aperture Radar) tomorrow at 5:40 PM from Sriharikota using the GSLV F-16 rocket. The mission is worth ₹11,200 crore.
- The Supreme Court Collegium has recommended the appointment of four additional High Court judges as permanent judges.
- The death sentence awarded to Indian nurse Nimishapriya, who is facing capital punishment in Yemen, has been revoked, according to Indian Grand Mufti Abubacker Musliyar.
- ISRO Chairman Narayanan announced that Aditya-L1 satellite has collected 20 terabytes of data, which scientists are currently analyzing.

***State News (Andhra Pradesh***):

- Chief Minister N. Chandrababu Naidu suggested to Singaporean Minister Tan See Leng that Singapore should partner in the development of green hydrogen and port projects in the state.
- Justice Battu Devanand was sworn in as a judge of the Andhra Pradesh High Court by Chief Justice Dhiraj Singh Thakur.
- The Andhra Pradesh High Court has directed NTR University of Health Sciences to consider students who studied intermediate education outside the state as local candidates for NEET counseling.
- Andhra Pradesh Metro Rail Corporation has invited tenders for the construction of 38.40 km metro rail project in Vijayawada with a budget of ₹4,150 crore.
- Under the Samagra Shiksha Abhiyan, state-level orders were issued to conduct medical camps for children with special needs in all constituencies from today until October 10.
- The state government has decided to collect information required for issuing caste certificates through a door-to-door survey by October 2.
- Andhra Pradesh has set a Guinness World Record for conducting the largest Parent-Teacher Meeting (PTM), with participation from 53.40 lakh parents and teachers, according to Education Minister Nara Lokesh.

***Sports News:***

- In the FIDE Women's Chess World Cup Finals held in Batumi, Georgia, Divya Deshmukh defeated Koneru Humpy to win the title.
- In the Dole Open International Chess Tournament, Indian Grandmaster P. Iniyan topped the standings with 7.5 points, securing the title.
- At the ongoing World Swimming Championship in Singapore, Summer McIntosh from Canada won gold medals in the 200m individual medley and 400m freestyle events.
- In the Euro Football Championship Finals held in Basel, the England women's football team defeated Spain in a penalty shootout to win the title.

# <u>నేటి వార్తలు(29.07.2025)</u>

---

<u>నేటి ప్రత్యేకత:</u>
ప్రపంచ ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓ ఆర్ ఎస్)డే
అంతర్జాతీయ పులుల దినోత్సవం
జాతీయ విద్యా విధానం NEP - 2020 భారత ప్రభుత్వం ద్వారా జులై 29, 2020 న ప్రారంభించబడింది.
భారత పారిశ్రామికవేత్త విమానయాన పితామహుడు టాటా గ్రూప్ మాజీ చైర్మన్ రతన్ టాటా జయంతి (1904)
ప్రముఖ తెలుగు కవి, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత సి నారాయణరెడ్డి జయంతి (1931)
బెంగాలీ విద్యావేత్త సంఘసంస్కర్త ఈశ్వరచంద్ర విద్యాసాగర్ వర్ధంతి (1891)
<u>అంతర్జాతీయ వార్తలు:</u>

- కాంబోడియా ప్రధానమంత్రి హున్ మానేట్, థాయిలాండ్ తాత్కాలిక ప్రధానమంత్రి పుమ్తామ్ వెచాయచాయ్ లు షరతుల్లేని తక్షణకాల్పుల విరమణకు అంగీకరించినట్లు మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం నిన్న సంయుక్త ప్రకటనలో వెల్లడించారు.
- సరైన సమయంలో తాను జోక్యం చేసుకోకుంటే భారత పాకిస్తాన్ల మధ్య యుద్ధం కొనసాగుతుండేదని స్కాట్లాండ్ లో పర్యటిస్తున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.
- రష్యా ప్రభుత్వ వైమానిక సంస్థ "ఏరో ఫ్లోట్ "కు చెందిన కంప్యూటర్ వ్యవస్థలపై నిన్న జరిగిన సైబర్ దాడి కారణంగా 100కు పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి.
- పేగు బ్యాక్టీరియా నియంత్రణకు స్మార్ట్ ఫోన్ యాప్ సహాయంతో నియంత్రించగలగే అద్భుత క్యాప్సూల్ ను చైనాలోని టియాంజిన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు.

<u>జాతీయ వార్తలు:</u>

- జమ్మూ కాశ్మీర్ లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న అటవీ ప్రాంతంలో నిన్న భారత సైన్యం "ఆపరేషన్ మహాదేవ్" పేరుతో చేపట్టిన ఆపరేషన్ లో భాగంగా జరిగిన ఎన్కౌంటర్లో పహల్గాం ఉగ్రదాడికి కారణమైన తీవ్రవాది మరణించాడు.
- బీహార్ ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణలో ఆధార్, ఓటర్ కార్డులను పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి సూచించింది.
- అత్యంత ఖరీదైన భూపరిశీలన ఉపగ్రహ ప్రయోగంలో భాగంగా రూ11,200 కోట్ల వ్యయంతో రూపొందించిన అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా) భారత రోదసీ పరిశోధన సంస్థ (ఇస్రో) సింథటిక్ ఎపర్చర్ (నైసర్) శాటిలైట్ రేపు సాయంత్రం 5.40 గంటలకు జీఎస్ఎల్వీ ఎఫ్- 16 రాకెట్ ద్వారా శ్రీహరికోట నుండి ప్రయోగించనున్నారు.
- నలుగురు హైకోర్టు అదనపు న్యాయమూర్తులకు శాశ్వత న్యాయమూర్తుల హోదా కల్పించడానికి కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కొలీజియం నిన్న సిఫారసు చేసింది.
- యెమెన్ లో మరణశిక్ష ఎదుర్కొంటున్న భారతీయ నర్సు నిమిషప్రియ కు విధించిన ఉరిశిక్షను యెమెన్ ప్రభుత్వం రద్దు చేస్తున్నట్లు భారత గ్రాండ్ ముఫ్తి అబూబకర్ ముస్లియార్ నిన్న ప్రకటించారు.
- ఆదిత్య ఎల్ - 1 సాటిలైట్ నుంచి ఇప్పటివరకు 20 టెరా బైట్ల డేటా అందిందని దీనిపై శాస్త్రవేత్తలు అధ్యయనం చేస్తున్నారని ఇస్రో చైర్మన్ నారాయణన్ తెలియజేశారు.

<u>రాష్ట్ర వార్తలు:</u>

- రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ మరియు పోర్టుల నిర్మాణంలో భాగస్వాములు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.
- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్ చే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ నిన్న ప్రమాణ స్వీకారం చేయించారు.
- రాష్ట్రం వెలుపల ఇంటర్మీడియట్ చదివిన వారిని నీట్ కౌన్సిలింగ్ లో లోకల్ అభ్యర్థులుగా పరిగణించాలని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం కు రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.
- విజయవాడలో మెట్రో రైల్ ప్రాజెక్టు లో భాగంగా రాష్ట్ర మెట్రో రైల్ కార్పొరేషన్ నిన్న రూ.4,150 కోట్లతో 38.40 కి. మీ. మేర నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించింది.
- ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు నియోజకవర్గాల వారుగా నేటి నుంచి అక్టోబర్ 10 వరకు వైద్య శిబిరాలు నిర్వహించేలా సమగ్ర శిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ నిన్న ఉత్తర్వులు జారీ చేశారు.
- కుల ధ్రువీకరణ పత్రాల జారీకు అవసరమైన సమాచారాన్ని ప్రత్యేకంగా ఇంటింటి సర్వే ద్వారా అక్టోబర్ రెండవ తేదీలోగా సేకరించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.
- 53.40 లక్షల మంది తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్న తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశం (పిటిఎం) నిర్వహించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గిన్నిస్ రికార్డును నెలకొల్పిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలియజేశారు.

<u>క్రీడా వార్తలు:</u>

- జార్జియా లోని బాటుమి లో జరుగుతున్న ఫిడే మహిళల చెస్ ప్రపంచ కప్ ఫైనల్స్ లో దివ్య దేశ్ ముఖ్, కోనేరు హంపి ని ఓడించి టైటిల్ గెలుచుకుంది.
- డోలే ఓపెన్ అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్ లో భారత గ్రాండ్ మాస్టర్ పి.ఇనియన్ 7.5 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి టైటిల్ గెలుచుకున్నాడు.
- సింగపూర్ లో జరుగుతున్న ప్రపంచం స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ లో కెనెడా కు చెందిన సమ్మర్ మెకింటోష్ 200 మీ వ్యక్తిగత మెడ్లే, 400 మీ ఫ్రీ స్టైల్ లో స్వర్ణ పతకాలు సాధించింది.
- బాసెల్ లో ముగిసిన యూరో ఫుడ్ బాల్ ఛాంపియన్షిప్ ఫైనల్స్ లో ఇంగ్లాండ్ మహిళల ఫుట్బాల్ జట్టు పెనాల్టీ షూటౌట్ లో స్పెయిన్ జట్టు ను ఓడించి టైటిల్ గెలుచుకుంది.

## Today's News (30.07.2025)

***Today's Highlights***:
World Day Against Trafficking in Persons
International Friendship Day
Vanuatu Independence Day
Birth Anniversary (1922) of renowned Telugu poet and lawyer Rachakonda Viswanatha Sastry (Ra.Vi. Sastry)

***International News***:
- The Thai army accused Cambodia of a deliberate ceasefire violation just hours after both countries signed a ceasefire agreement.
- The novel "The Loneliness of Sonia and Sony" by celebrated author Kiran Desai has been longlisted for the prestigious Booker Prize.
- In southeastern Zaporizhzhia region of Ukraine, Russian forces launched missile and bomb attacks on prisons and hospitals around midnight Monday, resulting in 22 deaths, according to Ukrainian officials.
- Five people, including a former police officer, were shot dead by a gunman near a Manhattan office building in New York, USA.

***National News:***
- Prime Minister Narendra Modi informed the Parliament that no world leader has requested a halt to Operation Sindhur.
- The Supreme Court clarified that it will intervene immediately if mass deletion of votes occurs during the revision of the Bihar electoral rolls.
- The Supreme Court expressed anger at the Tamil Nadu government for delaying the trial in the case of former minister Senthil Balaji.
- The Ministry of Jal Shakti appointed B.P. Pandya, who currently works with the Central Water Commission, as the Chairman of the Godavari River Management Board (GRMB).
- The DRDO successfully tested the 'Pralay' missile, capable of hitting surface targets from the surface, from APJ Abdul Kalam Island off the coast of Odisha.
- Reports claiming that Indian nurse Nimisha Priya, facing capital punishment in Yemen, has been released are false, clarified the Ministry of External Affairs.
- Renowned British-Indian economist and House of Lords member Meghnad Desai passed away yesterday in Gurugram due to ill health.

***State News (Andhra Pradesh)***:
- Due to increased inflow, 26 gates of Nagarjuna Sagar Project and 8 gates of Srisailam Project have been opened to release water downstream.
- On the third day of his visit to Singapore, Chief Minister Chandrababu Naidu met with representatives from various industrial firms and invited investments into Andhra Pradesh.
- From August 25 to 31, smart ration cards with QR codes will be distributed to poor families, announced Minister for Civil Supplies Nara Manohar.
- On August 2, the Annadata Sukhibhava and PM-Kisan funds will be credited to farmers' accounts, according to officials.
- From August 10, facial recognition-based attendance will be implemented in the Employment Guarantee Scheme, said Panchayati Raj department officials.
- The Education Department issued orders to form special committees at state, district, and mandal levels to ensure achievement of designated targets in all schools.
- The Samagra Shiksha Abhiyan State Project Director stated that secondary education is being restructured to achieve 100% Gross Enrollment Ratio (GER) by 2030.

***Sports News:***
- In the World Swimming Championship held in Singapore, American swimmer Katie Ledecky won the gold medal in the 1500m freestyle.
- In the final match of the five-match T20 series held in Saint Kitts, West Indies lost to Australia by three wickets, resulting in a 0–5 series defeat.
- At the Platzman Open Tennis Tournament in Germany, Indian player Sumit Nagal entered the second round.
- In the Macau Open Badminton Tournament, the Indian men's doubles pair Satwik Sairaj and Chirag Shetty won their first-round match.
- Smriti Mandhana, vice-captain of the Indian women's cricket team, has reached the second position in the latest ICC ODI batting rankings, announced yesterday.

## నేటి వార్తలు(30.07.2025)

---

**నేటి ప్రత్యేకత:**

ప్రపంచ వ్యక్తుల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం
అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం
వనౌటు స్వాతంత్ర్య దినోత్సవం
ప్రముఖ తెలుగు కవి న్యాయవాది రాచకొండ విశ్వనాథ శాస్త్రి (రా.వి. శాస్త్రి) జయంతి(1922)

**అంతర్జాతీయ వార్తలు:**

- థాయిలాండ్ కాంబోడియాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన కొన్ని గంటలలోనే కాంబోడియా సైన్యం ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘనకు పాల్పడిందని థాయిలాండ్ సైన్యం ఆరోపించింది.
- ప్రముఖ రచయిత్రి కిరణ్ దేశాయి రచించిన “ది లోన్లీనెస్ ఆఫ్ సోనియా అండ్ సోనీ” పుస్తకం ప్రతిష్ఠాత్మక బుకర్ ప్రైజ్ జాబితా (లాంగ్ లిస్ట్) లో చోటు దక్కించుకుంది.
- ఉక్రెయిన్ లోని ఆగ్నేయ జపోరిజియా ప్రాంతంలో గల జైలు, ఆసుపత్రులపై రష్యా సోమవారం అర్ధరాత్రి క్షిపణులు, బాంబులతో దాడిచేయగా 22 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఉక్రెయిన్ అధికారులు తెలియజేశారు.
- అమెరికాలోని న్యూయార్క్ మన్ హటన్ కార్యాలయ భవనం సమీపంలో ఓ దుండగులు జరిపిన కాల్పులలో మాజీ పోలీసు సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

**జాతీయ వార్తలు:**

- ఆపరేషన్ సింధూర్ ను ఆపాలని ప్రపంచంలోని ఏ దేశ నాయకుడు కూడా అడగలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిన్న పార్లమెంటుకు తెలియజేశారు.
- బీహార్ ఓటర్ల జాబితా సవరణపై విచారణ సందర్భంగా సామూహికంగా ఓట్లు తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.
- తమిళనాడు మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ కేసు విచారణను ఆలస్యం చేయడంపై తమిళనాడు ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.
- గోదావరి నది యాజమాన్య బోర్డు (జి ఆర్ ఎం బి) చైర్మన్ గా కేంద్ర జల సంఘంలో పనిచేస్తున్న బి.పి. పాండ్యాను నియమిస్తూ కేంద్ర జల శక్తి శాఖ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది.
- ఉపరితలం నుంచి ఉపరితలం పైన ఉన్న లక్ష్యాలను ఛేదించగలిగే “ప్రళయ్” క్షిపణిని నిన్న ఒడిశాతీరానికి చేరువలోని ఏపీజే అబ్దుల్ కలాం దీవి నుండి డి ఆర్ డి ఓ విజయవంతంగా పరీక్షించింది.
- యెమెన్ లో మరణ శిక్ష ఎదుర్కొంటున్న భారతీయ నర్సు నిమిష ప్రియ మరణశిక్షను రద్దు చేశారంట వస్తున్న వార్తలు అవాస్తవమని భారత విదేశీ వ్యవహారాల శాఖ వెల్లడించింది.
- ప్రఖ్యాత బ్రిటిష్ ఇండియన్ ఆర్థికవేత్త హౌస్ ఆఫ్ లార్డ్స్ ప్రముఖుడు మేఘనాథ్ దేశాయ్ నిన్న గురుగ్రాం లో అనారోగ్యంతో కన్నుమూశారు.

**రాష్ట్ర వార్తలు:**

- వరద నీరు పెరగడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టులోని 26 గేట్లు, శ్రీశైలం ప్రాజెక్టులో ఎనిమిది గేట్లను ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.
- సింగపూర్ లో తన మూడవ రోజు పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివిధ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఆహ్వానించారు.
- రాష్ట్రంలో పేద కుటుంబాలకు ఆగస్టు 25 నుంచి 31 వ తేదీ వరకు క్యూఆర్ కోడ్ తో ఉన్న స్మార్ట్ రేషన్ కార్డులు అందించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియజేశారు.
- రాష్ట్రంలో ఆగస్టు 2వ తేదీన రైతుల ఖాతాలలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులను జమ చేయనున్నట్లు అధికారులు తెలియజేశారు.
- రాష్ట్రంలో ఆగస్టు నెల 10వ తేదీ నుంచి ఉపాధి హామీ పథకంలో భాగంగా ముఖ ఆధారిత హాజరును అమలు చేయనున్నట్లు పంచాయతీరాజ్ శాఖ అధికారులు తెలియజేశారు.
- రాష్ట్రంలోని అన్ని పాఠశాలలలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలలో ప్రత్యేక కమిటీలను నియమిస్తూ విద్యాశాఖ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది.
- రాష్ట్రంలో 2030 నాటికి 100% స్థూల ప్రవేశాల నిష్పత్తి (జి ఈ ఆర్) సాధించేందుకు సెకండరీ విద్యను పునర్నిర్మిస్తున్నామని సమగ్ర శిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ తెలియజేశారు.

**క్రీడా వార్తలు:**

- సింగపూర్ లో జరుగుతున్న ప్రపంచం స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ లో అమెరికా కు చెందిన స్విమ్మర్ కేథీ లెడెకీ 1500 మీ ఫ్రీ స్టైల్ లో స్వర్ణ పతకం సాధించింది.
- ఆస్ట్రేలియాతో ఐదు మ్యాచ్ల టి20 సిరీస్ లో భాగంగా నిన్న సెయింట్ కిట్స్ లో జరిగిన చివరి మ్యాచ్ లో వెస్టిండీస్ మూడు వికెట్ల తేడాతో ఓటమి పాలై సిరీస్ ను 0- 5 తో కోల్పోయింది.
- జర్మనీ లో జరుగుతున్న ప్లాజ్ మన్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ లో భారత ఆటగాడు సుమిత్ నగాల్ రెండవ రౌండ్ లో ప్రవేశించాడు.
- మకావు ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో భారత డబుల్స్ జోడి సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి పురుషుల డబుల్స్ తొలి రౌండ్ లో విజయం సాధించారు.
- భారత మహిళల క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన నిన్న ప్రకటించిన ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్ లో రెండవ స్థానానికి చేరుకుంది.

**Today's News (31.07.2025)**

---

***Today's Significance***

World Ranger Day is observed today to honor park rangers and those who protect natural and cultural heritage.

On this day in 1940, Indian revolutionary Udham Singh, who assassinated General O'Dwyer (held responsible for the Jallianwala Bagh massacre), was hanged in London.

Today is the birth anniversary of Munshi Premchand (1880), a renowned Hindi and Urdu writer known for his socially conscious literature.

***International News***

- A massive earthquake measuring 8.8 on the Richter scale struck the Kamchatka Peninsula in eastern Russia on Wednesday. The tremor triggered tsunamis not only in Russia but also affected the United States, Japan, and the Hawaiian Islands.
- U.S. President Donald Trump announced that a 25% tariff, along with additional penalties, will be imposed on all imports from India starting August 1st.
- Israeli airstrikes and shelling between Tuesday night and Wednesday night in various areas of Gaza resulted in the deaths of 83 Palestinians.
- The UN Security Council (UNSC) revealed in a report that The Resistance Front (TRF) was involved in the recent terrorist attack in Pahalgam, Jammu and Kashmir.
- To ease tensions between Thailand and China, both nations held a meeting in Shanghai, China, and revived a ceasefire agreement.
- In Chernihiv, Ukraine, a missile strike launched by Russia yesterday hit a military training camp, killing three soldiers and injuring eighteen others.

***National News***

- The NISAR satellite (NASA-ISRO Synthetic Aperture Radar), jointly developed by NASA and ISRO, was successfully launched from Sriharikota using GSLV-F16.
- Researchers at Tezpur University in Assam have developed a device that detects tuberculosis bacteria using smartphones.
- According to the Union Minister of Food and Public Distribution, every household in India wastes an average of 55 kilograms of food per year, as stated in the Lok Sabha.
- The Lok Sabha has approved the bill to extend President's Rule in Manipur for another six months.
- The Amarnath Yatra in Kashmir has been halted due to continuous heavy rainfall in the region.
- Starting August 1, Indore, Madhya Pradesh will enforce a "No Helmet, No Petrol" rule for two-wheeler riders.
- Reliance Industries Limited (RIL), led by Mukesh Ambani, has retained its place as the top Indian company in this year's Fortune Global 500 list.

***State News (Andhra Pradesh***)

- Andhra Pradesh Chief Minister Nara Chandrababu Naidu returned to the state yesterday after completing a four-day visit to Singapore.
- The Municipal Poverty Alleviation Mission (MEPMA) signed an MoU with digital health solutions firm "E-Vaidya" to conduct medical checkups for one lakh SHG members within a year.
- From August 15, women in the state can travel free of cost in RTC buses by showing any one of the following: Aadhaar card, voter ID, or PAN card, according to the RTC Chairman.
- The Board of Government Examinations released the new blueprint of SSC exam papers framed under the PARAKH framework, focusing on six core objectives.
- The Department of School Education proposed the construction of over 6,000 classrooms under the "Mana Badi - Mana Bhavishyathu" initiative for the academic year 2025–26.

***Sports News***

- The fifth and final Test match between India and England in the ongoing series begins today in London.
- At the World Swimming Championship in Singapore, French swimmer Léon Marchand set a new world record in the 200m Individual Medley semi-finals.
- In the Macau Open Badminton Tournament, the Indian men's doubles pair Satwik Sairaj and Chirag Shetty advanced to the pre-quarterfinals.
- In Bulawayo, during the first Test match that began yesterday, Zimbabwe was bowled out for 149 runs in their first innings against New Zealand.
- In the World Legends Championship T20 League, the Indian team has refused to play the semi-final match against Pakistan.

## నేటి వార్తలు(31.07.2025)

---

**నేటి ప్రత్యేకత:**

ప్రపంచ రేంజర్ దినోత్సవం

ప్రముఖ భారత స్వాతంత్ర సమరయోధుడు, జలియన్వాలాబాగ్ దుర్ఘటనకు కారణమైన జనరల్ ఓడయ్యర్ ను కాల్చి చంపిన ఉద్దంసింగ్ 1940 జులై 31 న లండన్ లో ఉరితీయబడ్డాడు.

ప్రముఖ హిందీ, ఉర్దూ రచయిత మున్షీ ప్రేమ్ చంద్ జయంతి(1880)

**అంతర్జాతీయ వార్తలు:**

- రష్యాలో తూర్పు తీర ప్రాంతమైన కమ్చత్కా ద్వీపకల్పంలో బుధవారం నాడు రిక్టర్ స్కేలుపై 8.8 తీవ్రత గల భారీ భూకంపం సంభవించగా రష్యా తో పాటు అమెరికా, జపాన్, హవాయ్ దీవులలో సునామీ సంభవించింది.
- భారతదేశం నుంచి దిగుమతి అయ్యే అన్ని రకాల వస్తువులపై 25% సుంకాలను వేధిస్తున్నట్లు వీటికి అదనంగా పెనాల్టీలు ఉంటాయని ఆగస్టు 1 నుంచి ఇది అమలు అవుతుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.
- మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు గాజాలోని పలు ప్రాంతాలలో ఇజ్రాయిల్ జరిపిన దాడులు, కాల్పులలో 83 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు.
- జమ్ము కాశ్మీర్ లో జరిగిన పహల్గాం ఉగ్రదాడిలో ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టి ఆర్ ఎఫ్) పాత్ర ఉందని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ ఎస్ సి) నివేదిక వెల్లడించింది.
- థాయిలాండ్, కైనాల మధ్య ఘర్షణలను తగ్గించడానికి చైనా షాంఘై లో రెండు దేశాల మధ్య సమావేశం ఏర్పాటు చేసి కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరుద్ధరించింది.
- ఉక్రెయిన్ లోని చెర్నీవ్ ప్రాంతంలోని సైనిక శిక్షణ శిబిరంపై రష్యా నిన్న చేసిన క్షిపణి దాడిలో ముగ్గురు సైనికులు మరణించగా మరో 18 మంది గాయపడ్డారు.

**జాతీయ వార్తలు:**

- అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా) తో కలిసి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన నాసా, ఇస్రో సింథటిక్ ఎపర్చర్ రాడార్ (నిసార్) ను నిన్న శ్రీహరి కోటలో షార్ నుండి జి ఎస్ ఎల్ వి ఎఫ్- 16 ద్వారా విజయవంతంగా ప్రయోగించారు.
- స్మార్ట్ ఫోన్స్ సహాయంతో క్షయ వ్యాధికారిక బ్యాక్టీరియాను కనిపెట్టే పరికరాన్ని అస్సాంలోని తేజ్ పూర్ విశ్వవిద్యాలయ పరిశోధకులు కనుగొన్నారు.
- దేశంలో ప్రతి ఇంట్లో సంవత్సరానికి సగటున 55 కిలోల ఆహారం వృధా అవుతున్నట్టు కేంద్ర ఆహార ప్రజా పంపిణీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి లోక్సభలో తెలిపారు.
- ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు కొనసాగించడానికి ఉద్దేశించిన బిల్లును లోకసభ నిన్న ఆమోదించింది.
- కాశ్మీర్ లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అమరనాథ్ యాత్ర నిలిచిపోయింది
- మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో ఆగస్టు ఒకటి నుంచి ద్విచక్ర వాహనదారులకు "నో హెల్మెట్ నో పెట్రోల్ " విధానం అమలులోకి వస్తోంది.
- ముఖేష్ అంబానీ కి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ ఐ ఎల్) ఈ ఏడాది ఫార్చ్యూన్ గ్లోబల్ - 500 జాబితాలో అత్యుత్తమ భారతీయ కంపెనీగా తన స్థానాన్ని నిలబెట్టుకుంది.

**రాష్ట్ర వార్తలు:**

- నాలుగు రోజుల సింగపూర్ పర్యటనను ముగించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న తెలుగు ప్రయాణమయ్యారు.
- రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల సభ్యుల కు ఏడాది వ్యవధిలో లక్ష మందికి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రముఖ డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్ సంస్థ "ఈ - వైద్య" తో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అవగాహన చేసుకుంది
- రాష్ట్రంలోని మహిళలు తమ ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, పాన్ కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ఆగస్టు 15 నుండి ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయించని ఆర్టీసీ చైర్మన్ తెలియజేశారు.
- రాష్ట్రంలోని పదవ తరగతి ప్రశ్నాపత్రాలలో ఆరు లక్ష్యాలతో కూడిన పరాఖ్ విధానంలో రూపొందించిన నూతన ప్రశ్నాపత్రాలు బ్లూ ప్రింట్ లను ప్రభుత్వ పరీక్షల విభాగం నిన్న విడుదల చేసింది.
- 2025 - 26 విద్యా సంవత్సరంలో "మనబడి - మన భవిష్యత్తు" కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది 6000 పైగా తరగతి గదుల నిర్మాణాలు చేపట్టడానికి పాఠశాల విద్యాశాఖ ప్రతిపాదనలో సిద్ధం చేసింది.

**క్రీడా వార్తలు:**

- భారత క్రికెట్ జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో భాగంగా ఐదు టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ లో చివరిది మరియు ఆఖరి టెస్ట్ మ్యాచ్ నేడు లండన్ లో ప్రారంభం కానుంది
- సింగపూర్ లో జరుగుతున్న ప్రపంచం స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ లో ఫ్రాన్స్ కు చెందిన స్విమ్మర్ లెయోన్ మార్చాన్ 200 మీ వ్యక్తిగత మెడ్లే సెమీ ఫైనల్స్ లో ప్రపంచ రికార్డు సాధించాడు.
- మకావు ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో భారత డబుల్స్ జోడి సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి పురుషుల డబుల్స్ ప్రి క్వార్టర్ ఫైనల్స్ లో ప్రవేశించారు.
- న్యూజిలాండ్ తో బులవాయో లో నిన్న ప్రారంభమైన మొదటి టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ లో జింబాబ్వే 149 పరుగులకు ఆల్ అవుట్ అయింది.
- ప్రపంచ లెజెండ్స్ ఛాంపియన్షిప్ టి20 లీగ్ సెమీఫైనల్స్ లో పాకిస్తాన్ జట్టుతో మ్యాచ్ ఆడడానికి భారత జట్టు నిరాకరించింది.

## Today's News (01.08.2025)

***Today's Significance***:

- World Wide Web Day
- World Lung Cancer Awareness Day
- World Breastfeeding Week is observed from August 1 to 7
- Birth Anniversary of Jean-Baptiste Lamarck (1744), a famous French naturalist who coined the term "Biology" and was a pioneer of evolutionary theory
- Death Anniversary of Indian freedom fighter Bal Gangadhar Tilak (1920), known as Lokmanya, who proclaimed the slogan: "Swaraj is my birthright"

***International News***:

- The USA has imposed sanctions on 20 companies, including 6 Indian firms, for trading in Iranian petroleum products.
- Lithuanian Prime Minister, Ittautas Paluskas, resigned yesterday due to an ongoing investigation into his business dealings.
- Donald Trump, former US President, labeled the economies of India and Russia as "dead economies" in a recent statement.
- In Gaza, 48 Palestinians were killed in Israeli airstrikes at a food camp.
- Trump signed executive orders to impose 50% tariffs on imports from Brazil.
- In Kyiv, Ukraine, Russian missile and drone attacks killed 11 people, including a 6-year-old child, and injured 124 others.

***National News:***

- According to the India Meteorological Department (IMD), above-normal rainfall is expected across most regions of the country, except a few in the northeast and east, during the second half of the monsoon season (August–September).
- E.S. Padmakumar has been appointed as the new Director of the Satish Dhawan Space Centre (SHAR), as per ISRO Chairman Dr. Narayanan.
- The advanced guided missile frigate "Himgiri" has officially joined the Indian Navy.
- The Election Commission released the Electoral College list for the upcoming Vice Presidential election.
- The Central Cabinet, chaired by the Prime Minister, approved the construction of 574 km of new railway lines across six states, allocating ₹11,000 crores for the expansion.
- A special court in Mumbai acquitted seven accused in the sensational 2008 Malegaon bomb blast case.
- The Chief Election Commissioner, Gyanesh Kumar, announced that the draft voter list for Bihar will be released today.

***State News (Andhra Pradesh):***

- The GIS–Temasek company from Singapore signed a deal for ₹45,000 crore investments in Andhra Pradesh over the next five years, said Minister for Education, IT, and Electronics Nara Lokesh.
- CM Chandrababu Naidu will launch the "Annadata Sukhibhava" scheme tomorrow in Darshi, Prakasam district.
- The Samagra Shiksha Abhiyan State Project Director issued guidelines for disbursing transportation allowance to students in government schools.
- The SCERT, in a recent review meeting, proposed setting up a School Standards Authority and a District-level Examination Board in each district.
- The APSRTC management has ordered compassionate appointments for dependents of employees who died before December 31, 2015.

***Sports News:***

- On Day 1 of the final Test at the Oval, India scored 204 runs for 6 wickets against England.
- In the Under-17 World Wrestling Championship held in Athens, Rachana (43 kg category) and Ashwini Vaishnavi (65 kg category) won gold medals.
- In the Macau Open Badminton Tournament, the Indian men's doubles pair Satwiksairaj and Chirag Shetty entered the quarterfinals.
- In the 1st Test match at Bulawayo, Zimbabwe were all out for 149 in their first innings, while New Zealand scored 307 runs.

# నేటి వార్తలు(01.08.2025)

---

**నేటి ప్రత్యేకత:**

వరల్డ్ వైడ్ వెబ్ డే

ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ అవగాహన దినోత్సవం

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆగష్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తారు

ప్రముఖ ఫ్రెంచ్ నేచురలిస్ట్, బయాలజీ పదాన్ని పరిచయం చేసిన శాస్త్రవేత్త, పరిణామ సిద్ధాంత ఆలోచనకు మార్గదర్శకుడు జీన్ బాప్టిస్ట్ లామార్క్ జయంతి(1744)

భారత జాతీయోద్యమ నాయకుడు, లోకమాన్య గా పిలువబడిన నాయకుడు " స్వరాజ్యం నా జన్మ హక్కు" నినాదాన్ని ప్రకటించిన బాల గంగాధర తిలక్ వర్ధంతి (1920)

**అంతర్జాతీయ వార్తలు:**

- ఇరాన్ పెట్రో ఉత్పత్తులపై వ్యాపారం చేస్తున్న 6 భారతీయ కంపెనీలతోపాటు మొత్తం 20 సంస్థలపై అమెరికా నిన్న ఆంక్షలు విధించింది.
- తాను చేసిన వ్యాపార లావాదేవీలపై విచారణ జరుగుతున్న కారణంగా లిథువేనియా ప్రధానమంత్రి ఇతవుతాస్ పలుస్కస్ నిన్న తన పదవికి రాజీనామా చేశారు.
- భారత్ మరియు రష్యా ఆర్థిక వ్యవస్థలను డెడ్ ఎకానమీగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిన్న వ్యాఖ్యానించారు.
- గాజాలోని ఆహార శిబిరం వద్ద నిరీక్షిస్తున్న వారిపై ఇజ్రాయిల్ నిన్న జరిపిన బాంబుదాడులలో 48 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు.
- బ్రెజిల్ పై 50% సుంకాలను విధిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిన్న సంతకం చేశారు.
- ఉక్రెయిన్ రాజధాని కీవ్ పై క్షిపణులు, డ్రోన్ లతో రష్యా నిన్న జరిపిన దాడిలో ఆరేళ్ల బాలుడు సహా 11 మంది మరణించగా 124 మంది గాయపడ్డారు.

**జాతీయ వార్తలు:**

- నైరుతి రుతుపవనాల సీజన్ రెండో భాగం ఆగస్టు, సెప్టెంబర్ లో ఈశాన్య, తూర్పు భారతదేశంలో కొన్నిచోట్ల మినహా దేశవ్యాప్తంగా అధిక ప్రాంతాలలో సాధారణ కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం (ఐఎండి) అంచనా వేసింది.
- భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) డైరెక్టర్ గా ఈ.ఎస్.పద్మకుమార్ ని నియమిస్తూ ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్ ఉత్తర్వులు జారీ చేశారు.
- అధునాతన గైడెడ్ మిస్సైల్ మిస్సైల్ ఫ్రిగేట్ యుద్ధ నౌక " హిమగిరి" నిన్న భారత నౌకాదళం లో చేరింది.
- ఉపరాష్ట్రపతి ఎన్నికలకు ఎలక్టోరల్ కాలేజీ జాబితాను ఖరారు చేసినట్లు ఎన్నికల సంఘం (ఈసీ) నిన్న ప్రకటించింది.
- దేశంలో రైల్వే నెట్వర్క్ పరిధిని పెంచే చర్యలలో భాగంగా ఆరు రాష్ట్రాల పరిధిలోకి వచ్చే 574 కిలోమీటర్ల పొడవైన రైలు మార్గాలను నిర్మించడానికి గాను రూ. 11 వేల కోట్ల ను కేటాయిస్తూ నిన్న ప్రధాన మంత్రి అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది.
- దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో ఏడుగురు నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ ముంబైలోని ప్రత్యేక కోర్టు నిన్న తీర్పు విలువరించింది.
- బీహార్ ఓటరు ముసాయిదా జాబితాను నేడు విడుదల చేయనున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేశ్ కుమార్ వెల్లడించారు.

**రాష్ట్ర వార్తలు:**

- రాష్ట్రంలో వచ్చే ఐదు సంవత్సరాలలో రూ.45 వేల కోట్ల పెట్టుబడులకు సింగపూర్ ప్రభుత్వానికి చెందిన జి ఐ ఎస్ - తమసెక్ సంస్థతో ఒప్పందం చేసుకున్నట్లు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖ మంత్రి నారా లోకేష్ తెలియజేశారు.
- "అన్నదాత సుఖీభవ" కార్యక్రమాన్ని రేపు ప్రకాశం జిల్లా దర్శి లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు.
- ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు రవాణా భత్యం చెల్లించేందుకు సమగ్ర శిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ మార్గదర్శకాలు విడుదల చేశారు.
- రాష్ట్ర పాఠశాల ప్రామాణిక అథారిటీని ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లాకు ఒక పరీక్షల బోర్డును ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి (ఎస్సీఈఆర్టీ) నిన్న నిర్వహించిన సమీక్షా సమావేశంలో నిర్ణయించింది.
- ఏపీఎస్ఆర్టీసీలో 2015 డిసెంబర్ 31 ముందు మృతి చెందిన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది.

**క్రీడా వార్తలు:**

- భారత క్రికెట్ జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో భాగంగా ఓవల్ లో జరుగుతున్న చివరి టెస్టు తొలి ఇన్నింగ్స్ తొలి రోజు భారత జట్టు 6 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది.
- ఏథెన్స్ లో జరుగుతున్న అండర్ 17 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ మహిళల 43 కేజీలపై భాగంలో రచన, 65 కేజీల విభాగంలో అశ్విని వైష్ణోయ్ స్వర్ణ పతకాలు సాధించారు.,
- మకావు ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో భారత డబుల్స్ జోడి సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్ లో ప్రవేశించారు.
- న్యూజిలాండ్ తో బులవాయో లో జరుగుతున్న మొదటి టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ లో జింబాబ్వే 149 పరుగులకు ఆల్ అవుట్ కాగా న్యూజిలాండ్ 307 పరుగులు చేసింది.

## Today's News (02.08.2025)

---

***Special Observances:***

- World Anglo-Indian Day
- Birth Anniversary of Pingali Venkayya (1876) – Indian freedom fighter and designer of the Indian National Flag
- Birth Anniversary of Ballari Raghava (1880) – Renowned Telugu theatre artist and lawyer

***International News:***

- U.S. President Donald Trump signed an executive order titled "Further Retaliatory Tariffs", imposing tariffs ranging from 10% to 41% on various countries.
- Trump also ordered the deployment of two nuclear submarines in maritime waters close to Russia.
- A U.S. judge in San Francisco blocked Trump's order to deport 60,000 refugees from countries like Nepal, Honduras, and Nicaragua who had previously received temporary protected status.

***National News (India):***

- The Election Commission of India released the schedule for the 17th Vice Presidential Election, to be held on September 9.
- In the recently announced National Film Awards:
    - "12th Fail" won Best Feature Film
    - Shah Rukh Khan and Vikrant Massey jointly won Best Actor
    - Rani Mukerji won Best Actress
- In response to the U.S. imposing 25% tariffs on Indian goods, India has reportedly decided to suspend the deal to purchase F-35 fighter jets from America, according to international media.
- In Bihar, the Election Commission published a draft voter list for the upcoming state assembly elections, removing 6.5 million voters from the rolls.
- The Madras High Court issued orders stating that photos of former Chief Ministers or political leaders should not be used in state government scheme advertisements.
- NASA has begun 90-day tests on components of the NISAR satellite (jointly developed with ISRO).

***State News (Andhra Pradesh):***

- CM Chandrababu Naidu announced the launch of a Free Electricity Scheme for Weavers starting August 7:
    - 500 units for Power Looms
    - 200 units for Handlooms
- AP recorded the highest-ever GST collection in July, with a 14% increase from previous months.
- Advocate Tuhin Kumar has been appointed as Additional Judge of Andhra Pradesh High Court.
- CM laid the foundation for development projects worth ₹78 crore in Gandikota region of Kadapa district, under the SASKY scheme.
- The film "Bhagavanth Kesari", starring Balakrishna, won the Best Telugu Film award at the National Film Awards.
- State Home Minister Anitha, along with the DGP, released the results of the constable recruitment exam.
- Applications for State Best Teacher Awards will be accepted until August 8, and interviews will be conducted between August 21–23, as announced by the School Education Department.
- The Director of School Education has ordered that unauthorized persons should not be allowed on government school premises.

***Sports News:***

- In the final Test match against England at The Oval, India secured a 23-run lead in the first innings and reached 75/2 in the second innings.
- Khalid Jamil has been appointed as the Chief Coach of the Indian Men's Football Team.
- In the Macau Open Badminton Tournament, Indian doubles pair Satwiksairaj and Chirag Shetty entered the semi-finals.
- In the first Test match against Zimbabwe at Bulawayo, New Zealand won by 9 wickets, leading the 2-match Test series 1–0.
- In the 1st T20 match against the West Indies at Lauderhill, USA, Pakistan won by 14 runs.
- At the World U-17 Wrestling Championship in Athens, Indian wrestler Lakhi reached the finals in the 110 kg freestyle category.

# నేటి వార్తలు(02.08.2025)

---

<u>నేటి ప్రత్యేకత:</u>

ప్రపంచ ఆంగ్లో ఇండియన్ దినోత్సవం

భారత జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర సమరయోధుడు పింగళి వెంకయ్య జయంతి (1876)

ప్రముఖ తెలుగు నాటక నటుడు న్యాయవాది బళ్లారి రాఘవ జయంతి (1880)

టెలిఫోన్ ఆవిష్కరణ స్కాట్ ల్యాండ్ కు చెందిన శాస్త్రవేత్త అలెగ్జాండర్ గ్రహంబెల్ వర్ధంతి(1922)

<u>అంతర్జాతీయ వార్తలు:</u>

- అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ “ప్రతీకార సుంకాలలో మరిన్ని మార్పులు” పేరుతో వివిధ దేశాలకు 10% నుంచి 41% వరకు సుంకాలు విధించే కార్యనిర్వాహక ఉత్తర్వు పై నిన్న సంతకం చేశారు.
- రష్యాకు చేరువలోని సముద్ర జలాలలో రెండు అణు జలాంతర్గాములను మొహరించాలని తమ నౌకాదళాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆదేశించారు.
- నేపాల్, హోండురస్, నికరాగువా వంటి ఆసియా, మధ్య అమెరికా దేశాల నుంచి వలస వచ్చి తాత్కాలిక రక్షిత హోదా పొందిన 60 వేల మంది శరణార్థులను వెనక్కి పంపాలని అమెరికా అధ్యక్షుడు నిర్ణయాన్ని శాన్ ఫ్రాన్సిస్కో జడ్జ్ నిలిపివేశారు.

<u>జాతీయ వార్తలు:</u>

- 17వ ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నిన్న షెడ్యూలు విడుదల చేయగా దీని ప్రకారం సెప్టెంబర్ 9వ తేదీన ఓటింగ్ జరగనుంది.
- ప్రకటించిన జాతీయ సినిమా అవార్డులలో “12th ఫెయిల్” సినిమా జాతీయ ఉత్తమ చిత్రం అవార్డును, జాతీయ ఉత్తమ నటుడి పురస్కారం షారుక్ ఖాన్, విక్రాంత మాస్సే లకు లభించగా, రాణి ముఖర్జీ ఉత్తమ నటి అవార్డును గెలుచుకున్నారు.
- అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశంలో 25 శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో అమెరికా నుండి ఎఫ్ 35 యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందాన్ని నిలిపివేయాలని భారత్ నిర్ణయించిందని అంతర్జాతీయ మీడియా తెలియజేసింది.
- బీహార్ శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా ముసాయిదాను ఎన్నికల సంఘం నిన్న ప్రచురించగా తాజా ఓటర్ల జాబితాలో 65 లక్షల మందిని తొలగించారు.
- రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో మాజీ ముఖ్యమంత్రుల ఫోటోలు, రాజకీయ నేతల పేర్లు ఉపయోగించకూడదని మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది .
- అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) భారత అంతరిక్ష సంస్థ (ఇస్రో) రూపొందించిన సింథటిక్ ఎపర్చర్ రాడార్ (నైసర్) ఉపగ్రహం పరికరాలపై 90 రోజులు పాటు కొనసాగే పరీక్షలు నిన్న ప్రారంభమయ్యాయి.

<u>రాష్ట్ర వార్తలు:</u>

- సొంత మగ్గాలు ఉన్న చేనేతకారులకు పవర్ లూమ్స్ కు 500, హ్యాండ్లూమ్స్ కు 200 యూనిట్ల వరకు ఈనెల ఏడవ తేదీ నుంచి ఉచిత విద్యుత్తు పథకాన్ని అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు.
- రాష్ట్రంలో ఈ ఏడాది జులైలో రికార్డు స్థాయిలో అత్యధిక జీఎస్టీ లు వసూలు కాగా మొత్తం జీఎస్టీ లో 14% వృద్ధి నమోదయింది.
- ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా న్యాయవాది తుహిన్ కుమార్ నియమితులయ్యారు.
- కడప జిల్లాలోని గండికోట ప్రాంతంలో అభివృద్ధి పనులకు సాస్కి పథకం కింద రూ 78 కోట్లతో నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు.
- నిన్న ప్రకటించిన జాతీయ సినిమా పురస్కారాలలో బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన “భగవంత్ కేసరి” ఉత్తమ తెలుగు చిత్రంగా అవార్డు అందుకుంది.
- కానిస్టేబుల్ నియామక పరీక్ష ఫలితాలను రాష్ట్ర హోంమంత్రి అనిత నిన్న పోలీసు ప్రధాన కార్యాలయంలో డీజీపీతో కలిసి విడుదల చేశారు.
- రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం  ఈ నెల 8వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఈనెల 21 నుండి 23 వరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ తెలియజేసింది.
- ప్రభుత్వ పాఠశాలల ఆవరణలోకి అనధికార వ్యక్తులను అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

<u>క్రీడా వార్తలు:</u>

- భారత క్రికెట్ జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో భాగంగా ఓవల్ లో జరుగుతున్న చివరి టెస్టు తొలి ఇన్నింగ్స్ లో భారత జట్టు 23 పరుగుల స్వల్ప ఆధిక్యం సాధించి రెండో ఇన్నింగ్స్ లో 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది.
- భారత పురుషుల ఫుట్బాల్ జట్టుకు చీఫ్ కోచ్ గా ఖలీద్ జమీల్ ఎంపికయ్యాడు.
- మకావు ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో భారత డబుల్స్ జోడి సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి పురుషుల డబుల్స్ సెమీ ఫైనల్స్ లో ప్రవేశించారు.
- జింబాబ్వే తో బులవాయో లో  జరుగుతున్న మొదటి టెస్ట్ మ్యాచ్ లో న్యూజిలాండ్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించి రెండు టెస్ట్ ల సిరీస్ లో 1- 0 తో ఆధిక్యం లో కొనసాగుతోంది.
- వెస్టిండీస్ తో మూడు టి20 మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా నిన్న అమెరికా లోని లాడర్ హిల్ లో జరిగిన తొలి మ్యాచ్ లో పాకిస్తాన్ 14 పరుగులు తేడాతో విజయం సాధించింది.
- ఏథెన్స్ లో జరుగుతున్న ప్రపంచ అండర్- 17 రెజ్లింగ్ ఛాంపియన్షిప్ లో భారత యువ రెజ్లర్ లాకి 110 కిలోల పురుషుల ఫ్రీ స్టైల్ విభాగంలో ఫైనల్స్ లో ప్రవేశించాడు.

**Today's News (04.08.2025)**

---

***Today's Significance:***

- India's first nuclear reactor, Apsara, achieved criticality on August 4, 1956, at the Bhabha Atomic Research Centre (BARC) in Mumbai.
- U.S. Coast Guard Day.
- International Owl Awareness Day.
- Birth anniversary of the Telugu poet Jandhyala Papayya Sastry, popularly known as "Karunasri" (1912).

***International News***:

- Volcanic Eruption and Earthquake in Russia: The Klyuchevskoy Volcano in Russia's Kamchatka Peninsula erupted yesterday after 600 years, spewing ash over 6,000 meters high. Subsequently, a 7.0 magnitude earthquake struck the nearby Kuril Islands.
- Bangladesh Former PM Under Investigation: The International Criminal Tribunal (ICT) began probing allegations against former Bangladesh Prime Minister Sheikh Hasina yesterday for crimes committed while suppressing student protests.
- Drone Attack in Russia: A Ukrainian drone attack on an oil depot near the Sochi resort in Russia's Black Sea region caused a massive fire.
- Boat Capsizing in Yemen: In a tragic incident on Sunday, a boat carrying African migrants capsized in Yemeni waters, resulting in 68 deaths and 74 missing, according to the UN Migration Agency.
- Iran's Nuclear Rights: Pakistan has affirmed Iran's right to develop nuclear capabilities for peaceful purposes.

***National News:***

- NEET Exam Conducted Smoothly: The National Eligibility cum Entrance Test (NEET) was conducted peacefully yesterday, with over 2.42 lakh candidates appearing, as reported by the National Board of Examinations in Medical Sciences (NBEMS).
- Bullet Train Update: Railway Minister Ashwini Vaishnaw announced that India's first bullet train, connecting Mumbai and Ahmedabad in just 2 hours and 7 minutes, will soon be operational.
- High-Level Meetings: Prime Minister Narendra Modi and Home Minister Amit Shah met President Droupadi Murmu separately at Rashtrapati Bhavan yesterday.
- Floods in North India: Heavy rainfall has led to severe flooding in several northern states, with rivers flowing at dangerous levels.
- Drug Seizure in Mizoram: Police in Mizoram seized drugs worth ₹350 crore yesterday.
- Tragic Accident in Uttar Pradesh: In Gonda district, Uttar Pradesh, a vehicle fell into a canal on Sunday, killing 11 people, including six women and three children.

***State News (Andhra Pradesh):***

- MGNREGA Success: In 2024-25, women in Andhra Pradesh achieved a 60.14% utilization rate in average workdays under the Mahatma Gandhi National Rural Employment Guarantee Scheme, surpassing the national average.
- Granite Quarry Accident: A tragic accident at a granite quarry near Ballikurava in Bapatla district on Sunday resulted in the deaths of six workers and serious injuries to eight others.
- Heavy Rainfall Forecast: The Amaravati Meteorological Centre has predicted heavy rainfall in parts of South Coastal Andhra and Rayalaseema over the next four days due to a surface cyclone in the southwest Bay of Bengal.
- Educational Assessments: The Andhra Pradesh School Education Department has printed and will begin supplying assessment booklets today for students to write four formative assessment (FA) exams and two summative assessment (SA) exams.

***Sports News:***

- Cricket: In the ongoing final Test match at The Oval during India's tour of England, England set a target of 374 runs but ended the day at 339 for 6 wickets.
- Boxing: Indian athletes Bhavana Sharma and Yatri Patel reached the semi-finals of the Asia Under-22 Boxing Championship in Bangkok.
- Cricket (T20): In the second T20 match of a three-match series in Lauderhill, USA, West Indies defeated Pakistan by 2 wickets.
- Swimming: The United States topped the World Swimming Championships in Singapore, securing 29 medals, including nine gold.
- Cricket Ban: The Pakistan Cricket Board (PCB) has banned its players from participating in the World Championship of Legends (WCL).

## నేటి వార్తలు(04.08.2025)

---

**నేటి ప్రత్యేకత:**

భారతదేశపు మొదటి న్యూక్లియర్ రియాక్టర్ అప్సర ఆగస్టు 4 1956 న ముంబైలోని బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (BARC) లో క్రిటికాలిటీ సాధించింది.

యు. ఎస్. కోస్ట్ గార్డ్ డే

అంతర్జాతీయ గుడ్లగూబల అవగాహన దినోత్సవం

"కరుణశ్రీ" గా ప్రసిద్ధి చెందిన ప్రముఖ తెలుగు కవి జంధ్యాల పాపయ్య శాస్త్రి జయంతి(1912)

**అంతర్జాతీయ వార్తలు:**

- రష్యా లోని కమ్చత్కా ద్వీపకల్పంలో క్రషెనిన్నికోవ్ అగ్నిపర్వతం 600 ఏళ్ల తర్వాత నిన్న బద్దలు కాగా 6000 మీటర్ల ఎత్తుకు పైగా బూడిద ఎగిసి పడింది. తదనంతరం సమీపంలోని కురిల్ దీవులలో రిక్టర్ స్కేలుపై 7.0 తీవ్రత తో భూకంపం సంభవించింది.
- విద్యార్థుల ఉద్యమాన్ని అణిచివేయడంలో నేరాలకు పాల్పడినట్లు అభియోగం ఎదుర్కొంటున్న బాంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా పై అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐ సి టి) నిన్న విచారణ ప్రారంభించింది.
- రష్యాలోని నల్లసముద్రం సోచీ రిసార్టు సమీపంలో ఉన్న చమురు గిడ్డంగి పై ఉక్రెయిన్ చేసిన డ్రోన్ దాడిలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది.
- యెమెన్ సముద్ర జలాలలో ఆదివారం నాడు పడవ బోల్తా పడిన సంఘటనలో 68 మంది ఆఫ్రికన్ వలసదారులు మరణించగా 74 మంది గల్లంతయ్యినట్టు ఐక్యరాజ్యసమితి వలస సంస్థ తెలిపింది.
- శాంతియుత ప్రయోజనాల కోసం అను సామర్థ్యాన్ని పెంపొందించుకునే హక్కు ఇరాన్ కు ఉందని పాకిస్తాన్ స్పష్టం చేసింది.

**జాతీయ వార్తలు:**

- దేశవ్యాప్తంగా నిన్న నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా ముగియగా 2.42 లక్షల మందికి పైగా అభ్యర్థులు హాజరైనట్లు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్.బి.ఇఎంఎస్) తెలిపింది.
- ముంబై - అహ్మదాబాద్ ల మధ్య రెండు గంటల ఏడు నిమిషాల లోనే ప్రయాణించగలిగే తొలి బుల్లెట్ రైలు అతి త్వరలో అందుబాటులోకి వస్తుందని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిన్న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముతో వేరువేరుగా రాష్ట్రపతి భవన్ లో సమావేశమయ్యారు.
- ఉత్తర భారత దేశంలో భారీ వర్షాలు కురుస్తూ భారీగా వరద నీరు చేరడంతో పలు రాష్ట్రాలలో నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి.
- ఈశాన్య రాష్ట్రమైన మిజోరంలో రూ 350 కోట్ల విలువైన డ్రగ్స్ ను పోలీసులు నిన్న స్వాధీనం చేసుకున్నారు.
- ఉత్తరప్రదేశ్ లోని గుండా జిల్లాలో ఆదివారం నాడు వాహనం కాలువలో పడిన సంఘటనలో ఆరుగురు మహిళలు, ముగ్గురు చిన్నారులు సహా 11 మంది మృతి చెందారు.

**రాష్ట్ర వార్తలు:**

- 2024 - 25 సంవత్సరానికి గాను జాతీయ ఉపాధి హామీ పథకంలో సగటు పని దినాల వినియోగంలో రాష్ట్ర మహిళలు 60.14%తో జాతీయ సగటును అధిగమించారు.
- బాపట్ల జిల్లా బల్లికురవ సమీపంలో గ్రానైట్ క్వారీలో ఆదివారం జరిగిన ప్రమాదంలో 6 గురు కార్మికుల మరణించగా 8 మంది కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి.
- నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాబోయే నాలుగు రోజులలో దక్షిణ కోస్తా, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది.
- రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు నాలుగు ఎఫ్ఏ పరీక్షలు రెండు ఎస్సే పరీక్షలు రాయడానికి అవసరమైన అసెస్మెంట్ బుక్లెట్లను రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రత్యేకంగా ముద్రించి నేటి నుంచి సరఫరా చేస్తుంది.

**క్రీడా వార్తలు:**

- భారత క్రికెట్ జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో భాగంగా ఓవల్ లో జరుగుతున్న చివరి టెస్టు లో రెండు ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ లక్ష్యం 374 పరుగులు కాగా నిన్న ఆరు వికెట్ల నష్టానికి 339 పరుగులు చేసింది.
- బ్యాంకాక్ లో జరుగుతున్న ఆసియా అండర్ - 22 బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో భారత క్రీడాకారులు భావనాశర్మ, యాత్రి పటేల్ లు సెమీఫైనల్స్ లో ప్రవేశించారు.
- పాకిస్తాన్ తో మూడు టి20 మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా నిన్న అమెరికా లోని లాడర్ హిల్ లో జరిగిన రెండవ మ్యాచ్ లో వెస్టిండీస్ 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది.
- సింగపూర్ లో జరుగుతున్న ప్రపంచ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ లో అమెరికా తొమ్మిది స్వర్ణ పతకాలతో సహా మొత్తం 29 పతకాలతో టోర్నమెంట్ లో అగ్రస్థానంలో నిలిచింది.
- భవిష్యత్తులో తమ దేశ ఆటగాళ్లు వరల్డ్ ఛాంపియన్షిప్ ఆఫ్ లెజెండ్స్ (wcl) లో పాల్గొనకుండా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) నిషేధం విధించింది.

## **Today's News (05.08.2025)**

***Today's Significance:***

- International Traffic Lights Day
- Independence Day of the African nation Burkina Faso
- Neil Armstrong's birth anniversary (1930) – the first human to set foot on the Moon, an American astronaut
- Frederick Engels' death anniversary (1895) – a prominent German social scientist, author, political theorist, and philosopher

***International News***:

- Former US President Donald Trump has announced that additional tariffs will be imposed on India in the future, beyond the previously imposed 25% tariffs.
- In Gaza, 16 people were killed in a stampede while rushing for food supplies airdropped from planes near the Israeli-controlled Zikim Crossing.
- The United Nations condemned the actions of the Gaza Humanitarian Fund (GHF), which is conducting food distribution camps in the region.
- The Russian Foreign Ministry stated that the United States is imposing tariffs and penalties on various countries to maintain its global dominance.

***National News:***

- Shibu Soren, senior leader of Jharkhand Mukti Morcha (JMM) and former Chief Minister, passed away yesterday due to ill health.
- A Bengaluru-based deep tech startup, Quantum Biosciences Pvt. Ltd, has developed a new technology called "Predictive Tech" that can detect cancer cells early.
- Heavy rainfall in Hyderabad yesterday disrupted daily life and caused massive traffic jams on major roads.
- Ahead of Independence Day, Union Home Minister Amit Shah appealed to citizens to hoist the national flag on their homes.
- The Ministry of Education announced that Prime Minister Narendra Modi's "Pariksha Pe Charcha" program has set a Guinness World Record with 3.53 crore participants.
- With 24.1 crore passengers traveling by air in 2024, India has become the 5th largest aviation market in the world.
- Opposition parties protested in the Lok Sabha yesterday regarding the Special Intensive Revision (SIR) of the voter list undertaken in Bihar ahead of the elections.

***State News (Andhra Pradesh):***

- As part of riverfront development in the state capital Amaravati, the government has decided to establish a Culture District across 250 acres.
- From August 15, women and transgender persons across the state will be allowed free travel in RTC buses, as announced by Transport Minister Mandipalli Ramprasad Reddy.
- Justice Tuhin Kumar was sworn in as a High Court judge yesterday by Chief Justice Dheeraj Singh Thakur.
- Due to the High Court's directions regarding local status, the second phase of engineering counseling seat allotment has been postponed by the Department of Technical Education.
- The School Education Department announced performance points for selecting best teachers in the state.
- The state government issued an order yesterday allowing free admissions under the Right to Education Act in private schools located within 3 to 5 kilometers from student residences.
- Honoring the contribution of Mandali Venkata Krishna Rao to the Telugu language, Chief Minister Chandrababu Naidu announced that the State Official Language Commission will be named after him.
- The Police Recruitment Board issued a notification to fill 42 Assistant Public Prosecutor (APP) posts in the state.

***Sports News:***

- In the final test match at Oval during India's tour of England, the Indian cricket team won by 6 runs, drawing the series 2-2. Mohammed Siraj was named Player of the Match, and Shubman Gill was awarded Player of the Series.
- Hockey India (HI) announced a 24-member Indian men's hockey team led by Harmanpreet Singh for the upcoming tour of Australia.
- The Archery Association of India (AAI) announced the launch of a franchise-based archery league.
- In the third T20 match of a three-match series held in Lauderhill, USA, Pakistan defeated the West Indies by 13 runs, winning the series 2-1.

# నేటి వార్తలు(05.08.2025)

---

**నేటి ప్రత్యేకత:**
అంతర్జాతీయ ట్రాఫిక్ లైట్ల దినోత్సవం
ఆఫ్రికా దేశమైన బుర్కినాఫాసో స్వాతంత్ర్య దినోత్సవం
చంద్రునిపై కాలు మోపిన మొట్టమొదటి మానవుడు అమెరికాకు చెందిన అంతరిక్ష యాత్రికుడు నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ జయంతి(1930)
ప్రముఖ జర్మన్ సామాజిక శాస్త్రవేత్త రచయిత రాజకీయ సిద్ధాంత వాది తత్వవేత్త ఫ్రెడరిక్ ఎంగెల్స్ వర్ధంతి(1895)

**అంతర్జాతీయ వార్తలు:**

- భారత్ పై గతంలో ప్రకటించిన 25% సుంకాలకు అదనంగా భవిష్యత్తులో మరిన్ని సుంకాలు వితించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలియజేశారు.
- గాజాలో ఇజ్రాయెల్ ఆధీనంలో ఉన్న జికిం క్రాసింగ్ ప్రాంతంలో ఆహార పంపిణీ కేంద్రాల వైపు విమానాల నుంచి జారవేసిన ఆహారం కోసం జరిగిన తొక్కిసలాటలో 16 మంది మరణించారు.
- గాజా ప్రాంతంలో ఆహార పంపిణీ శిబిరాలు నిర్వహిస్తున్న గాజా మానవతా నిధి (జిహెచ్ఎఫ్) తీరును ఐక్యరాజ్యసమితి ఖండించింది.
- ఆధిపత్యాన్ని కాపాడుకోవడం కోసం అమెరికా వివిధ దేశాలపై సుంకాలు జరిమానాలు విధిస్తోందని రష్యా విదేశాంగ శాఖ ప్రకటించింది.

**జాతీయ వార్తలు:**

- ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జే ఎం ఎం) అగ్ర నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ నిన్న అనారోగ్యంతో మృతి చెందారు.
- క్యాన్సర్ కణాలను ముందుగానే గుర్తించగలిగే "ప్రెడిక్టివ్ టెక్" అనే సాంకేతికతను బెంగళూరుకు చెందిన డీప్ టెక్ స్టార్ట్ అప్ "క్వాంటం బయోసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్" రూపొందించింది.
- నిన్న హైదరాబాదులో కురిసిన కుండపోత వర్షానికి జనజీవనం అస్తవ్యస్తం కాదా ప్రధాన మార్గాలలో ట్రాఫిక్ భారీగా స్తంభించింది.
- స్వాతంత్ర దినోత్సవం నేపథ్యంలో ప్రతి ఇంటిపైన జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని దేశ ప్రజలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు.
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించే "పరీక్ష పే చర్చా" కార్యక్రమం లో 3.53 కోట్ల మంది పాల్గొనడంతో గిన్నిస్ రికార్డును సాధించినట్లు కేంద్ర విద్యా శాఖ వెల్లడించింది.
- 2024 లో 24.1కోట్ల మంది విమానాలలో గమ్యస్థానాలకు చేరడంతో ప్రపంచంలోనే అయిదో అతిపెద్ద విమానయాన విపణి గా భారత్ అవతరించింది.
- ఎన్నికలకు ముందు బీహార్ లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ ఐ ఆర్) పై నిన్న ప్రతిపక్షాలు లోక్ సభ లో నిరసనలు చేపట్టాయి.

**రాష్ట్ర వార్తలు:**

- రాష్ట్ర రాజధాని అమరావతిలో నది అభిముఖ ప్రాంత అభివృద్ధిలో భాగంగా 250 ఎకరాలలో కల్చర్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఆగస్టు 15 నుంచి ఉచిత ప్రయాణం ప్రారంభించనున్నట్లు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలియజేశారు.
- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా తుహిన్ కుమార్ తో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ నిన్న ప్రమాణ స్వీకారం చేయించారు.
- స్థానికత విషయంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో ఇంజనీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపును సాంకేతిక విద్యాశాఖ వాయిదా వేసింది.
- రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు ప్రతిభాపాయింట్లను నిన్న పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది.
- విద్యా హక్కు చట్టం కింద విద్యార్థుల ఆవాసాలకు 3- 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలలో ఉచిత ప్రవేశాలు కల్పించేందుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఉత్తర్వులు జారీ చేసింది.
- తెలుగు భాషకు మండలి వెంకట కృష్ణారావు చేసిన సేవకు గుర్తుగా రాష్ట్ర అధికార భాషా సంఘానికి ఆయన పేరుపెడుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.
- రాష్ట్రంలో 42 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏపీపీ పోస్టుల భర్తీకి పోలీసు నియామక మండలి నేను నోటిఫికేషన్ జారీ చేసింది.

**క్రీడా వార్తలు:**

- భారత క్రికెట్ జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో భాగంగా ఓవల్ లో నిన్న ముగిసిన చివరి టెస్టు లో భారత జట్టు 6 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్ ను 2-2 తో సమం చేసింది.భారత బౌలర్ మహమ్మద్ సిరాజ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు, భారత బ్యాట్స్మెన్ శుభ్ మన్ గిల్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు గెలుచుకున్నారు.
- ఆస్ట్రేలియాలో పర్యటించనున్న హర్మన్ ప్రీత్ సింగ్ సారథ్యంలో 24 మందితో కూడిన భారత పురుషుల హాకీ జట్టును నిన్న హాకీ ఇండియా (హెచ్ ఐ) ప్రకటించింది.
- ఆర్చరీ క్రీడలో ఫ్రాంచైజీ తరహా లీగ్ ను నిర్వహించనున్నట్లు భారత ఆర్చరీ సంఘం (ఏ ఏ ఐ)ప్రకటించింది.
- వెస్టిండీస్ తో మూడు మ్యాచ్ ల టి20 సిరీస్ లో భాగంగా నిన్న అమెరికాలోని లాడర్ హిల్ లో జరిగిన చివరి మ్యాచ్ లో పాకిస్తాన్ 13 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్ ను 2- 1 తో గెలుచుకుంది.

Today's News (06.08.2025)

---

***Today's Significance:***
Hiroshima Day
World Wide Web became publicly accessible on August 6, 1991
Birth anniversary (1881) of scientist Alexander Fleming, discoverer of penicillin
Death anniversary (1948) of Surendranath Banerjee, Indian national movement leader and the first Indian to join the civil services

***International News*:**
- U.S. President Donald Trump warned that heavy tariffs will be imposed within 24 hours on India for purchasing oil from Russia.
- The "Gifford" wildfire, which started on August 1 in Central California, has spread over 65,000 acres.
- The Brazilian Supreme Court sentenced former President Jair Bolsonaro to house arrest for attempting a coup.
- Russia announced that it will no longer voluntarily comply with the Intermediate-Range Nuclear Forces (INF) agreement, which limits deployment of medium-range nuclear-capable missiles.
- During the official visit of Philippines President Ferdinand R. Marcos Jr. to India, a total of 9 agreements were signed, including a strategic cooperation agreement, in discussions with Indian Prime Minister Narendra Modi.

***National News:***
- In Uttarakhand, a cloudburst in the Khair Ganga river basin led to a massive flood that submerged Dharali village, resulting in 4 deaths and 12 people trapped under debris.
- Satya Pal Malik, former Governor of Jammu & Kashmir and other states, passed away yesterday due to ill health.
- The Defense Ministry approved the purchase of weapons worth ₹67,000 crores to strengthen the Indian armed forces.
- Amit Shah has set a record as the longest-serving Union Home Minister, having served 6 years and 68 days.
- The Supreme Court ruled that educational institutions should not be exempted from the Environmental Impact Assessment (EIA) 2006 Act.
- The Indian Embassy in the United States issued a critical warning to Indians overstaying beyond the allowed visa period.
- The Supreme Court stated that there is an urgent need to establish special courts for speedy trials of complex financial and legal crime cases.

***State (Andhra Pradesh) News:***
- CM Chandrababu Naidu decided to establish a Thrift Fund of ₹5 crores for the state government to bear GST on handloom textiles.
- In the P-4 poverty eradication program, guideline selection is purely voluntary, clarified CM Chandrababu Naidu.
- Due to a surface circulation over the Southwest Bay of Bengal, heavy rains are expected in some regions of the state over the next four days, according to the Amaravati Meteorological Center.
- Minister for Civil Supplies Nandendla Manohar stated that efforts are underway to make tribal products available to consumers through ration depots.
- The School Education Department has released guidelines for implementation of the Foundational Mindset Development Programme (EMDP) in school complexes and high schools starting this academic year.
- The Ministerial Subcommittee has recommended placing proposals to repeal the NALA (Land Use Change) Bill in the Cabinet meeting scheduled today.

***Sports News:***
- The Chennai Grandmaster Chess Tournament will begin today in a Classical Round-Robin Format consisting of 9 rounds.
- In the ongoing Asian U19 and U22 Boxing Championship in Bangkok, Indian boxers have secured victories ensuring 7 medals.
- In the online Women's Speed Chess Championship, Indian Grandmaster Vaishali was eliminated in the first round.
- In the Asia Cup Men's Basketball Tournament in Jeddah, Saudi Arabia, the Indian team lost to Jordan in the opening match.
- In the U-17 Wrestling Championship held in Athens, Indian wrestler Sitender won a gold medal in the freestyle 60 kg category.

# <u>నేటి వార్తలు(06.08.2025)</u>

<u>నేటి ప్రత్యేకత:</u>
హిరోషిమా డే
వరల్డ్ వైడ్ వెబ్ ఆగస్టు 6, 1991 న ప్రజలకు అందుబాటులోకి వచ్చింది
పెన్సిలిన్ ను కనుగొన్న శాస్త్రవేత్త అలెగ్జాండర్ ఫ్లెమింగ్ జయంతి(1881)
భారత జాతీయోద్యమ నాయకుడు సివిల్ సర్వీస్ లో చేరిన తొలి భారతీయుడు సురేంద్రనాథ్ బెనర్జీ వర్ధంతి(1948)

<u>అంతర్జాతీయ వార్తలు:</u>

- రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారతదేశంపై 24 గంటల లోగా భారీగా సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు.
- అమెరికాలోని సెంట్రల్ కాలిఫోర్నియాలో ఈనెల 1వ తేదీన ప్రారంభమైన " గిఫోర్డ్" కార్చిచ్చు 65 వేల ఎకరాలకు పైగా విస్తరించింది.
- దేశంలో తిరుగుబాటు కోసం ప్రయత్నించిన బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో కు బ్రెజిల్ సుప్రీంకోర్టు గృహనిర్బంధ శిక్షను విధించింది.
- అణ్వస్త్రాల ప్రయోగానికి అనువైన మధ్యస్థాయి క్షిపణులను మోహరించకుండా స్వచ్ఛందంగా పాటించిన సమ్యమనాన్ని ఇకపై పాటించబోనని రష్యా ప్రకటించింది.
- భారతదేశంలో పర్యటిస్తున్న ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్ మార్కోస్ జూనియర్ తో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిన్న జరిపిన చర్చలలో వ్యూహాత్మక సహకార ఒడంబడిక తో సహా మొత్తం 9 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.

<u>జాతీయ వార్తలు:</u>

- ఉత్తరాఖండ్ లోని ఖీర్ గంగా నదీ పరివాహక ప్రాంతంలో మేఘ విస్ఫోటనం వలన వచ్చిన భారీ వరదలో ధరాలీ గ్రామం వరదలో మునిగిపోగా నలుగురు మరణించారు, 12 మంది శిథిలాల కింద చిక్కుకున్నారు.
- జమ్మూ కాశ్మీర్ సహాపలు రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన సత్యపాల్ మాలిక్ అనారోగ్యంతో నిన్న మృతి చెందారు.
- భారత సైనిక దళాలను బలోపేతం చేయడానికి రూ 67 వేల కోట్ల విలువైన ఆయుధాలు కొనుగోలుకు రక్షణ శాఖ నిర్ణయించింది.
- అత్యధిక కాలం ( 6 సంవత్సరాల 68 రోజులు) పాటు కేంద్ర హోం మంత్రిగా పనిచేసిన వ్యక్తిగా అమిత్ షా రికార్డు సృష్టించారు.
- విద్యాసంస్థల కైనా పర్యావరణ ప్రభావం మదింపు (ఈఐఏ)- 2006 చట్టం నుంచి మినహాయింపు ఇవ్వరాదని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది.
- నిర్దేశిత గడువు దాటి అమెరికాలో ఉంటున్న వారిని ఉద్దేశించి భారత దేశంలోని అమెరికా రాయబార కార్యాలయం కీలక హెచ్చరికలు జారీ చేసింది
- న్యాయపరమైన అంశాలతో పాటు సంక్లిష్ట ఆర్థిక నేరాల తో ముడిపడిన కేసులు సత్వర విచారణకు ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు తెలియజేసింది

<u>రాష్ట్ర వార్తలు:</u>

- చేనేత వస్త్రాలపై విధించే జి.ఎస్.టి. ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించడానికి రూ .5 కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారు.
- పేదరిక నిర్మూలన కోసం చేపట్టిన పి - 4 కార్యక్రమంలో మార్గదర్శుల ఎంపిక స్వచ్ఛందమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.
- నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనము కారణంగా రాబోయే నాలుగు రోజులలో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణం కేంద్రం తెలిపింది.
- గిరిజన ఉత్పత్తులను రేషన్ డిపోల ద్వారా వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియజేశారు.
- రాష్ట్రంలోని స్కూల్ కాంప్లెక్స్ ఉన్నత పాఠశాలలలో ఈ విద్యా సంవత్సరం నుంచి వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి (ఈఎండీపీ) కార్యక్రమాన్ని అమలు చేసేందుకు పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది.
- భూ వినియోగ మార్పిడి (నాలా) బిల్లు రద్దు సిఫార్సులను నేడు జరిగే క్యాబినెట్ సమావేశంలో ప్రవేశపెట్టాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది.

<u>క్రీడా వార్తలు:</u>

- క్లాసికల్ రౌండ్ రాబిన్ ఫార్మేట్ లో 9 రౌండ్ల పాటు జరిగే చెన్నై గ్రాండ్ మాస్టర్ చెస్ టోర్నమెంట్ నేడు ప్రారంభం కానుంది.
- బ్యాంకాక్ లో జరుగుతున్న ఆసియా అండర్ 19 అండర్ 22 బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో భారత బాక్సర్లు ఏడు పతకాలు ఖాయం అయ్యేలా విజయాలు సాధించారు.
- ఆన్లైన్ మాధ్యమంలో జరుగుతున్న మహిళల స్పీడ్ చెస్ చాంపియన్షిప్ లో భారత గ్రాండ్ మాస్టర్ వైశాలి తొలి రౌండులో నిష్క్రమించింది.
- సౌదీ అరేబియాలోని జెడ్డా లో జరుగుతున్న ఆసియా కప్ పురుషుల బాస్కెట్బాల్ టోర్నమెంట్ తొలి మ్యాచ్ లో భారత జట్టు జోర్డాన్ జట్టు చేతిలో పరాజయం పాలయింది.
- ఏథెన్స్ లో ముగిసిన అండర్- 17 రెజ్లింగ్ ఛాంపియన్షిప్ లో ఫ్రీ స్టైల్ 60 కేజీల విభాగంలో భారత రెజ్లర్ సితేందర్ స్వర్ణ పతకం సాధించాడు.

## Today's News (07.08.2025)

---

***Today's Significance***:

- National Handloom Day
- National Lighthouse Day
- Ivory Coast Independence Day
- Death Anniversary of Rabindranath Tagore (1941) – Indian poet, philosopher, and Asia's first Nobel Laureate in Literature
- Birth Anniversary of M. S. Swaminathan (1925) – Renowned geneticist, father of the Green Revolution in India, Bharat Ratna awardee

***International News***:

- U.S. President Donald Trump has announced an additional 25% tariff on top of the existing 25% tariffs imposed earlier on Indian oil imports from Russia, effective from August 27.
- A wildfire in southern France has spread across nearly 13,000 hectares, authorities reported.
- In Foshan city of Guangdong Province, China, the Ganya virus is spreading, with over 7,000 cases reported as of yesterday.
- The Defence and Environment Ministers of Ghana died in a helicopter crash while traveling from the capital Accra to the mining town of Obuasi.
- At least 38 Palestinians have died in firing incidents during food distribution chaos in the Gaza Strip, according to the United Nations.

***National News:***

- In Uttarakhand, two dead bodies were recovered after Darhali village was swept away by floods; search operations continue in adverse weather conditions.
- The Supreme Court has overturned an interim order from the Madras High Court, which had previously prohibited the use of political leader images and names on welfare schemes.
- The Supreme Court has directed the Election Commission to provide details by August 9 regarding the 6.5 million voters removed from Bihar's draft electoral rolls.
- Prime Minister Narendra Modi will travel to Japan on August 29, followed by attending the Shanghai Cooperation Organisation (SCO) Summit in Tianjin, China, starting August 31.
- The Supreme Court has suggested that state governments conduct surveys to identify the number of orphaned children without access to education under the Right to Education.
- The Supreme Court has ordered the Maharashtra Government to immediately distribute e-rickshaws to all hand-pulled rickshaw workers across the state.
- In its recent monetary policy review, the Reserve Bank of India has kept key policy rates unchanged.

***State News (Andhra Pradesh):***

- The State Cabinet has decided to launch the free travel scheme "Sthree Shakti" for women in RTC buses from August 15 and to implement three welfare schemes for handloom workers starting today.
- The APPSC has announced that departmental exams for village surveyors will be conducted offline on August 24 in Tirupati, Visakhapatnam, and Guntur.
- The 11th National Handloom Day celebrations are being held today in Mangalagiri, Guntur district, where Chief Minister Chandrababu Naidu will attend as the chief guest.
- The state government has handed over the responsibility of managing mess services in IIIT campuses under RGUKT to the Akshaya Patra Foundation.
- The School Education Department released the Formative-1 examination schedule and syllabus yesterday for exams to be conducted from August 11 to 14.
- Due to upper air circulations around Rayalaseema, North Tamil Nadu coast, and Karnataka border areas, heavy rainfall is expected in parts of the state, according to the Amaravati Meteorological Centre.

***Sports News:***

- Mohammed Siraj, India's fast bowler, has secured 15th place in the ICC Test Bowling Rankings, being the highest wicket-taker in the Test series against England.
- Four Indian boxers have entered the finals of the Asian Under-22 Boxing Championship being held in Bangkok.
- Indian surfers have progressed to Round 3 in the Asian Surfing Championship being held in Chennai.
- The ICC has nominated Indian cricket captain Shubman Gill for the Player of the Month award.

## నేటి వార్తలు(07.08.2025)

నేటి ప్రత్యేకత:
జాతీయ చేనేత దినోత్సవం
జాతీయ లైట్ హౌస్ దినోత్సవం
ఐవరీ కోస్ట్ స్వాతంత్ర్య దినోత్సవం
భారతీయ కవి, తత్వవేత్త, ఆసియాలో తొలి నోబెల్ సాహిత్య బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి(1941)
ప్రముఖ జన్యు శాస్త్రవేత్త, భారత దేశంలో హరిత విప్లవ పితామహుడు, భారతరత్న ఎం ఎస్ స్వామినాథన్ జయంతి(1925)

అంతర్జాతీయ వార్తలు:

- రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారతదేశంపై గతంలో విధించిన 25% సుంకాలకు అదనంగా ఈనెల 27 నుంచి 25% అదనపు సుంకాలను విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.
- దక్షిణ ఫ్రాన్స్ లో ప్రారంభమైన కార్చిచ్చు దాదాపు 13 వేల హెక్టార్ల ప్రాంతంలో విస్తరించిందని అధికారులు తెలియజేశారు.
- చైనా లోని గ్యాంగ్ డాంగ్ ప్రావిన్స్ లో ఫోషన్ నగరంలో గన్యా వైరస్ వ్యాప్తి చెందుతుండగా నిన్నటి వరకు 7వేల కేసుల నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.
- ఘనా దేశ రక్షణ మంత్రి , పర్యావరణ మంత్రి నిన్న రాజధాని అక్రా నుంచి గనులకు ప్రసిద్ధి పొందిన ఒబువాసి పట్టణానికి ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కూలిపోయిన సంఘటనలో మరణించారు.
- గాజా ప్రాంతంలో ఆహారం కోసం ఎగబడిన జన సమూహాలపై జరిగిన కాల్పులలో కనీసం 38 మంది పాలస్తీనియన్లు మరణించారని ఐక్యరాజ్యసమితి తెలియజేసింది.

జాతీయ వార్తలు:

- ఉత్తరాఖండ్ లో భారీ వర్షాల కారణంగా ధరాలీ గ్రామం వరదలో గల్లంతైన వారిలో రెండు మృతదేహాలు లభించగా ప్రతికూల వాతావరణంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.
- సంక్షేమ పథకాలకు ముఖ్యమంత్రుల, పార్టీ అగ్రనాయకుల పేర్లు చిత్రాలు వినియోగించరాదని ఇటీవల మద్రాస్ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టు రద్దు చేసింది.
- బీహార్ లో ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఈ నెల 9వ తేదీలోగా అందజేయాలని ఎన్నికల సంఘం (ఈసీ) ని సుప్రీంకోర్టు ఆదేశించింది.
- ఈనెల 29న జపాన్ కు బయలుదేరి వెళ్లనున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తదుపరి చైనాలోని టియాంజిన్ లో ఈనెల 31 నుంచి ప్రారంభమయ్యే షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు హాజరుకానున్నారు.
- విద్యా హక్కు పొందలేని అనాధ చిన్నారులు ఎంత మంది ఉన్నారో తెలుసుకునేందుకు సర్వే నిర్వహించాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు సూచించింది.
- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తోపుడు రిక్షా కార్మికులకు వెంటనే ఈ- రిక్షాలను ఇవ్వాలని సుప్రీంకోర్టు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.
- నిన్న ప్రకటించిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరపతి విధాన సమీక్షలో కీలక రేట్లను యధాతధంగా కొనసాగించింది.

రాష్ట్ర వార్తలు:

- రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం "స్త్రీ శక్తి" ని ఈ నెల 15వ తేదీన ప్రారంభించడానికి, చేనేత కార్మికులకు మేలు చేసేలా మూడు పథకాలను నేటి నుంచి అమలు చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.
- గ్రామ సర్వేయర్లకు శాఖాపరమైన పరీక్షలను ఆఫ్లైన్ విధానం ద్వారా ఈనెల 24వ తేదీన తిరుపతి, విశాఖపట్నం, గుంటూరు నగరాలలో నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ తెలియజేసింది.
- గుంటూరు జిల్లా మంగళగిరి వేదికగా నేడు నిర్వహించనున్న 11వ జాతీయ చేనేత దినోత్సవం లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు.
- రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్ జి యు కె టి) ఆధ్వర్యంలోని ట్రిపుల్ ఐటీలలో మెస్ ల నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం అక్షయపాత్ర సంస్థకు అప్పగించింది.
- ఈనెల 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్న ఫార్మేటివ్ - 1 పరీక్షల షెడ్యూల్ మరియు సిలబస్ వివరాలను నిన్న పాఠశాల విద్యా శాఖ విడుదల చేసింది.
- రాయలసీమ, ఉత్తర తమిళనాడు తీరం, కర్ణాటక పరిసర ప్రాంతాలలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణం కేంద్రం తెలిపింది.

క్రీడా వార్తలు:

- ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ లో అత్యధిక వికట్లు సాధించిన భారత పేస్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ నిన్న ప్రకటించిన ఐసీసీ టెస్ట్ బౌలింగ్ జాబితాలో 15వ ర్యాంకును సాధించాడు.
- బ్యాంకాక్ లో జరుగుతున్న ఆసియా అండర్- 22 బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో నలుగుతూ భారత బాక్సర్లు ఫైనల్స్ లో ప్రవేశించారు.
- చెన్నైలో జరుగుతున్న ఆసియా సర్ఫింగ్ ఛాంపియన్షిప్ లో భారత ఆటగాళ్లు మూడో రౌండ్లో ప్రవేశించారు.
- భారత క్రికెట్ కెప్టెన్ శుభ్ మన్ గిల్ పేరును ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు కోసం సిఫార్సు చేసినట్లు ఐసీసీ తెలియజేసింది.

**Today's News (11.08.2025)**

---

***Today's Significance:***

- Chad Independence Day
- Death Anniversary of Khudiram Bose (1908), Indian freedom fighter and one of the youngest martyrs to be executed for the country's independence.

***International News:***

- The United Nations Security Council, which met yesterday, opposed Israel's decision to seize control of Gaza City.
- A 6.1 magnitude earthquake struck Türkiye's Balıkesir Province on Sunday evening, causing the collapse of 12 buildings in Sındırgı town, according to officials.
- Pakistan's Army Chief Asim Munir visited the United States and met with top political and military leaders as well as members of the Pakistani diaspora.
- Scientists have identified that the meteorite which fell in Georgia, USA, on June 26 is 20 million years older than the Earth.
- In Ecuador, South America, a shooting incident in a nightclub on Sunday claimed eight lives and left three others critically injured.
- In Iran, inhalation of chlorine gas leaked at a water purification plant located between the holy Shia cities of Najaf and Karbala left 600 people ill.

***National News:***

- The Election Commission (EC) informed the Supreme Court that no voter's name will be removed from Bihar's draft voter list without prior notice.
- Prime Minister Narendra Modi, during his visit to Bengaluru yesterday, laid the foundation stone for Phase 3 of the Metro project costing ₹15,610 crore and inaugurated the Metro Yellow Line service built at a cost of ₹7,160 crore.
- Under "Operation Sindhoor," Air Chief Marshal A.P. Singh announced that India had downed Pakistan's largest strategic aircraft, calling it a significant achievement.
- ISRO Chairman V. Narayanan stated that a 6,500 kg American-made communication satellite will be launched by ISRO in the coming months.
- In Uttarkashi, where floods occurred due to a cloudburst, a 90-foot Bailey bridge on the Gangotri National Highway has been constructed on a war footing.
- The Central Board of Secondary Education (CBSE) has approved the introduction of open book examinations for Class 9 students starting from the next academic year.

***State News:***

- The Deputy Chief Minister held a review meeting with the Panchayati Raj and Rural Development Department officials on the progress of the new road projects undertaken under the name "Adavithalli Baata" in 652 tribal villages of the state.
- The Amaravati Meteorological Centre has forecast the possibility of low-pressure formations over the Bay of Bengal, which could bring heavy rains to several areas of the state over the next six days.
- The state government has appointed three-member committees, consisting of a chairperson and two members, for 847 Primary Agricultural Cooperative Credit Societies in the state.
- On the occasion of the centenary celebrations of the late former minister and Gandhian Mandali Venkatakrishnarao, the "Mandali Venkatakrishnarao Cultural Awards Ceremony – 2025" will be held in Hyderabad on the 13th of this month.
- The Indian Navy is preparing to launch the newly built warships Udaygiri (F35) and Himagiri (F34) into the sea in Visakhapatnam on the 26th of this month.

***Sports News***:

- At the Asian Under-19 Boxing Championship in Bangkok, Nisha and Muskan won gold medals in the women's category, while Rahul Kundu secured gold in the men's category.
- In the India Surfing Championships being held in Chennai, Ramesh Budiyal won a bronze medal in the men's open category.
- In the Chennai Grandmaster Chess Tournament, Indian Grandmaster Arjun Erigaisi lost in the first round.
- Former Indian wicketkeeper Syed Kirmani launched his autobiography "Stumped" yesterday in Hyderabad in the presence of cricketing personalities.
- In the first match of the three-match T20 series against South Africa, Australia won by 17 runs in Darwin yesterday.
- In the final match of the three-match T20 series against Australia A, India lost by 4 runs in Mackay, thus losing the series 0–3.

## <u>నేటి వార్తలు(11.08.2025)</u>

---

<u>*నేటి ప్రత్యేకత:*</u>

చాద్ స్వాతంత్ర్య దినోత్సవం

భారత స్వాతంత్ర్య సమరయోధుడు, అత్యంత పిన్న వయస్సులో దేశంకోసం పోరాడి ఉరితీయబడిన ఖుదీరాం బోస్ వర్ధంతి(1908)

<u>*అంతర్జాతీయ వార్తలు:*</u>

- గాజా సిటీని స్వాధీనం చేసుకోవాలన్న ఇజ్రాయెల్ నిర్ణయాన్ని నిన్న సమావేశమైన ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వ్యతిరేకించింది.
- తుర్కియే లోని బలికెసిర్ ప్రావిన్స్ లో ఆదివారం సాయంత్రం 6.1 తీవ్రతతో భూకంపం సంభవించగా సిందిర్గి పట్టణంలో 12 భవనాలు కూలినట్లు అధికారులు తెలిపారు.
- పాకిస్తాన్ సైన్యాధిపతి అసిం మునీర్ అమెరికాలో పర్యటించి అక్కడి రాజకీయ, సైనిక ఉన్నతాధికారులతోపాటు ప్రవాస పాకిస్తానీలతో భేటీ అయ్యారు.
- జూన్ 26 వ తేదీన అమెరికాలోని జార్జియాలో పడిన ఉల్క భూమికంటే 2 కోట్ల సంవత్సరాల పురాతనమైనది అని శాస్త్రవేత్తలు గుర్తించారు.
- దక్షిణ అమెరికా దేశం ఈక్వెడార్ లోని ఓ నైట్ క్లబ్ లో ఆదివారం చోటు చేసుకున్న కాల్పుల సంఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోగా ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.
- ఇరాన్ లోని షియా ల పవిత్ర స్థలాలైన నజాఫ్ - కర్బాలా ల మధ్య నీటిశుద్ధి ప్లాంట్ వద్ద లీకైన క్లోరిన్ వాయువు పీల్చి 600 మంది అస్వస్థత కు గురయ్యారు.

<u>జాతీయ వార్తలు</u>*:*

- ముందస్తున్న నోటీసు జారీ చేయకుండా బీహార్ ముసాయిదా ఓటర్ జాబితా నుంచి ఏ ఓటర్ పేరును తొలగించబోమని ఎన్నికల సంఘం (ఈసీ) సుప్రీంకోర్టుకు తెలిపింది.
- నిన్న బెంగళూరులో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రూ. 15,610 కోట్లతో నిర్మించిన మెట్రో మూడో దశ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, రూ.7,160 కోట్లతో అందుబాటులోకి తీసుకొచ్చిన మెట్రో ఎల్లో లైన్ సర్వీస్ ను ప్రారంభించారు.
- ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పాకిస్తాన్ కు చెందిన అతి పెద్ద వ్యూహాత్మక విమానాన్ని కూల్చి వేశామని, ఇది కీలక విజయమని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ వెల్లడించారు.
- అమెరికాలో తయారైన 6,500 కిలోల కమ్యూనికేషన్ శాటిలైట్ ను మరికొన్ని నెలలలో ఇస్రో ద్వారా ప్రయోగించనున్నట్లు ఇస్రో చైర్మన్ వి నారాయణన్ తెలియజేశారు.
- మేఘ విస్పోటనం తో వరదలు సంభవించిన ఉత్తర కాశీలో గంగోత్రి జాతీయ రహదారిపై 90 అడుగుల బెయిలీ వంతెనను యుద్ధ ప్రాతిపదికన నిర్మించారు.
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఓపెన్ బుక్ విధానంలో పరీక్షలు నిర్వహించడానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) ఆమోదం తెలిపింది.

<u>రాష్ట్ర వార్తలు</u>*:*

- రాష్ట్రంలోని 652 గిరిజన గ్రామాలలో "అడవితల్లి బాట" పేరుతో చేపట్టిన కొత్త రహదారుల పనుల పురోగతిపై పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.
- బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడే అవకాశం ఉండడంతో రాబోయే ఆరు రోజులలో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణం కేంద్రం అంచనా వేసింది.
- రాష్ట్రంలోని 847 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు చైర్పర్సన్ ఇద్దరు సభ్యులతో కూడిన త్రిసభ్య కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.
- దివంగత మాజీ మంత్రి, గాంధేయవాది మండలి వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకలను పురస్కరించుకొని "మండలి వెంకటకృష్ణారావు సంస్కృతి పురస్కారాల ప్రదానోత్సవం - 2025" ను ఈనెల 13న హైదరాబాద్ లో నిర్వహించనున్నారు.
- నూతనంగా తయారుచేసిన యుద్ధనౌకలు ఉదయగిరి (ఎఫ్ 35), హిమగిరి (ఎఫ్ 34) లను ఈనెల 26న విశాఖపట్నంలో జలప్రవేశం చేయించేందుకు భారత నౌకాదళం సన్నాహాలు చేస్తోంది.

<u>*క్రీడా వార్తలు:*</u>

- బ్యాంకాక్ లో జరుగుతున్న ఆసియా అండర్- 19 బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో మహిళల విభాగంలో నిషా, ముస్కాన్ లు, పురుషుల విభాగంలో రాహుల్ కుందూ స్వర్ణ పతకాలు సాధించారు.
- చెన్నైలో జరుగుతున్న ఇండియా సర్ఫింగ్ ఛాంపియన్షిప్స్ పురుషుల ఓపెన్ విభాగంలో రమేష్ బుదియాల్ కాంస్య పతకం సాధించాడు
- చెన్నై గ్రాండ్ మాస్టర్ చెస్ టోర్నమెంట్ లో భారత గ్రాండ్ మాస్టర్ అర్జున్ ఇరిగేసి తొలి రౌండ్ లో ఓటమి పాలయ్యాడు.
- భారత జట్టు మాజీ వికెట్ కీపర్ సయ్యద్ కిర్మాణి ఆత్మకథ "స్టంప్డ్ " ను నిన్న హైదరాబాద్ లో క్రికెట్ ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించారు.
- దక్షిణాఫ్రికా తో మూడు మ్యాచ్ల టి20 సిరీస్ లో భాగంగా నిన్న డార్విన్ లో జరిగిన తొలి మ్యాచ్ లో ఆస్ట్రేలియా 17 పరుగులు తేడాతో విజయం సాధించింది.
- ఆస్ట్రేలియా - ఎ తో మూడు మ్యాచ్ ల టి20 సిరీస్ లో భాగంగా నిన్న మెక్ కే లో జరిగిన చివరి లో భారత్ 4 పరుగుల తేడాతో ఓటమి పాలై సిరీస్ ను 0- 3 తో కోల్పోయింది.

**Today's News (12.08.2025)**

---

***Today's Significance***:

- International Youth Day
- World Elephant Day
- National Library Day
- Birth anniversary of India's eminent physicist and the father of the Indian Space Program, Vikram Sarabhai (1919)

***International News***:

- The United Kingdom has included India in its "Deport Now, Appeal Later" policy, which sends foreign nationals convicted and punished for crimes in the UK back to their home countries before hearing their appeals.
- U.S. President Donald Trump announced that he will take over the policing of Washington D.C., and as part of this move, National Guard forces are being deployed in the city.
- China, which has become a global leader in robotics research and manufacturing, has set up the world's largest robot mall.
- Following in the footsteps of France, Britain, and Canada, Australia has decided to officially recognize Palestine as a country, according to Prime Minister Anthony Albanese.
- Seven journalists from Al Jazeera were killed in an attack carried out by the Israeli Defense Forces (IDF) on Sunday, allegedly targeting journalists.
- Colombian Senator and presidential candidate Miguel Uribe Turbay has died after being shot during an election campaign event, according to international media reports.

***National News***:

- In Bihar, a protest rally organized yesterday by the opposition INDIA bloc against the Special Integrated Revision (SIR) of the electoral rolls and alleged voter fraud turned highly tense.
- The India Meteorological Department has announced that a low-pressure area is likely to form in the Bay of Bengal on Wednesday. As a result, widespread rainfall is expected across various parts of the country from Tuesday until the 20th of this month.
- India's Ministry of External Affairs strongly condemned nuclear attack threats made by Pakistan's Army Chief Asim Munir, affirming that the country will not hesitate to take any action necessary for national security.
- The Lok Sabha yesterday passed the "Income Tax No. 2 Bill, 2025" and the "Tax Laws Amendment Bill," replacing the 1961 Income Tax Act.
- In Pune district, Maharashtra, 10 women died on the spot and over 30 others were injured when a vehicle traveling through hilly terrain near Khed village lost control and fell into a gorge.
- IIT Madras (IIT-M) has launched free training programs for college teachers of Physics, Chemistry, Mathematics, and Biotechnology.
- The Supreme Court announced that it will hold final hearings on November 19 and 20 on petitions seeking to declare the practice of granting unilateral divorces outside courts, including "Talaq-e-Hasan," as unconstitutional.

***State News:***

- The results of the state government's Mega DSC recruitment were released yesterday by convener Venkatakrishna Reddy through a normalization process.
- The Cabinet sub-committee formed by the government to discuss changes in the names and boundaries of districts, mandals, and villages, comprising seven ministers, will hold its first meeting at the Secretariat tomorrow.
- The state government has issued orders providing free travel for women under the "Stree Shakti Scheme" in five types of RTC buses.
- Cinematography Minister Kandula Durgesh announced that the Nandi Awards will be presented in the film industry starting this year.
- The Chief Minister directed officials to set up a Logistics Corporation to handle cargo transportation through ports, airports, roads, railways, and inland waterways.
- To forecast rainfall in advance, the Chief Minister yesterday launched "Aware 2.0," a version developed by the Aware division of the Real Time Governance Society (RTGS).

***Sports News:***

- At the Boxing Championship in Bangkok, Ritika won a gold medal in the Women's +80 kg category, while Yatri Patel won silver in the 57 kg category and Priya won silver in the 60 kg category.
- In the National Ranking Table Tennis Tournament in Vadodara, Telangana's S.F.R. Snehit won a bronze medal in the men's singles event.
- Gagandeep Singh, who won a gold medal in discus throw at the National Games, has been banned for three years by the National Anti-Doping Agency (NADA) for doping violations.
- ICC Chairman Jay Shah unveiled the ICC Women's ODI World Cup Trophy in Mumbai yesterday.
- In the second ODI match of the three-match series against Pakistan, held yesterday in Tarouba, the West Indies won by 5 wickets, leveling the series 1–1.

# నేటి వార్తలు(12.08.2025)

---

నేటి ప్రత్యేకత:
అంతర్జాతీయ యువ దినోత్సవం
ప్రపంచ ఏనుగుల దినోత్సవం
జాతీయ గ్రంథాలయ దినోత్సవం
భారతదేశపు ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త, భారత అంతరిక్ష కార్యక్రమ పితామహుడు విక్రమ్ సారాభాయ్ జయంతి(1919)

అంతర్జాతీయ వార్తలు:

- తమ దేశంలో నేరం చేసి శిక్ష పడ్డ విదేశీయులను స్వదేశానికి దీప పంపేందుకు బ్రిటన్ అనుసరిస్తున్న " డిపోర్ట్ నౌ అప్పీల్ లేటర్ " విధానంలోకి భారతదేశాన్ని కూడా చేర్చింది.
- అమెరికా రాజధాని వాషింగ్టన్ డిసి నగరంలోని పోలీస్ విభాగాన్ని ఇకపై తానే చేపడతానని ఇందులో భాగంగా నగరంలో నేషనల్ గార్డ్ బలగాలను మోహరిస్తున్నానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.
- రోబోల పరిశోధనా తయారీలో గ్లోబల్ లీడర్ గా మారిన చైనాలో ప్రపంచంలోనే తొలి అతి పెద్ద రోబో మాల్ ఏర్పాటయింది.
- ఫ్రాన్స్, బ్రిటన్, కెనడా బాటలో ఆస్ట్రేలియా కూడా పాలస్తీనాను దేశంగా గుర్తించాలని నిర్ణయించినట్లు ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ ఆల్బనీస్ ప్రకటించారు.
- ఆల్ జజీరా జర్నలిస్టులు లక్ష్యంగా ఆదివారం నాడు ఇజ్రాయిల్ సైన్యం ( ఐ డి ఎఫ్) నిర్వహించిన దాడిలో ఏడుగురు జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారు.
- ప్రచార కార్యక్రమంలో పాల్గొంటుండగా కాల్పులకు గురైన కొలంబియా సెనేటర్ అధ్యక్ష అభ్యర్థి మిగ్యుల్ ఉరిబ్ టర్బే మరణించినట్టు అంతర్జాతీయ మీడియా తెలియజేసింది.

జాతీయ వార్తలు:

- బీహార్ లో ఓట్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్), ఓట్ల చోరీపై నిన్న ప్రతిపక్ష ఇండియా కూటమి చేపట్టిన నిరసన ర్యాలీ తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.
- బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని దీని ప్రభావంతో మంగళవారం నుంచి ఈనెల 20 వరకు దేశం లోని వివిధ ప్రాంతాలలో విస్తారంగా వర్షాలు కురవచ్చని భారత వాతావరణ విభాగం తెలియజేసింది.
- పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడు అసీం మునీర్ చేసిన అణు దాడి హెచ్చరికలపై భారత విదేశీ వ్యవహారాల శాఖ తీవ్రంగా ఖండిస్తూ దేశ భద్రతకు ఎలాంటి చర్యల కైనా వెనుకాడమని స్పష్టం చేసింది
- 1961 ఆదాయపు పన్ను చట్టం స్థానంలో ప్రవేశపెట్టిన "ఇన్కమ్ టాక్స్ నంబర్ 2 బిల్లు 2025 " మరియు " పన్ను చట్టాల సవరణ బిల్లు " లను నిన్న లోక్ సభ ఆమోదించింది.
- మహారాష్ట్ర లోని పుణె జిల్లాలో ఖేడ్ గ్రామం సమీపంలోని కొండ ప్రాంతంలో ప్రయాణిస్తున్న ఓ వాహనం అదుపుతప్పి లోయలో పడిన సంఘటనలో 10 మంది మహిళలు అక్కడికక్కడే మరణించగా 30 మందికి పైగా గాయపడ్డారు.
- కళాశాలలో బోధించే ఫిజిక్స్, కెమిస్ట్రీ, గణితం, బయోటెక్నాలజీ అధ్యాపకులకు ఐఐటి మద్రాస్(ఐ ఐ టి ఎం) ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించింది.
- తలాక్ ఏ హాసన్ తో బాటు కోర్టుల వెలుపల ఏకపక్షంగా విడాకులు ఇచ్చే పద్ధతిని రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై నవంబరు 19,20 వ తేదీలలో తుది విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు ప్రకటించింది.

రాష్ట్ర వార్తలు:

- రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ ఫలితాలను నార్మలైజేషన్ విధానము ద్వారా నిన్న కన్వీనర్ వెంకటకృష్ణారెడ్డి విడుదల చేశారు.
- రాష్ట్రంలో జిల్లాలు, మండలాలు, గ్రామాల పేర్లు సరిహద్దుల మార్పులపై ప్రభుత్వం ఏడుగురు మంత్రులతో ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం రేపు సచివాలయంలో తొలి సమావేశం నిర్వహించనుంది.
- ఆర్టీసీ బస్సులలో స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఐదు రకాల బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఉత్తర్వులు జారీ చేసింది.
- రాష్ట్రంలో చలనచిత్ర రంగంలో ఈ ఏడాది నుంచి నంది అవార్డులు ఇవ్వనున్నట్లు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలియజేశారు.
- ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా సరుకు రవాణా నిర్వహణకు లాజిస్టిక్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.
- రాష్ట్రంలో వర్షపాతాన్ని ముందస్తుగా అంచనా వేసేందుకు రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ (ఆర్టిజిఎస్) లోని అవేర్ విభాగం రూపొందించిన అవేర్ 2.0 వర్షన్ను ముఖ్యమంత్రి నిన్న ఆవిష్కరించారు.

క్రీడా వార్తలు:

- బ్యాంకాక్ లో జరుగుతున్న బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో మహిళల ప్లస్ 80 విభాగంలో రితిక స్వర్ణ పతకం 57 కేజీల విభాగంలో యాత్రి పటేల్, 60 కిలోల విభాగంలో ప్రియ రజత పతకాలు సాధించారు.
- వడోదర లో జరుగుతున్న జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ లో తెలంగాణా కు చెందిన ఆటగాడు ఎస్ ఎఫ్ ఆర్ స్నేహిత్ పురుషుల సింగిల్స్ లో కాంస్య పతకం సాధించాడు.
- జాతీయ క్రీడలలో డిస్కస్ త్రో లో స్వర్ణ పతకం సాధించిన గగన్ దీప్ సింగ్ డోపింగ్ కు పాల్పడినందుకు గాను జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ(నాడా) చే 3 సంవత్సరాలు నిషేధానికి గురయ్యాడు.
- ఐ సీ సి మహిళల వన్డే ప్రపంచ కప్ ట్రోఫీని నిన్న ముంబైలో ఐసీసీ చైర్మన్ జై షా ఆవిష్కరించారు.
- పాకిస్తాన్ తో మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా నిన్న తరౌబా లో జరిగిన రెండవ వన్డే మ్యాచ్ లో వెస్టిండీస్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్ ను 1 - 1 తో సమం చేసింది.

## Today's News (13.08.2025)

---

***Today's Significance:***

- International Left-Handers Day
- World Organ Donation Day
- World Calligraphy Day
- Central African Republic Independence Day
- Death anniversary of Florence Nightingale (1910), founder of the modern nursing system, popularly known as "The Lady with the Lamp"

***International News:***

- U.S. President Donald Trump signed an executive order postponing the retaliatory tariffs imposed on China for 90 days.
- During the 12-day war between Israel and Iran, Iran announced that over 21,000 suspects had been arrested nationwide.
- Indian Prime Minister Narendra Modi spoke by phone yesterday with Uzbekistan President Shavkat Mirziyoyev, discussing various bilateral issues.
- U.S. Secretary of State Marco Rubio announced that the Baloch Liberation Army's (BLA) combat unit, Majeed Brigade—which has been fighting in Pakistan for several years—has been designated as a Foreign Terrorist Organization (FTO).

***National News:***

- Regarding the controversy over Bihar's Special Intensive Revision (SIR) of the voter list, the Supreme Court observed that the real issue is the loss of trust in the Election Commission's handling of the matter.
- The Prime Minister stated that India is making rapid progress in semiconductor production, following the Union Cabinet's approval yesterday of four semiconductor manufacturing units.
- The Lok Sabha Speaker, Om Birla, yesterday approved notices from various parties seeking the impeachment of Allahabad High Court Judge Justice Yashwant Varma.
- The Supreme Court directed all States and Union Territories to immediately release prisoners who have completed their prescribed sentences and are not required in any other cases.
- The Bombay High Court clarified that possessing an Aadhaar card, PAN card, and voter ID does not by itself establish Indian citizenship.
- The National Geophysical Research Institute (NGRI) has begun ground-penetrating radar surveys in areas such as Dharali village in Uttarkashi, Uttarakhand, which were affected by sudden floods.
- According to the Hurun report, the Mukesh Ambani family has topped the list of the country's most valuable family businesses, with a valuation of ₹28 lakh crore.

***State News (Andhra Pradesh):***

- The Union Cabinet decided yesterday to set up a semiconductor unit in Andhra Pradesh with an investment of ₹468 crore.
- The State Government issued orders yesterday appointing chairpersons to 30 different corporations.
- The State Government decided to raise the retirement age for ASHA workers from 60 to 62 years, and also grant them gratuity and maternity leave.
- Due to the influence of a surface circulation formed over the Bay of Bengal yesterday, a low-pressure area is likely to develop today. The Amaravati Meteorological Centre reported that heavy to very heavy rains are likely in several parts of the State over the next three days.
- The State Government approved the contractual appointment of 358 medical staff to provide services in Ayushman Health and Wellness Centres at State and district levels under the National AYUSH Mission (NAM).
- Based on 10th-class results by management-wise performance, the Directorate of Government Examinations announced that 10 schools have been selected across the State for Best School Awards.

***Sports News:***

- In the Saint Louis Rapid and Blitz Chess Tournament, part of the Grand Chess Tour, World Champion Dommaraju Gukesh won his 2nd and 3rd round matches.
- Indian cricket team captain Shubman Gill, who gave an outstanding performance in the Test series against England, was selected as the "ICC Player of the Month."
- Indian women's cricket all-rounder Deepti Sharma ranked second in the ICC Women's T20 Bowling Rankings.
- In the second T20 match against Australia, held yesterday in Darwin, South Africa won by 53 runs, leveling the three-match series 1-1.
- In the Chennai Grandmaster Chess Tournament, Telangana player Arjun Erigaisi drew his second game.

## <u>నేటి వార్తలు(13.08.2025)</u>

---

<u>నేటి ప్రత్యేకత:</u>
అంతర్జాతీయ ఎడమ చేతివాటం దినోత్సవం
ప్రపంచ అవయవ దాన దినోత్సవం
ప్రపంచ కాలీగ్రాఫీ దినోత్సవం
సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ స్వాతంత్ర దినోత్సవం
ఆధునిక నర్సింగ్ వ్యవస్థాపకురాలు, “ది లేడీ విత్ ది ల్యాంప్” గా పిలువబడే ఫ్లోరెన్స్ నైటింగేల్ వర్ధంతి(1910)

<u>అంతర్జాతీయ వార్తలు:</u>

- చైనా పై విధించిన ప్రతీకార సుంకాలను 90 రోజుల పాటు వాయిదా వేసే కార్యనిర్వాహక ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు.
- ఇజ్రాయిల్ ఇరాన్ ల మధ్య 12 రోజుల యుద్ధ సందర్భంగా దేశవ్యాప్తంగా 21,000 మందికి పైగా అనుమానితులను ఇరాన్ అరెస్టు చేసినట్లు వెల్లడైంది.
- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిన్న ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయేవ్ తో టెలిఫోన్ ద్వారా పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు.
- గత కొన్ని సంవత్సరాలుగా పాకిస్తాన్ లో పోరాటం కొనసాగిస్తున్న బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ఎ) దాని పోరాట విభాగం మజీద్ బ్రిగేడ్ ను విదేశీ ఉగ్ర సంస్థ (ఎఫ్.టి.ఓ) గా గుర్తించినట్లు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ప్రకటించారు.

<u>జాతీయవార్తలు:</u>

- బీహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) వివాదంపై విచారణ సందర్భంగా ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఈ అంశంపై విశ్వాసం కోల్పోవడమే అసలు సమస్య అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.
- సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో భారత్ వేగంగా పురోగతి సాధిస్తుందని నిన్న 4 సెమీ కండక్టర్ల తయారీ యూనిట్లకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ప్రధానమంత్రి తెలియజేశారు.
- అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసించడానికి వివిధ పార్టీలు ఇచ్చిన నోటీసును లోక్సభ స్పీకర్ ఓం బిర్లా నిన్న అనుమతించారు.
- నిర్దేశిత శిక్షాకాలం పూర్తిచేసుకుని, మరే ఇతర కేసులలోనూ అవసరంలేని ఖైదీలను తక్షణమే విడుదల చేయాలని అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు ఆదేశించింది.
- ఓ వ్యక్తికి ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడి కార్డులు ఉన్నంత మాత్రాన భారత పౌరునిగా పరిగణించలేమని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది.
- ఉత్తరాఖండ్ లోని ఉత్తర కాశీలో ఆకస్మిక వరదలకు ప్రభావితమైన ధరాలీ గ్రామం సహా పలు ప్రాంతాలలో నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (ఎంజిఆర్ఐ) గ్రౌండ్ పెనటరేటింగ్ రాదాలతో గాలింపు చర్యలు ప్రారంభించింది.
- దేశంలోని అత్యంత విలువైన కుటుంబ వ్యాపారాల జాబితాలో ముఖేశ్ అంబానీ కుటుంబం రూ.28 లక్షల కోట్ల విలువతో అగ్రస్థానంలో నిలిచిందని హురున్ నివేదిక తెలియజేసింది.

<u>రాష్ట్ర వార్తలు:</u>

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.468 కోట్ల పెట్టుబడితో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు నిన్న సమావేశమైన కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది.
- రాష్ట్రంలోని 30 వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఆదేశాలు జారీ చేస్తుంది.
- ఆశా వర్కర్లకు పదవి విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచడంతోపాటు గ్రాట్యుటీ, ప్రసూతి సెలవులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న నిర్ణయించింది.
- బంగాళాఖాతంలో నిన్న ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో నేడు అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రాబోయే మూడు రోజులలో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం తెలియజేసింది.
- నేషనల్ ఆయుష్ మిషన్ (ఎన్ఏఎం) క్రింద రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో సేవలందించేందుకు 358 మంది వైద్య సిబ్బందిని ఒప్పంద ప్రాతిపదికన నియమించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
- యాజమాన్యాల వారీగా పదవ తరగతి ఫలితాల ఆధారంగా ఉత్తమ పాఠశాల అవార్డులకు రాష్ట్రవ్యాప్తంగా 10 పాఠశాలలను ఎంపిక చేసినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు తెలియజేశారు.

<u>క్రీడా వార్తలు:</u>

- గ్రాండ్ చెస్ టూర్ లో భాగంగా జరుగుతున్న సెయింట్ లూయిస్ రాపిడ్ అండ్ బ్లిట్జ్ చెస్ టోర్నమెంట్ లో ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ 2,3 రౌండ్లలో విజయాలు సాధించాడు.
- ఇంగ్లాండ్ తో టెస్టు సిరీస్ లో అద్భుత ప్రదర్శన చేసిన భారత జట్టు కెప్టెన్ శుభ్ మన్ గిల్ “ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ద మంత్” గా ఎంపికయ్యాడు.
- భారత మహిళా క్రికెట్ ఆల్ రౌండర్ దీప్తి శర్మ ప్రపంచ టి20 బౌలింగ్ ర్యాంకింగ్స్ లో రెండవ ర్యాంకులో నిలిచింది.
- ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడు టి20 మ్యాచ్ సిరీస్ లో భాగంగా నిన్న డార్విన్ లో జరిగిన రెండవ మ్యాచ్ లో దక్షిణాఫ్రికా 53 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్ ను 1- 1 తో సమం చేసింది.
- చెన్నై గ్రాండ్ మాస్టర్ చెస్ టోర్నమెంట్ లో తెలంగాణ క్రీడాకారుడు అర్జున్ ఇరిగేశి రెండో గేమ్ ను డ్రా గా ముగించాడు.

**Today's News (14.08.2025)**

---

***Today's Significance:***

- Pakistan Independence Day
- Partition Horrors Remembrance Day
- World Lizard Day
- Birth anniversary of Danish scientist Hans Christian Ørsted (1777), who discovered that electric current creates a magnetic field

***International News:***

- U.S. President Donald Trump warned that there would be extremely serious consequences if Russian President Putin does not stop the war after their meeting scheduled in Alaska on Friday.
- The U.S. Navy deployed two warships in the disputed Scarborough Shoal (Fishing Island) area of the South China Sea.
- Wildfires that broke out across Southern Europe on Wednesday caused three deaths in Athens (Greece's third-largest city), Türkiye, Spain, and Albania, leaving thousands homeless.
- Britain, France, and Germany warned that if talks on Iran's nuclear program do not resume by the end of this month, economic sanctions will be reimposed.
- A trial began yesterday in a Dhaka court against former Bangladesh Prime Minister Sheikh Hasina and 17 others on corruption charges.
- Palestinian authorities reported that on Wednesday, Israeli forces opened fire at people near food distribution centers in Gaza, killing 25 people. So far, nearly 1,000 deaths have been recorded.

***National News:***

- Prime Minister Narendra Modi will attend the 80th United Nations meetings in New York this September, according to the Ministry of External Affairs.
- The Central Government yesterday directed all states to hold special Gram Sabhas on August 15 to discuss three key issues.
- Amid objections to the order to remove stray dogs from the Delhi region, the Supreme Court's three-judge bench has taken up the matter suo motu.
- The Central Government announced that this year's Independence Day celebrations will be held as Operation Sindhoor Vijayotsav.
- India's External Affairs Minister S. Jaishankar will visit Russia on August 21 to hold talks with Russian Foreign Minister Sergey Lavrov.
- Singapore Deputy Prime Minister Gan Kim Yong, who is in India to participate in India–Singapore Ministerial Round Table meetings, met with President Droupadi Murmu yesterday.

***State News (Andhra Pradesh):***

- Heavy rains since Tuesday night flooded several areas in Guntur and Vijayawada; four people have died and two are missing in separate incidents.
- Chief Justice Dheeraj Singh Thakur administered the oath of office yesterday to Justice Noonapalli Harinath, Justice Mandava Kiranmayi, Justice Jagadam Sumathi, and Justice Nyapati Vijay as permanent judges of the State High Court.
- The School Education Department has ordered that unsafe school buildings be repaired or demolished if necessary to ensure safe classroom conduct during heavy rains.
- The State Government finalized a new bar policy yesterday with a validity of three years.
- The DSC Convener announced that the revised DSC scorecards with updated TET marks have been made available on the website.
- The Amaravati Meteorological Centre announced that due to a low-pressure system over the west-central northwest Bay of Bengal, heavy rains are expected in several parts of the state over the next four days.

***Sports News:***

- In the Hungarian Athletics Grand Prix held in Budapest, Indian long-distance runner Gunveer Singh broke his own national record in the 3000-meter race.
- In the ICC ODI batsmen rankings, Indian cricketer Rohit Sharma has moved up to the second position.
- In the second match of the three-match ODI series against Australia-A held in Brisbane yesterday, India-A won by 3 wickets.
- In the final ODI of the three-match series against Pakistan held in Tarouba yesterday, West Indies won by 202 runs and clinched the series 2–1.
- In the ongoing Saint Louis Rapid & Blitz Chess Tournament, part of the Grand Chess Tour, World Champion Dommaraju Gukesh is in 5th place after six games.

# <u>నేటి వార్తలు(14.08.2025)</u>

---

<u>***నేటి ప్రత్యేకత:***</u>

పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం

విభజన హింస స్మారక దినం

వరల్డ్ లిజార్డ్ డే

విద్యుత్ ప్రవాహం అయస్కాంత క్షేత్రాన్ని సృష్టిస్తుందని కనుగొన్న డేనిష్ శాస్త్రవేత్త హాన్స్ క్రిస్టియన్ ఓర్స్టెడ్ జయంతి(1777)

<u>***అంతర్జాతీయ వార్తలు:***</u>

- అలాస్కాలో శుక్రవారం నాడు జరిగే తమ సమావేశం తర్వాత రష్యా అధ్యక్షుడు పుతిన్ యుద్ధాన్ని ఆపకపోతే అత్యంత తీవ్ర పరిణామాలు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు.
- దక్షిణ చైనా సముద్రంలోని వివాదాస్పద స్కార్ బరో షోల్ (చేపల దీవి) ప్రాంతంలో అమెరికా నౌకాదళం రెండు యుద్ధనౌకల్ని మోహరించింది.
- దక్షిణ ఐరోపా వ్యాప్తంగా బుధవారం నాడు సంభవించిన కార్చిచ్చు లో గ్రీస్ లోని మూడో అతిపెద్ద నగరమైన ఏథెన్స్, తుర్కియే, స్పెయిన్, అల్బేనియా లలో ముగ్గురు మరణించగా వేల మంది నిరాశ్రయులయ్యారు.
- ఇరాన్ అణు కార్యక్రమం పై చర్చలు ఈనెలాఖరుకల్లా పునః ప్రారంభం కాకపోతే మళ్లీ ఆర్థిక ఆంక్షలు విధిస్తామని బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ దేశాలు హెచ్చరించాయి.
- అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బాంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాతో పాటు మరో 17 మందిపై ఢాకా కోర్టులో నిన్న విచారణ ప్రారంభమైంది.
- గాజా లోని ఆహార సరఫరా కేంద్రాల వద్ద ఉన్నవారిపై ఇజ్రాయిల్ దళాలు జరిపిన కాల్పులలో బుధవారం నాడు 25 మంది ప్రాణాలు కోల్పోగా ఇప్పటివరకు దాదాపు 1000 మంది మరణించినట్లు పాలస్తీనా అధికారులు వెల్లడించారు.

<u>***జాతీయవార్తలు:***</u>

- న్యూయార్క్ వేదికగా సెప్టెంబర్ లో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80 సమావేశాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరుకానున్నట్లు విదేశాంగ శాఖ వర్గాలు తెలియజేశాయి.
- మూడు కీలక అంశాలపై గ్రామపంచాయతీలలో ఆగస్టు 15వ తేదీన ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలలో నిన్న ఆదేశించింది.
- దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతం నుంచి వీధి శునకాలను తరలించాలన్న ఆదేశాలపై అభ్యంతరాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఈ వివాదాన్ని సుమోటోగా స్వీకరించింది.
- ఈసారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలని ఆపరేషన్ సింధూర్ విజయోత్సవంగా నిర్వహించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.
- భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్ ఈ నెల 21వ తేదీలలో రష్యాలో పర్యటించి రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ తో చర్చలు జరపనున్నారు
- భారత సింగపూర్ దేశాల మినిస్టియల్ రౌండ్ టేబుల్ సమావేశాలలో పాల్గొనేందుకు వచ్చిన సింగపూర్ ఉప ప్రధానమంత్రి గాన్ కిమ్ యాంగ్ నిన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో సమావేశమయ్యారు

<u>***రాష్ట్ర వార్తలు:***</u>

- రాష్ట్రంలో మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గుంటూరు, విజయవాడలోని పలు ప్రాంతాలు జలమయం కాగా వేరువేరు సంఘటనలలో నలుగురు మృతి చెందగా ఇద్దరు గల్లంతయ్యారు.
- రాష్ట్ర హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా జస్టిస్ నూనెపల్లి హరినాథ్, జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ జగడం సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్ లతో నిన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణస్వీకారం చేయించారు.
- రాష్ట్రంలో భారీ వర్షాలు అనే పధ్యంలో తరగతుల నిర్వహణ కోసం సురక్షితంగా లేని పాఠశాల భవనాలను అవసరమైతే మరమ్మత్తులు చేయాలని, లేదంటే వాటిని కూల్చివేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.
- మూడేళ్ల కాల పరిమితితో నూతన బార్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిన్న ఖరారు చేసింది.
- సవరించిన టెట్ మార్కులతో మెగాడీఎస్సీ స్కోర్ కార్డులను వెబ్సైట్ లో అందుబాటులో ఉంచినట్లు డిఎస్సీ కన్వీనర్ తెలియజేశారు.
- పశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాబోయే నాలుగు రోజులలో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలియజేసింది.

<u>***క్రీడా వార్తలు:***</u>

- బుడాపెస్ట్ లో జరిగిన హంగేరియన్ అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రి లో భారత లాంగ్ డిస్టెన్స్ రన్నర్ గుల్వీర్ సింగ్ 3000 మీటర్ల పరుగులో తన పేరుతో ఉన్న జాతీయ రికార్డును అధిగమించాడు.
- అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఐసీసీ వన్డే బ్యాట్స్మెన్ ర్యాంకింగ్స్ లో భారత ఆటగాడు రోహిత్ శర్మ రెండవ స్థానానికి చేరుకున్నాడు.
- ఆస్ట్రేలియా- ఏ తో జరుగుతున్న మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా నిన్న బ్రిస్బేన్ లో జరిగిన మ్యాచ్ లో భారత-ఏ జట్టు 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది.
- పాకిస్తాన్ తో మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ లో భాగంగా నిన్న తరౌబా లో జరిగిన ఆఖరి వన్డే మ్యాచ్ లో వెస్టిండీస్ 202 పరుగుల తేడాతో విజయం సాధించి 2- 1 తో సిరీస్ ను గెలుచుకుంది.
- గ్రాండ్ చెస్ టూర్ లో భాగంగా జరుగుతున్న సెయింట్ లూయిస్ రాపిడ్ అండ్ బ్లిట్జ్ చెస్ టోర్నమెంట్ లో ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ ఆరు గేమ్ లు ముగిసే సరికి 5వ స్థానంలో కొనసాగుతున్నాడు.

Today's News (18.08.2025)

---

***Today's Significance:***

- World Helium Day
- Indonesia Constitution Day
- French astronomer Pierre Jules César Janssen, on August 18, 1868, discovered the presence of helium in the Sun during a total solar eclipse in Guntur.
- Birth anniversary of Telangana warrior Sarvai Papanna Goud (1650), who led guerrilla battles against Mughal rule.
- Birth anniversary of prominent English mathematician Brook Taylor (1685).

***International News:***

- Accompanying Ukrainian President Zelenskyy, British Prime Minister Keir Starmer, French President Emmanuel Macron, and other leaders are traveling to the US to meet American President Donald Trump.
- At a summit held in Alaska, Russian President Vladimir Putin told US President Donald Trump that Ukraine must remain neutral and stay away from NATO if the war is to end.
- The US government announced that it is suspending visas for Gaza citizens, as many of those injured in Israeli attacks are arriving in the US.
- People in Israel held a massive rally on Sunday, urging the government to work for the release of civilians held hostage by terrorists in Gaza and to strike a deal with Hamas in that regard.
- In Pakistan's Khyber Pakhtunkhwa province, landslides caused by heavy rains killed 327 people, while the number of missing persons has reached 200.

***National News:***

- The Election Commission of India (ECI) demanded that Congress leader Rahul Gandhi, who has repeatedly alleged vote theft, either provide proper evidence or apologize.
- Prime Minister Narendra Modi inaugurated highway projects worth ₹11,000 crores in Delhi yesterday, including the Dwarka Expressway.
- Maharashtra Governor C. P. Radhakrishnan has been finalized as the NDA's Vice-Presidential candidate.
- In Jammu and Kashmir, a cloudburst in Kathua district caused flash floods, killing seven people and leaving several missing.
- Prime Minister Narendra Modi appealed to state governments to cooperate in implementing the next-generation Goods and Services Tax (GST) reforms before Diwali.
- Indian astronaut Shubhanshu Shukla, who completed a space mission through Axiom-4, returned to India yesterday.
- To strengthen coordination with local media, the central government has decided to build "Information Bhavans" in the capital cities of 12 states, including Telangana.
- Chief Justice of India, Justice Gavai, clarified that in the judicial system, High Courts are constitutionally on par with the Supreme Court.

***State News (Andhra Pradesh & Telangana):***

- Due to the effect of the monsoon, continuous rains poured on Sunday from morning to evening in North Andhra districts: Visakhapatnam, Anakapalli, Alluri Sitarama Raju, Vizianagaram, and Srikakulam.
- Those who could not qualify for the Annadata Sukhibhava scheme must submit applications by the 20th of this month, said the Director of Agriculture Department. Meanwhile, the Indian Meteorological Department (IMD) announced that due to a low-pressure system in the Bay of Bengal, heavy rains are likely in coastal districts over the next three days.
- The management of Visakhapatnam Steel Plant issued a notification yesterday to privatize 34 key divisions.
- The School Education Department announced that disabled students who qualified in NEET or secured a medical seat will be awarded average marks for exempted subjects.

***Sports News:***

- In the final match of the three-match Women's ODI series held in Brisbane yesterday, Australia-A defeated India-A by 9 wickets.
- The Pakistan Cricket Board announced the Pakistan T20 cricket squad yesterday, which will compete in the Asia Cup tournament and the upcoming tri-series.
- At the NSW Bega Open held in Australia, young Indian squash player Anahat Singh finished as runner-up after losing in the final.
- In the Andhra Premier League (APL), held in Visakhapatnam yesterday, Kakinada Kings won against Royals of Rayalaseema by 1 run.

# <u>నేటి వార్తలు(18.08.2025)</u>

---

<u>నేటి ప్రత్యేకత:</u>

ప్రపంచ హీలియం దినోత్సవం

ఇండోనేషియా రాజ్యాంగ దినోత్సవం

ఫ్రెంచ్ ఖగోళ శాస్త్రవేత్త పియరీ జుల్స్ సీజర్ జాన్సన్ 1868 ఆగస్టు 18 న గుంటూరులో సంపూర్ణ సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో హీలియం ఉనికిని కనుగొన్నాడు.

మొగలుల పాలనకు.వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం చేసిన తెలంగాణాకు చెందిన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి(1650)

ప్రముఖ ఆంగ్ల గణిత శాస్త్రవేత్త బ్రూక్ టేలర్ జయంతి(1685)

<u>అంతర్జాతీయ వార్తలు:</u>

- అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో సమావేశం అయ్యేందుకు వెళుతున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ కి తోడుగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తదితరులు అమెరికా వెళ్ళనున్నారు.
- యుద్ధం ముగించాలంటే ఉక్రెయిన్ తటస్థత పాటించాలని, నాటో కు దూరంగా ఉండాలని అలాస్కా వేదికగా జరిగిన సమావేశంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు స్పష్టం చేశారు.
- ఇజ్రాయిల్ దాడులలో గాయపడిన అనేకమంది అమెరికా కు వస్తుండడంతో గాజా ప్రజలకు వీసాలు నిలిపివేస్తున్నట్లు అమెరికా ప్రభుత్వం ఎన్నో ప్రకటించింది.
- గాజాలో ఉగ్రవాదుల చేతిలో బందీలుగా ఉన్న పౌరుల విడుదలకు కృషి చేయాలని, ఆ దిశగా హమాస్ తో ఒప్పందం చేసుకోవాలని కోరుతూ ఆదివారం నాడు ఇజ్రాయిల్ లో ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించారు.
- పాకిస్తాన్ లోని ఖైబర్ ఫక్తుంక్వా ప్రావిన్స్ లో భారీ వర్షాల కారణంగా కొండ చరియలు విరిగిపడడంతో 327 మంది మృతి చెందగా గల్లంతయిన వారి సంఖ్య 200 కు చేరింది.

<u>జాతీయవార్తలు:</u>

- ఓట్ల చోరీ జరిగిందంటూ పదే పదే ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ దానికి తగిన ఆధారాలు చూపాలని లేదా క్షమాపణ చెప్పాలని భారత ఎన్నికల సంఘం (ఈసీ) డిమాండ్ చేసింది.
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిన్న ఢిల్లీలోని ద్వారక ఎక్స్ప్రెస్ వే తో సహా రూ.11 వేల కోట్ల హైవే ప్రాజెక్టులను ప్రారంభించారు.
- కేంద్రంలో అధికారంలో ఉన్న జాతీయ ప్రజాస్వామ్య కోటను ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సి.పి. రాధాకృష్ణన్ పేరు ఖరారు అయింది.
- జమ్మూ కాశ్మీర్లో మరోసారి మేఘ విస్ఫోటం (క్లౌడ్ బరస్ట్) కారణంగా కథువా జిల్లాను ఆకస్మిక వరదలు ముంచెత్తిన సంఘటనలో ఏడుగురు మృతి చెందగా పలువురు గల్లంతయ్యారు.
- తదుపరి తరం వస్తు సేవల పన్ను (జిఎస్టి) సంస్కరణలను దీపావళికి ముందే అమలులోకి తీసుకువచ్చేందుకు సహకరించాలంటూ రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విజ్ఞప్తి చేశారు.
- యాక్సియం - 4 మిషన్ ద్వారా రోదసి యాత్ర పూర్తి చేసుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా నిన్న భారత్ తిరిగి వచ్చారు.
- స్థానిక మీడియాతో ప్రభుత్వానికి సమన్వయం పెంచడానికి తెలంగాణ సహాదేశంలోని 12 రాష్ట్రాల రాజధాని నగరాలలో సమాచార భవన్ లను నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- న్యాయ వ్యవస్థలో సుప్రీంకోర్టు హైకోర్టులు రాజ్యాంగపర స్థాయి సమానంగా ఉంటుందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ స్పష్టం చేశారు.

<u>రాష్ట్ర వార్తలు:</u>

- అయితే పెడదాం ప్రభావంతో ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు విజయనగరం శ్రీకాకుళం జిల్లాలలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎడతెరపి లేని వర్షాలు కురిసాయి.
- అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత సాధించలేకపోయిన వారు ఈనెల 20వ తేదీలోగా అర్జీలు సమర్పించాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ తెలియజేశారు. మరోవైపు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో కోస్తా జిల్లాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం ( ఐఎం డి) తెలిపింది.
- విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలోని కీలకమైన 34 విభాగాలను ప్రైవేటుకరించేందుకు యాజమాన్యం నిన్న నోటిఫికేషన్ జారీ చేసింది
- నీటిలో అర్హత సాధించిన లేదా మెడిసిన్ సీటు పొందిన దివ్యాంగ విద్యార్థులకు మినహాయింపు సబ్జెక్టుకు సరాసరి మార్కులు ఇవ్వనున్నట్లు పాఠశాల విద్యాశాఖ తెలియజేసింది.

<u>క్రీడా వార్తలు:</u>

- మూడు మ్యాచ్ ల మహిళల వన్డే సిరీస్ లో భాగంగా నిన్న బ్రిస్బేన్ లో జరిగిన చివరి మ్యాచ్ లో ఆస్ట్రేలియా- ఏ జట్టు 9 వికెట్ల తేడాతో ఇండియా- ఏ జట్టును ఓడించింది.
- ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్, మరియు ముక్కోణపు సిరీస్ లలో పోటీపడే పాకిస్తాన్ టి20 క్రికెట్ జట్టును నిన్న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది.
- ఆస్ట్రేలియాలో జరిగిన ఎస్ఎస్డబ్ల్యూ టేగా ఓపెన్ లో భారత యువ స్క్వాష్ క్రీడాకారిణి అనహత్ సింగ్ ఫైనల్ లో ఓటమి పాలై రన్నరప్ గా నిలిచింది.
- ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపిఎల్) లో భాగంగా నిన్న విశాఖపట్నంలో జరిగిన మ్యాచ్ లో కాకినాడ కింగ్స్, 1 పరుగు తేడాతో రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టుపై విజయం సాధించింది.

**Today's News (19.08.2025)**

---

***Today's Significance:***

- World Humanitarian Day
- World Photography Day
- Afghanistan Independence Day
- Death Anniversary of French mathematician, physicist, and philosopher Blaise Pascal (1662)

***International News:***

- With the aim of ending the Ukraine-Russia war, yesterday at the White House in the United States, U.S. President Donald Trump, Ukrainian President Volodymyr Zelensky, British Prime Minister Keir Starmer, and French President Emmanuel Macron held discussions.
- To end the Ukraine war, Russian President Vladimir Putin recently held a meeting with U.S. President Donald Trump in Alaska, USA. Yesterday, Putin explained the details of that meeting to Indian Prime Minister Narendra Modi over a phone call.
- The Myanmar military yesterday announced that general elections will be held for the Myanmar Parliament starting from December 28.
- In Nigeria's northwestern Sokoto state, a boat carrying 50 passengers to a local market capsized, resulting in 40 people missing.
- Chinese Foreign Minister Wang Yi arrived in Delhi yesterday for a two-day visit to India and held talks with Indian External Affairs Minister S. Jaishankar.

***National News:***

- Group Captain Shubhamshu Shukla, the first Indian astronaut to recently travel to the International Space Station (ISS) and return safely, met Prime Minister Narendra Modi yesterday.
- As part of India's space program, the central government announced that the human-crewed Gaganyaan project will be launched in 2027 and that by 2040, an Indian astronaut will step onto the Moon.
- In Bihar, strong protests are intensifying against the ongoing Special Intensive Revision (SIR) of the voters' list, and the opposition "INDIA" alliance partners have decided to introduce an impeachment motion against Chief Election Commissioner Gyanesh Kumar.
- The central government launched a portal under the scheme "Pradhan Mantri Viksit Bharat Rojgar Yojana" aiming to create 35 million jobs in the next two years.
- The central government yesterday introduced the "Jan Vishwas Bill 2.0" in the Lok Sabha, which intends to decriminalize minor offenses.
- Mumbai, Maharashtra received 177 mm of heavy rainfall within 8 hours yesterday, leading to a red alert being issued.

***State News (Andhra Pradesh***):

- In the CRDA Authority meeting chaired by the Chief Minister yesterday, it was decided to provide infrastructure facilities worth ₹904 crores in 29 villages within Amaravati capital region.
- Due to a low-pressure system formed in the Bay of Bengal, several parts of north coastal districts witnessed heavy rainfall yesterday, submerging crops over 1.83 lakh acres. The Amaravati weather center warned that due to a deep depression in the west-central Bay of Bengal, heavy rains are likely in coastal districts tomorrow and the day after.
- State Education and IT Minister Nara Lokesh, currently touring Delhi, met eight central ministers separately yesterday to represent state issues.
- The State Council of Higher Education announced that online registrations for undergraduate college admissions in Andhra Pradesh will begin from August 20.
- The School Education Department decided that certificate verification for candidates who excelled in the Mega DSC (teacher recruitment exam) will begin on August 21 or 22.
- The Andhra Pradesh government has newly established a "Shakti" division under the police department dedicated to the safety of women and children.

***Sports News:***

- In the Asian Shooting Championship being held in Kazakhstan, the Indian men's air pistol team won a silver medal yesterday.
- In the Buchi Babu Trophy cricket tournament held in Chennai, Mumbai player Sarfaraz Khan scored 138 runs off 114 balls in a match against Tamil Nadu.
- The National Anti-Doping Agency (NADA) has suspended international athlete Sheena Varkey after finding that she used banned stimulants.
- At the Under-20 Wrestling World Championship in Samokov, Indian wrestlers Sumit Malik and Amit entered the finals in the 57 kg category.
- The selection committee headed by Ajit Agarkar will announce today the Indian men's cricket team that will participate in the Asia Cup tournament.

# నేటి వార్తలు(19.08.2025)

---

**నేటి ప్రత్యేకత:**
ప్రపంచ మానవత్వ దినోత్సవం
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం
ఆఫ్ఘనిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం
ఫ్రెంచ్ గణిత శాస్త్రవేత్త, భౌతిక శాస్త్రవేత్త, తత్వవేత్త బ్లేజ్ పాస్కల్ వర్ధంతి(1662)

**అంతర్జాతీయ వార్తలు:**

- ఉక్రెయిన్ - రష్యా యుద్ధాన్ని ముగించాలనే ఉద్దేశంతో నిన్న అమెరికా శ్వేత సౌధం లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ లతో సమావేశమై చర్చలు జరిపారు.
- ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు ఇటీవల అమెరికాలోని అలస్కా లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ల మధ్య జరిగిన సమావేశ వివరాలను నిన్న పుతిన్ భారత ప్రధాని నరేంద్ర మోదీ కి ఫోన్ ద్వారా వివరించారు.
- డిసెంబర్ 28 నుంచి మయన్మార్ పార్లమెంటుకు ఎన్నికలను నిర్వహించనున్నట్లు మయన్మార్ సైన్యం నిన్న ప్రకటించింది.
- నైజీరియా లో వాయువ్య సోకోటో రాష్ట్రం లోని స్థానిక మార్కెట్ కు 50 మంది పరయనుకులతో వెళుతున్న పడవ బోల్తా పడిన సంఘటనలో 40 మంది గల్లంతయ్యారు.
- భారత్ లో రెండు రోజుల పర్యటన కోసం చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ నిన్న ఢిల్లీ చేరుకుని భారత విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ తో సమావేశమయ్యారు.

**జాతీయవార్తలు:**

- ఇటీవల అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) కు వెళ్లి సురక్షితంగా వచ్చిన తొలి భారతీయ వ్యోమగామి గ్రూపు కెప్టెన్ శుభాంశు శుక్లా నిన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సమావేశమయ్యారు.
- భారత అంతరిక్ష కార్యక్రమంలో భాగంగా 2027 లో మానవ సహిత గగన్ యాన్ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు, 2040లో భారతీయ వ్యోమగామి చంద్రుని పైకి అడుగుపెట్టనున్నారని కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది.
- బీహార్ లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) పై ఆందోళనను ముమ్మరం చేయడంతో పాటు, కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ పై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు ప్రతిపక్ష "ఇండియా" కూటమి భాగస్వామ్య పక్షాలు నిర్ణయించాయి.
- రాబోయే రెండు సంవత్సరాలలో 3.5 కోట్ల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా "ప్రధానమంత్రి వికసిత్ భారత్ ఉపాధి యోజన " పేరిట కేంద్ర ప్రభుత్వం పోర్టల్ ను ప్రారంభించింది.
- చిన్న చిన్న నేరాలను నేరరహితం (డి క్రిమినలైజ్) చేసేందుకు ఉద్దేశించిన "జన్ విశ్వాస్ బిల్లు 2.0" ను నిన్న కేంద్ర ప్రభుత్వం లోక్సభ లో ప్రవేశపెట్టింది.
- మహారాష్ట్ర రాజధాని ముంబై లో నిన్న 8 గంటలలో 177 మి మీ ల భారీ వర్షాలు కురవడంతో రెడ్ అలెర్ట్ జారీ చేశారు.

**రాష్ట్ర వార్తలు:**

- రాజధాని అమరావతిలో గ్రామకంఠలలో గల 29 గ్రామాలలో రూ.904 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పనకు నిన్న ముఖ్యమంత్రి అధ్యక్షతన సి ఆర్ డి ఏ అథారిటీ సమావేశంలో నిర్ణయించారు.
- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఉత్తర కోస్తా జిల్లాలలోని పలు ప్రాంతాలలో నిన్న భారీ వర్షాలు కురవగా, 1.83 లక్షల ఎకరాలలో పంటలు నీటిలో మునిగిపోయాయి. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం ప్రభావంతో రేపు, ఎల్లుండి కోస్తా జిల్లాలలో భారీ వర్షాలు అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది.
- ఢిల్లీలో పర్యటిస్తున్న రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నిన్న ఎనిమిది మంది కేంద్ర మంత్రులతో విడివిడిగా సమావేశమై రాష్ట్ర సమస్యలపై విన్నవించారు.
- రాష్ట్రంలో డిగ్రీ కళాశాల ఆన్లైన్ ప్రవేశాలకు ఈనెల 20 నుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ప్రారంభించనున్నట్లు ఉన్నత విద్యా మండలి ప్రకటించింది.
- మెగా డీఎస్సీ లో ప్రతిభ చూపిన అభ్యర్థులకు సర్టిఫికేట్ల పరిశీలన ప్రక్రియను ఈనెల 21 లేదా 22 నుంచి ప్రారంభించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది.
- ఆంధ్రప్రదేశ్ పోలీసు విభాగంలో "శక్తి" పేరిట మహిళలు, చిన్నారుల భద్రత విభాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసింది.

**క్రీడా వార్తలు:**

- కజకిస్థాన్ లో జరుగుతున్న ఆసియా షూటింగ్ ఛాంపియన్షిప్ పురుషుల ఎయిర్ పిస్టల్ టీం విభాగంలో నిన్న భారత జట్టు రజత పతకం గెలుచుకుంది.
- చెన్నైలో జరుగుతున్న బుచ్చిబాబు ట్రోఫీ లో తమిళనాడు తో జరిగిన మ్యాచ్ లో ముంబై ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్ 114 బంతుల్లో 138 పరుగులు సాధించాడు.
- నిషేధిత ఉత్ప్రేరకాలు తీసుకున్నట్లు తేలడంతో అంతర్జాతీయ క్రీడాకారిణి షీనా వార్కీ పై జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) సస్పెన్షన్ విధించింది.
- సమకోవ్ లో జరుగుతున్న అండర్ 20 రెజ్లింగ్ ప్రపంచ ఛాంపియన్షిప్ లో భారత క్రీడాకారులు సుమిత్ మాలిక్, అమిత్ 57 కేజీల విభాగంలో ఫైనల్స్ లో ప్రవేశించారు.
- ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే భారత పురుషుల క్రికెట్ జట్టును అజిత్ అగార్కర్ నేతృత్వం లోని సెలక్షన్ కమిటీ నేడు ఎంపిక చేయనుంది.

## Today's News (20.08.2025)

***Today's Significance:***

- Sadbhavana Diwas – Birth anniversary of former Prime Minister of India, late Rajiv Gandhi.
- World Malaria Day – On August 20, 1887, Sir Ronald Ross discovered in Secunderabad that malaria spreads through the bite of female Anopheles mosquitoes. For this discovery, he received the Nobel Prize in 1902.
- On August 20, 1828, social reformer Raja Ram Mohan Roy established the Brahmo Samaj in Kolkata.

***International News:***

- The United States Department of State announced the cancellation of visas for 6,000 international students who violated regulations.
- In Congo, Africa, members of the Allied Democratic Forces (ADF) attacked civilians in the regions of Beni and Lubero, killing 52 people, according to local authorities.
- In Mount Carbon, West Virginia, USA, a shooting incident yesterday left two dead and three injured.
- U.S. President Donald Trump announced that arrangements are being made for a bilateral meeting between Russian President Vladimir Putin and Ukrainian President Volodymyr Zelensky in the near future.

***National News (India):***

- Congress President Mallikarjun Kharge yesterday announced the name of Justice B. Sudarshan Reddy as the opposition INDIA alliance's candidate for the upcoming Vice-Presidential elections.
- Prime Minister Narendra Modi, after meeting Chinese Foreign Minister Wang Yi who is on a visit to India, stated that India-China relations are crucial for world peace.
- ISRO Chairman Dr. V. Narayanan revealed that India is building a rocket as tall as a 40-storey building, and in the future, ISRO will launch a special satellite for the Navy.
- The Central Government approved the purchase of 97 Tejas Mark-1A fighter jets, manufactured by Hindustan Aeronautics Limited (HAL), at a cost of ₹62,000 crore, according to Defence Ministry sources.
- In Mumbai, Maharashtra, continuous rainfall of 200 mm within 6 hours for the second consecutive day caused flooding, leaving the city waterlogged. Across the state, 10 people have died.
- In Kozhikode, Kerala, a 9-year-old girl died on August 14 after contracting Amoebic Encephalitis, a rare brain infection, officials said.

***State News (Andhra Pradesh):***

- Chief Minister Chandrababu Naidu yesterday launched the P4 programme at the Convention Centre in Mangalagiri.
- The Ratan Tata Innovation Hub is being inaugurated today in Amaravati, intended to provide a platform for youth innovations and ensure every family's participation in the economic development of the state.
- A cyclonic storm that formed in the Bay of Bengal crossed the South Odisha-North Andhra Pradesh coast on Tuesday morning, weakening into a deep depression, according to the Indian Meteorological Department.
- The AP State AIDS Control Society announced that awareness programs on HIV are being conducted in 5,000 villages across the state.
- The State Government issued orders to upgrade 4,687 mini-Anganwadis into main Anganwadi centres.
- The School Education Department will conduct training today for district officials to scrutinize the certificates of candidates who excelled in the Mega DSC exam.

***Sports News:***

- The BCCI Selection Committee yesterday announced the 15-member Indian men's squad for the upcoming Asia Cup, with Shubman Gill as captain and Suryakumar Yadav as vice-captain.
- The BCCI Selection Committee also announced the 15-member Indian women's squad for the Women's ODI World Cup, starting on September 30 in India, with Harmanpreet Kaur as captain.
- The Badminton Association of India (BAI) yesterday announced the Indian teams for the BWF World Junior U-19 Badminton Championship, to be held from October 6–11.
- In the US Open experimental mixed doubles tournament, the pair of Iga Świątek and Casper Ruud entered the semifinals.
- At the Asian Shooting Championship in Kazakhstan, Indian shooter Manu Bhaker won the bronze medal in the women's 10m air pistol individual event.
- In the first ODI match of a 3-match series against Australia, South Africa won by 98 runs in Cairns yesterday.

# <u>నేటి వార్తలు(20.08.2025)</u>

---

<u>నేటి ప్రత్యేకత:</u>

సద్భావనా దివస్ (భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి)

ప్రపంచ మలేరియా దినోత్సవం (1887 ఆగస్టు 20వ తేదీన సర్ రోనాల్డ్ రాస్ సికింద్రాబాద్ లో ఆడ ఎనాఫిలిస్ దోమకాటు ద్వారా మలేరియా వ్యాపిస్తుందని కనుగొన్నారు. దీనికిగాను 1902 లో నోబెల్ బహుమతి పొందారు)

ప్రముఖ సంఘసంస్కర్త రాజారాం మోహన్ రాయ్ ఎయిటీన్ 28 ఆగస్టు 20న కలకత్తాలో బ్రహ్మ సమాజాన్ని స్థాపించారు.

హంగేరీ జాతీయ దినోత్సవం

<u>అంతర్జాతీయ వార్తలు:</u>

- అమెరికాలో నిబంధనలు ఉల్లంఘించిన 6000 మంది అంతర్జాతీయ విద్యార్థుల వీసాలు రద్దు చేస్తున్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది.
- ఆఫ్రికా దేశమైనా కాంగో లో అలైట్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఏడిఎఫ్) సభ్యులు బెని , లుబెరో ప్రాంతాలలోని పౌరులపై దాడులు చేసి 52 మందిని చంపేసినట్లు స్థానిక అధికారులు తెలియజేశారు.
- అమెరికాలోని వెస్ట్ వర్జినియాలో మౌంట్ కార్బన్ లో నిన్న జరిగిన కాల్పుల సంఘటనలో ఇద్దరు మృతి చెందగా ముగ్గురు గాయాల పాలయ్యారు.
- త్వరలో రష్యా అధ్యకుడు వ్లాదిమిర్ పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ల మధ్య ద్వైపాక్షిక సమావేశానికి ఏర్పాటు చేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

<u>జాతీయవార్తలు:</u>

- త్వరలో జరగబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికలలో ప్రతిపక్ష ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును నిన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు.
- భారత చైనా సంబంధాలు ప్రపంచ శాంతికి కీలకమని భారత్ లో పర్యటిస్తున్న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ తో సమావేశమైన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు.
- భారతదేశం 40 అంతస్తుల భవనమంత ఎత్తు ఉండే రాకెట్ ను నిర్మిస్తోందని, భవిష్యత్తులో నౌకాదళాల కోసం ప్రత్యేక ఉపగ్రహం ప్రయోగించనున్నట్లు ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణన్ తెలియజేశారు.
- రూ.62 వేల కోట్లతో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ ఏ ఎల్) ఉత్పత్తి చేసే 97 తేజస్ మార్క్ 1 ఏ యుద్ధ విమానాల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించినట్లు రక్షణ శాఖ వర్గాలు తెలియజేశాయి.
- మహారాష్ట్ర రాజధాని ముంబైలో వరుసగా రెండవ రోజు 6 గంటలలో 200 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో ముంబై నగరం జలమయమైంది, రాష్ట్రవ్యాప్తంగా పదిమంది మృతి చెందారు
- కేరళలోని కోజికోడ్ లో అమీబిక్ ఎన్ కెఫలిటిస్ అనే అరుదైన మెదడువాపు వ్యాధి సోకి ఈనెల 14న 9 ఏళ్ల బాలిక మృతి చెందినట్లు అధికారులు తెలియజేశారు.

<u>రాష్ట వార్తలు:</u>

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిన్న మంగళగిరిలోని కన్వెన్షన్ కేంద్రంలో పి4 కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- యువ ఆవిష్కరణల వేదికగా రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో ప్రతి కుటుంబానికి భాగస్వామ్యం కల్పించడం లక్ష్యంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను నేడు రాజధాని అమరావతి లో ప్రారంభం కానుంది.
- బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మంగళవారం ఉదయం దక్షిణ ఒడిశా ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటిందని, ఇది తీవ్ర అల్పపీడనంగా బలహీనపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది.
- రాష్ట్రంలో 5,000 గ్రామాలలో హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ తెలియజేసింది.
- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 4,687 మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలు గా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఉత్తర్వుల జారీ చేసింది.
- మెగా డీఎస్సీలో ప్రతిభ కనబరిచిన అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించేందుకు జిల్లా అధికారులకు పాఠశాల విద్యాశాఖ నేడు శిక్షణ ఇవ్వనుంది.

<u>క్రీడా వార్తలు:</u>

- శుభ్ మన్ గిల్ కెప్టెన్ గా, సూర్య కుమార్ యాదవ్ వైస్ కెప్టెన్ గా వచ్చే నెలలో జరిగే ఆసియా కప్ పోటీలలో పాల్గొనే 15 మంది సభ్యుల భారత పురుషుల జట్టును నిన్న బీసీసీఐ సెలెక్ట్ కమిటీ ప్రకటించింది.
- హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్ గా భారతదేశంలో సెప్టెంబర్ 30న ఆరంభమయ్యే మహిళల వన్డే ప్రపంచ క్రికెట్ కప్ లో పాల్గొనే 15 మంది సభ్యుల భారత మహిళల క్రికెట్ జట్టును నిన్న బీసీసీఐ సెలెక్ట్ కమిటీ ప్రకటించింది.
- అక్టోబర్ 6 నుంచి 11వ తేదీ వరకు జరిగే బి.డబ్ల్యూ.ఎఫ్. ప్రపంచ జూనియర్ అండర్- 19 బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ లో పాల్గొనే భారత జట్లను భారత బ్యాడ్మింటన్ సంఘం (బాయ్) నిన్న ప్రకటించింది.
- యూఎస్ ఓపెన్ లో భాగంగా ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్న మిక్స్డ్ డబుల్స్ టోర్నమెంట్ లో ఇగా స్వైటెక్ , కాస్పర్ రూడ్ జోడీ సెమీఫైనల్స్ లో ప్రవేశించింది.
- కజకిస్థాన్ లో జరుగుతున్న ఆసియా షూటింగ్ ఛాంపియన్షిప్ మహిళల 10 మీ ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో నిన్న భారత షూటర్ మను బాకర్ కాంస్య పతకం సాధించింది.
- ఆస్ట్రేలియా తో 3 వన్డే మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా నిన్న కెయిన్స్ లో జరిగిన తొలి మ్యాచ్లో దక్షిణాఫ్రికా 98 పరుగుల తేడాతో విజయం సాధించింది.
- కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక జాతీయ క్రీడా బిల్లుకు నిన్న రాష్ట్రపతి ఆమోదం లభించింది.

**Today's News (21.08.2025)**

---

***Today's Significance:***

- National Senior Citizens Day
- International Day of Remembrance of and Tribute to the Victims of Terrorism
- Birth Anniversary of eminent Indian Metallurgist and Padma Bhushan awardee, Brahma Prakash (1921)

***International News:***

- A tragic bus accident traveling from Iran to Afghanistan in Herat Province, Afghanistan, claimed the lives of 79 people including 19 children.
- Israel is preparing for an expanded military offensive on Gaza. Meanwhile, discussions took place yesterday in Paris between the Israeli delegation and the Syrian Foreign Minister.
- After the visit of Chinese Foreign Minister Wang Yi to India, China announced that both countries reached a mutual understanding regarding border management and control.
- Pakistan has extended until September 23 the ban on entry of Indian aircraft into its airspace.
- India expressed concern at the United Nations yesterday that incidents of sexual violence against women continue to persist in Pakistan.

***National News:***

- The central government introduced in the Lok Sabha a bill aimed at removing ministers, chief ministers, and prime ministers from office if they are arrested on serious criminal charges and remain in custody for 30 consecutive days. After objections from the opposition, the bill was referred to a Joint Parliamentary Committee (JPC) comprising 31 members for review.
- The Supreme Court clarified that a Governor cannot send back to the President to review a bill that has already been passed by a State Legislative Assembly for the second time.
- The Defence Research and Development Organisation (DRDO) successfully tested the medium-range ballistic missile Agni-5 yesterday from the Chandipur test range in Odisha.
- A study by doctors at Delhi AIIMS revealed that inserting catheter tubes into the veins of patients admitted in hospital Intensive Care Units (ICUs) is leading to infections.
- The Lok Sabha yesterday passed the "Promotion and Regulation of Online Gaming Bill 2025," a crucial bill prohibiting the encouragement of cash-based online gaming.
- Badminton star P.V. Sindhu and Telangana Additional Director General of Police Mahesh Bhagwat have been appointed as members of the Advisory Committee 2025 of the National Commission for Women.

***State News (Andhra Pradesh***):

- Chief Minister Chandrababu Naidu yesterday inaugurated the Ratan Tata Innovation Hub in Amaravati, the state capital.
- Under the "Annadata Sukhibhava" scheme, the Agriculture Minister credited ₹71.38 crore of investment support into the bank accounts of 1.42 lakh farmers across the state yesterday.
- Education and IT Minister Nara Lokesh announced that under the Samagra Shiksha Abhiyan (SSA) scheme, the central government sanctioned an additional ₹432.19 crore to the state compared to previous years.
- The State Education Department announced that government teachers and headmasters seeking inter-district transfers must submit applications through the LEAP app between August 21 and 24.
- The central government approved the establishment of a Center of Competency (CoC) at Visakhapatnam's Government General Hospital (GGH) with ₹4 crore for the treatment of tribal people suffering from sickle cell anemia.
- Six schoolchildren tragically drowned yesterday while swimming in a pond at Chigili village, Aspari Mandal, Kurnool district.
- The State Council of Higher Education issued a notification yesterday for college admission counseling for degree courses.

***Sports News:***

- Hockey India yesterday announced an 18-member Indian hockey team led by Harmanpreet Singh to participate in the upcoming Asia Cup Hockey Tournament starting on August 29 in Rajgir, Bihar.
- In the experimental mixed doubles tournament being conducted as part of the U.S. Open, the top-seeded pair Jessica Pegula and Jack Drever entered the semifinals.
- At the Asian Shooting Championship in Kazakhstan, Anantjeet Singh Naruka won the gold medal in the men's skeet category, while the pair Saurabh Chaudhary and Suruchi Inder secured a bronze medal in the 10m air pistol mixed team event.
- Indian javelin thrower Neeraj Chopra, who had qualified for the Diamond League competitions, has withdrawn from the final Diamond League meet to be held in Brussels.
- World Chess Champion Dommaraju Gukesh secured a victory in the second round of the Sinquefield Cup Chess Tournament being held in St. Louis, USA.

## <u>నేటి వార్తలు(21.08.2025)</u>

---

<u>నేటి ప్రత్యేకత:</u>

జాతీయ వృద్ధుల దినోత్సవం

అంతర్జాతీయ ఉగ్రవాద బాధితుల సంస్మరణ దినోత్సవం

ప్రముఖ భారతీయ మెటలర్జిస్ట్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత బ్రహ్మ ప్రకాష్ జయంతి (1921)

<u>అంతర్జాతీయ వార్తలు:</u>

- ఇరాన్ నుంచి ఆఫ్ఘనిస్తాన్ కు వెళుతున్న బస్సు ఆఫ్ఘనిస్తాన్ లో హెరాత్ ప్రా విన్స్ లో ప్రమాదానికి గురైన సంఘటనలో 19 మంది చిన్నారులతో సహా 79 మంది మరణించారు.
- గాజానగరంపై మరింత విస్తృతమైన సైనిక చర్యకు ఇజ్రాయిల్ సిద్ధమైంది కాగా సిరియా విదేశాంగమంత్రికి ఇజ్రాయిల్ ప్రతినిధి బృందానికి మధ్య నిన్న పారిస్ లో చర్చలు జరిగాయి.
- చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భారత పర్యటన అనంతరం సరిహద్దు నిర్వహణ నియంత్రణపై రెండు దేశాలు ఉమ్మడి అవగాహనకు వచ్చాయని చైనా వెల్లడించింది.
- తమ దేశ గగన స్థలంలో భారతీయ విమానాల ప్రవేశం పై విధించిన నిషేధాన్ని పాకిస్తాన్ సెప్టెంబర్ 23వ తేదీ వరకు పొడిగించింది.
- పాకిస్తాన్ లో మహిళలపై లైంగిక హింస నేటికీ కూడా కొనసాగుతోందని ఐక్యరాజ్యసమితి వేదికగా భారతదేశం నిన్న ఆందోళన వ్యక్తం చేసింది

<u>జాతీయవార్తలు:</u>

- తీవ్ర నేరాభియోగాలపై అరెస్టై వరుసగా 30 రోజుల పాటు నిర్బంధంలో ఉన్న మంత్రులు ముఖ్యమంత్రులు ప్రధాన మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు ఉద్దేశించిన బిల్లును కేంద్ర ప్రభుత్వాన్ని లోక్సభలో ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల అభ్యంతరం అనంతరం 31 మందితో కూడిన జెపిసికి పరిశీలనకు అందజేశారు.
- రాష్ట్ర శాసనసభ రెండవసారి ఆమోదించి పంపిన బిల్లును గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపే వీలులేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.
- రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ అభివృద్ధి చేసిన మధ్య శ్రేణి బాలస్టిక్ క్షిపణి అగ్ని - 5 ను నిన్న ఒడిశాలోని చాందిపూర్ పరీక్షా కేంద్రం నుంచి విజయవంతంగా పరీక్షించారు.
- ఆసుపత్రుల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసీయూ) లలో రోగుల రక్తనాళాలలో క్యాథేటర్ గొట్టాలను అమర్చడం అంటు వ్యాధులకు దారితీస్తోందని ఢిల్లీ ఎయిమ్స్ వైద్యుల అధ్యయనం తెలిపింది.
- నగదుతో ఆన్ లైన్ గేమింగ్ నిర్వహణ సహకారం ప్రాచుర్యాన్ని కల్పించడానికి నిషేధించే కీలక బిల్లు" ది ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్లైన్ గేమింగ్ బిల్లు 2025"ను నిన్న లోక్సభ ఆమోదించింది.
- జాతీయ మహిళా కమిషన్ సలహా కమిటీ 2025 సభ్యులుగా ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిని పివి సింధు తెలంగాణ అదనపు డైరెక్టర్ జనరల్ మహేష్ భగవత్ లు నియమితులయ్యారు.

<u>రాష్ట్ర వార్తలు:</u>

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిన్న రాష్ట్ర రాజధాని అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ప్రారంభించారు.
- రాష్ట్రవ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకం కింద 1.42 లక్షల మంది రైతుల ఖాతాలలో రూ.71.38 కోట్ల పెట్టుబడి సాయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి నిన్న జమ చేశారు.
- సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) పథకం కింద రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం గతంలో కంటే అదనంగారు 432.19 కోట్లు మంజూరు చేసిందని విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తెలియజేశారు.
- ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు యొక్క అంతర్ జిల్లా బదిలీలకు సంబంధించి దరఖాస్తులను ఈనెల 21 నుంచి 24 లోపు లీప్ యాప్ ద్వారా అందజేయాలని రాష్ట్ర విద్యాశాఖ తెలియజేసింది.
- సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్న గిరిజనుల కోసం విశాఖలోని జి జి హెచ్ లో రూ నాలుగు కోట్లతో సెంటర్ ఆఫ్ కాంపిటేన్సి (సి ఓ సి) కేంద్రం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
- కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో నిన్న నీటి కుంటలో ఈత కోసం వెళ్ళిన ఆరుగురు పాఠశాల విద్యార్థులు ప్రమాదవశాత్తు మరణించారు.
- డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కౌన్సిలింగ్ కు ఉన్నత విద్యా మండలి నిన్న నోటిఫికేషన్ విడుదల చేసింది.

<u>క్రీడా వార్తలు:</u>

- ఈనెల 29న బీహార్ లోని రాజ్ గిర్ లో ప్రారంభం కానున్న ఆసియా కప్ హాకీ టోర్నమెంట్ లో పాల్గొనే హర్మన్ ప్రీత్ సింగ్ సారధ్యంలో 18 మందితో కూడిన భారత హాకీ జట్టును హాకీ ఇండియా నిన్న ప్రకటించింది.
- యూఎస్ ఓపెన్ లో భాగంగా ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్న మిక్స్డ్ డబుల్స్ టోర్నమెంట్ లో టాప్ సీడ్ జెస్సికా సెగులా, జాక్ డ్రైవర్ జోడీ సెమీ ఫైనల్స్ లో ప్రవేశించింది.
- కజకిస్థాన్ లో జరుగుతున్న ఆసియా షూటింగ్ ఛాంపియన్షిప్ పురుషుల స్కీట్ విభాగంలో అనంత్ జీత్ సింగ్ నరుక స్వర్ణ పతకం సాధించగా సౌరభ్ చౌదరి, సురుచి ఇందర్ జోడీ 10 మీ ఎయిర్ పిస్టల్ మిక్స్డ్ టీం విభాగంలో కాంస్య పతకం సాధించారు.
- డైమండ్ లీగ్ పోటీలకు అర్హత సాధించిన భారత జావెలిన్ త్రోయెర్ నీరజ్ చోప్రా బ్రస్సెల్స్ లో జరిగే చివరి డైమండ్ లీగ్ నుండి వైదొలిగాడు.
- అమెరికా లోని సెయింట్ లూయిస్ లో జరుగుతున్న సింక్వెఫీల్డ్ కప్ చెస్ టోర్నమెంట్ లో ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ రెండవ రౌండ్ లో విజయం సాధించాడు.

**Today's News (25.08.2025)**

---

***Today's Significance:***

- Uruguay National Day
- Death Anniversary of the famous German-British astronomer William Herschel, who discovered the planet Uranus (1822)
- Death Anniversary of eminent English chemist and physicist Michael Faraday, who discovered Electromagnetic Induction (1867)
- Death Anniversary of renowned French physicist Henri Becquerel, Nobel laureate for the discovery of radioactivity (1908)

***International News:***

- U.S. President Donald Trump has approved the supply of more than 3,550 Extended Range Attack Munition missiles to strengthen Ukraine's air defense capability.
- In Gaza City, 64 people were killed and 300 injured within the last 24 hours in Israeli airstrikes and tank attacks, according to the Hamas Health Ministry.
- North Korea conducted two air defense missile tests on Saturday, its state news agency reported.
- In Pakistan's Khyber Pakhtunkhwa Province, heavy rains caused the Indus, Chenab, Ravi, and other rivers to overflow, killing 11 people and injuring 47 on Sunday.
- Nepal has officially joined the International Big Cats Alliance (IBCA), led by India.

***National News:***

- India successfully tested the country's first Integrated Air and Ballistic Weapon System (IABWS) on Saturday, aimed at providing an impenetrable shield for Indian airspace, the Defence Ministry announced yesterday.
- As part of the Gaganyaan project, ISRO successfully conducted its first Integrated Air Drop Test (IADT-1) of the parachute system at SHAR, Sriharikota, to ensure safe return of astronauts.
- At the All India Speakers' Conference inaugurated yesterday in Delhi, Union Home Minister Amit Shah released a commemorative postal stamp in memory of Vitthalbhai Patel, the first Speaker of the Central Legislative Assembly.
- Heavy rains led to flooding that damaged roads, bridges, and buildings in Rajasthan, resulting in six deaths.
- The University Grants Commission (UGC) has directed all higher education institutions to discontinue offering health care and allied courses through distance or online education from this academic year.
- Former CRPF Director and Indo-Tibetan Border Police (ITBP) Director General Aneesh Dayal Singh has been appointed as Deputy National Security Advisor (NSA).

***State News (Andhra Pradesh)***:

- The Chief Minister, along with the Chief Secretary, DGP, and officials from the Agriculture and Vigilance Departments, held a review meeting yesterday on fertilizer availability and supply in the state.
- A low-pressure area is likely to form over the northwest Bay of Bengal, which may cause moderate to heavy rains in North Andhra districts on Monday and Tuesday, according to the Amaravati Meteorological Centre.
- Following Supreme Court orders, the state government yesterday issued guidelines to Urban Local Bodies for the control of stray dogs.
- Certificate verification for candidates selected in the Mega DSC (teacher recruitment) has been postponed to Tuesday.
- The state government issued orders permitting the Andhra Pradesh Airports Development Corporation (APADCL) to construct airports under PPP mode at Dagadarthi in Nellore district and Kuppam in Chittoor district.
- The Health Minister announced that the state's first Naturopathy College will be established in Visakhapatnam, with admissions starting from the coming academic year.

***Sports News***:

- Indian cricketer and prominent Test batsman Cheteshwar Pujara announced his retirement from cricket yesterday.
- The World Badminton Championships will begin today in Paris.
- In the Under-21 Women's Compound final at the World Youth Archery Championship, Telugu girl Taniparthi Chikitha emerged as the winner.
- In the unofficial Test match against Australia-A at Brisbane, India-A lost by six wickets.
- At the Asian Shooting Championship in Kazakhstan, Indian shooter Aishwary Pratap Singh won the gold medal in the 50m Rifle 3 Positions event.
- In the third and final ODI of the series held yesterday in Mackay, Australia, the Australian team defeated South Africa by a huge margin of 276 runs.

## <u>నేటి వార్తలు(25.08.2025)</u>

---

<u>నేటి ప్రత్యేకత:</u>

ఉరుగ్వే జాతీయ దినోత్సవం

ప్రఖ్యాత జర్మన్ బ్రిటిష్ ఖగోళ శాస్త్రవేత్త వరుణ గ్రహాన్ని కనుగొన్న విలియం హెర్షెల్ వర్ధంతి(1822)

ప్రముఖ ఆంగ్ల రసాయన మరియు భౌతిక శాస్త్రవేత్త, ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ ఇండక్షన్ ను కనుగొన్న మైఖేల్ ఫారడే వర్ధంతి(1867)

ప్రఖ్యాత ఫ్రెంచ్ భౌతిక శాస్త్రవేత్త, రేడియోధార్మికత ఆవిష్కరణకు నోబెల్ బహుమతి పొందిన హెన్రీ బెక్వెరెల్ వర్ధంతి(1908)

తెలంగాణ రాజకీయ సాంఘిక చైతన్య వైతాళికుడు , ఆంధ్రుల సాంఘిక చరిత్ర రచయిత సురవరం ప్రతాపరెడ్డి వర్ధంతి(1953)

<u>అంతర్జాతీయ వార్తలు:</u>

- ఉక్రెయిన్ గగనతల రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు మరో 3,550 కి పైగా ఎక్స్టెండెడ్ రేంజ్ అటాక్ మ్యూనిషన్ క్షిపణులను అందించేందుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపారు.
- గాజా సిటీపై ఇజ్రాయిల్ వైమానిక దాడులతో పాటు ట్యాంకులతో చేసిన దాడులలో గత 24 గంటలలో 64 మంది మృతి చెందారని 300 మందికి గాయాలయ్యాయని హమాస్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.
- ఉత్తరకొరియా రెండు గగనతల రక్షణ క్షిపణి పరీక్షలను శనివారం నాడు నిర్వహించినట్లు ఉత్తరకొరియా అధికార వార్తా సంస్థ తెలియజేసింది.
- పాకిస్తాన్ లోని ఖైబర్ ఫక్తుంక్వా ప్రావిన్స్ లో భారీవర్షాల కారణంగా సింధు, చీనాబ్, రావి తదితర నదులు ఉప్పొంగడంతో ఆదివారంనాడు 11 మంది ప్రాణాలు కోల్పోగా 47 మంది గాయపడ్డారు.
- భారతదేశ నేతృత్వంలో ఏర్పాటైన అంతర్జాతీయ వ్యాఘ్ర కూటమి (ఐబీసీఏ ) లో నేపాల్ అధికారికంగా చేరింది.

<u>జాతీయవార్తలు:</u>

- భారత గగనతలానికి దుర్భేద్య రక్షణ కవచాన్ని ఏర్పాటు చేయడానికి కోసం దేశ తొలి సమీకృత గగనతల రక్షణ ఆయుధ వ్యవస్థ (ఐ ఏ బి డబ్ల్యు ఎస్) శనివారం నాడు విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణ శాఖ నిన్న ప్రకటించింది.
- గగన్ యాన్ ప్రాజెక్టులో భాగంగా వ్యోమగాములను సురక్షితంగా తీసుకొని వచ్చే పారాచూట్ వ్యవస్థను పరీక్షించడానికి ఇస్రో నిన్న శ్రీహరికోట లోని షార్ నుండి చేపట్టిన మొదటి సమీకృత ఎయిర్ డ్రాప్ పరీక్ష (ఐఏడిటి - 1) విజయవంతమైంది.
- నిన్న ఢిల్లీలో ప్రారంభమైన అఖిల భారత స్పీకర్ల సదస్సులో పాల్గొన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ తొలి స్పీకర్ విఠల్ భాయ్ పటేల్ స్మారక తపాలా బిళ్ళను ఆవిష్కరించారు.
- భారీ వర్షాలు వరదనీరు ముంచెత్తడంతో రహదారులు వంతెనలు భవనాలు దెబ్బతిన్న సంఘటనలలో రాజస్థాన్ రాష్ట్రంలో ఆరుగురు మృతి చెందారు.
- ఈ విద్యా సంవత్సరం నుంచి హెల్త్ కేర్ దాని అనుబంధం విభాగాల కోర్సులను దూరవిద్యా లేదా ఆన్లైన్ ద్వారా అందించడం నిలిపివేయాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) అన్ని ఉన్నత విద్యా సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది.
- డిప్యూటీ జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) గా సి.ఆర్.పి.ఎఫ్. మాజీ డైరెక్టర్, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిపిపి) డైరెక్టర్ జనరల్ అనీశ్ దయాళ్ సింగ్ నియమితులయ్యారు.

<u>రాష్ట్ర వార్తలు:</u>

- రాష్ట్రంలో ఎరువుల లభ్యత సరఫరా పై నిన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డిజిపి తో సహా వ్యవసాయ శాఖ విజిలెన్స్ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి సమక్షా సమావేశం నిర్వహించారు.
- వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని దీని ప్రభావంతో సోమ మంగళవారాలలో ఉత్తరాంధ్ర జిల్లాలలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవచ్చని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది.
- సుప్రీంకోర్టు ఆదేశాలతో వీధి కుక్కల నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం నిన్న పట్టణ స్థానిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేసింది.
- మెగా డీఎస్సీ లో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన మంగళవారానికి వాయిదా పడింది.
- పి పి పి విధానం లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా దగదర్తి, చిత్తూరు జిల్లా కుప్పం లలో విమానాశ్రయాలను నిర్మించేందుకు రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ (ఏపీ ఎడిసిఎల్) కు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అయినా ఉత్తర్వులు జారీ చేసింది.
- రాష్ట్రంలో తొలి ప్రకృతి వైద్య కళాశాలను విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్నామని రాబోయే విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాల ప్రారంభిస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తెలియజేశారు.

<u>క్రీడా వార్తలు:</u>

- భారత క్రికెటర్ ప్రముఖ టెస్ట్ బ్యాట్స్మెన్ ఛతేశ్వర్ పుజారా నిన్న క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నట్లు ప్రకటించారు.
- ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలు నేటి నుండి ప్యారిస్ లో ప్రారంభం కానున్నాయి
- ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్షిప్ లో అండర్ 21 మహిళల కాంపౌండ్ ఫైనల్ లో తెలుగు అమ్మాయి తానిపర్తి చికిత విజేత గా నిలిచింది.
- ఆస్ట్రేలియా- ఏ మహిళ క్రికెట్ జట్టు తో బ్రిస్బేన్ లో జరుగుతున్న ఏకైక అనధికార టెస్టు మ్యాచ్ లో భారత - ఏ జట్టు ఆరు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది.
- కజకిస్థాన్ లో జరుగుతున్న ఆసియా షూటింగ్ ఛాంపియన్షిప్ 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ లో భారత షూటర్ ఐశ్వరీ ప్రతాప్ సింగ్ స్వర్ణ పతకం సాధించాడు.
- మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా నిన్న ఆస్ట్రేలియాలోని మెకే లో జరిగిన చివరి మ్యాచ్ లో ఆస్ట్రేలియా జట్టు దక్షిణాఫ్రికాపై 276 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది.

## Today's News (26.08.2025)

---

***Today's Significance***:

- Women's Equality Day
- India's first open university, Dr. B.R. Ambedkar Open University, was inaugurated in Hyderabad on August 26, 1982.
- Birth anniversary (1743) of French chemist Antoine Lavoisier, known as the "Father of Modern Chemistry."
- Birth anniversary (1910) of Mother Teresa, humanitarian, founder of the Missionaries of Charity in Kolkata, and Nobel Peace Prize laureate.

***International News:***

- In Gaza's Khan Younis, an Israeli strike yesterday on Nasser Hospital killed 20 people, including five journalists.
- Israeli airstrikes on Yemen's capital Sana'a on Sunday killed six people and injured 86 others.
- India has alerted Pakistan about possible flooding in the Tawi River in Jammu and Kashmir.
- Fiji Prime Minister Sitiveni Rabuka, currently visiting India, met Prime Minister Narendra Modi yesterday, and the two countries signed seven agreements to strengthen defense cooperation.
- U.S. President Donald Trump has appointed Sergio Gor as U.S. Ambassador to India and as Supervisor for South and Central Asia.

***National News:***

- The Supreme Court collegium headed by the Chief Justice of India has recommended the names of Justice Alok Aradhe, Chief Justice of the Bombay High Court, and Justice Vipul Manubhai Pancholi, Chief Justice of the Patna High Court, for elevation as Supreme Court judges.
- The Union Finance Ministry yesterday announced that central government employees who had chosen the newly designed Unified Pension Scheme (UPS) will be given the option to shift to the National Pension System (NPS).
- The Supreme Court clarified during a hearing that commercial or prohibited speeches do not fall under the scope of fundamental rights, while addressing a case against five social media influencers accused of making derogatory remarks about persons with disabilities.
- OpenAI, in partnership with IIT Madras, launched India's first learning accelerator to support students, academics, and researchers in utilizing Artificial Intelligence.
- The Jammu and Kashmir government issued orders prohibiting the use of pen drives in all government departments and banned the use of WhatsApp messaging services for official communication.

***State News (Andhra Pradesh):***

- Chief Minister Chandrababu Naidu yesterday felicitated 55 students from Social Welfare Gurukul institutions who secured admissions into IITs and NITs this year, awarding each of them an encouragement grant of ₹1 lakh at the Secretariat.
- To curb ration misuse through technology, Minister for Civil Supplies Nadendla Manohar yesterday launched the distribution of smart ration cards in Vijayawada.
- Due to a surface circulation over the Bay of Bengal, the Amaravati Meteorological Centre forecast heavy to very heavy rains today in Srikakulam, Vizianagaram, Visakhapatnam, and Anakapalli districts.
- The Andhra Pradesh Central University set up in Bukkarayasamudram mandal of Anantapur district has emerged as the first "smart university" in the country, according to the Vice Chancellor.
- Under the Right to Education Act, the list of 11,000 free admission seats reserved under the 25% quota in private schools was released yesterday by the State Project Director of Samagra Shiksha.
- The State Official Language Commission has been renamed as the "Mandali Venkata Krishna Rao Official Language Commission," according to orders issued yesterday by the Special Chief Secretary.

***Sports News:***

- In the Asian Shooting Championship in Kazakhstan, Neeru Dand won gold in Women's Trap, while the Indian team including Hyderabad's Esha Singh won bronze in the 25m Pistol category.
- At the World Youth Archery Championship, Andhra Pradesh's Tiruvuru Ganesh Maniratnam won gold in the Under-21 Men's Compound Team category, while Sharvari Pandey won gold in the Under-19 Women's category.
- At the U.S. Open Tennis Tournament, Russia's Daniil Medvedev was defeated in the first round of the Men's Singles.
- At the Commonwealth Weightlifting Championships in Ahmedabad, Mirabai Chanu won in the Women's 48 kg category.
- At the prestigious World Badminton Championship that began yesterday in Paris, Indian player Lakshya Sen lost in the first-round match.
- At the Sinquefield Cup Chess Tournament in St. Louis, Indian Grandmaster Praggnanandhaa recorded his fifth consecutive draw.

# <u>నేటి వార్తలు(26.08.2025)</u>

---

<u>నేటి ప్రత్యేకత:</u>

మహిళా సమానత్వ దినోత్సవం

భారతదేశంలోని మొట్టమొదటి సార్వత్రిక విశ్వవిద్యాలయం డా!! బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 1982 ఆగస్టు 26వ తేదీన హైదరాబాదులో ప్రారంభించబడింది.

ఫ్రెంచ్ రసాయన శాస్త్రవేత్త "ఆధునిక రసాయన శాస్త్ర పితామహుడు"గా పిలువబడే ఆంటోనీ లావోయిజర్ జయంతి(1743)

భారతదేశంలోని కలకత్తాలో మిషనరీస్ ఆఫ్ చారిటీ ని స్థాపించిన మానవతా మూర్తి , నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరీసా జయంతి(1910)

<u>అంతర్జాతీయ వార్తలు:</u>

- గాజా లోని ఖాన్ యూనిస్ లో గల నాసెర్ ఆసుపత్రిలో నిన్న ఇజ్రాయిల్ జరిపిన దాడిలో ఐదుగురు పాత్రికేయులతో సహా 20 మంది మరణించారు.
- యెమెన్ రాజధాని సనా లక్ష్యంగా ఆదివారం నాడు ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడులలో ఆరుగురు మృతి చెందగా 86 మంది గాయాల పాలయ్యారు.
- జమ్మూ కాశ్మీర్ లోని తావి నదిలో వరదలు వచ్చే అవకాశముందని పాకిస్తాన్ ను భారతదేశం నిన్న అప్రమత్తం చేసింది.
- భారత దేశంలో పర్యటిస్తున్న ఫిజీ ప్రధానమంత్రి సితివేణి రబుక నిన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సమావేశమై రెండు దేశాల మధ్య రక్షణ సంబంధాల అభివృద్ధికి ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.
- అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, సెర్గియో గోర్ ను భారతదేశంలో అమెరికా రాయబారిగా దక్షిణ మధ్య ఆసియాల పర్యవేక్షకుడిగా నియమించారు.

<u>జాతీయవార్తలు:</u>

- సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విపుల్ మనుభాయ్ పంచోలీ పేర్లను సిఫార్సు చేయాలని భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయించింది.
- కొత్తగా రూపొందించిన ఏకీకృత పింఛను పద్ధతి (యుపిఎస్) ఎంచుకున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు జాతీయ పింఛను విధానానికి (ఎన్ పి ఎస్ కు మారేందుకు అవకాశం కల్పిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ నిన్న ప్రకటన వెలువరించింది.
- వ్యాపార, నిషేధిత ప్రసంగాలు ప్రాథమిక హక్కుల పరిధిలోకి రావని దివ్యాంగులను అపహాస్యం చేసేలా మాట్లాడిన ఐదుగురు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.
- ఐ.ఐ.టి. మద్రాస్ భాగస్వామ్యంతో భారతదేశంలో విద్యార్థులు, విద్యావంతులు, పరిశోధకులు కృత్రిమ మేధ వినియోగంలో తోడ్పాటు అందించే తొలి లెర్నింగ్ ఎక్సెలరేటర్ ను ఓపెన్ ఏ ఐ నిన్న ప్రారంభించింది.
- జమ్మూ కాశ్మీర్ లోని అన్ని ప్రభుత్వ విభాగాలలో పెన్ డ్రైవ్ వాడకాన్ని, అధికారిక సమాచార బట్వాడా కు వాట్సాప్ మెసేజ్ సర్వీస్ ను వాడడాన్ని నిషేధిస్తూ జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

<u>రాష్ట్ర వార్తలు:</u>

- సాంఘిక సంక్షేమ గురుకులాలలో చదివి ఈ ఏడాది ఐఐటి, నిట్ లకు ఎంపికైన నీట్ గా విజయం సాధించిన 55 మంది విద్యార్థులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిన్న సచివాలయంలో అభినందించి ప్రోత్సాహకంగా రూ లక్ష రూపాయల చొప్పున అందజేశారు.
- సాంకేతికతతో రేషన్ దుర్వినియోగాన్ని అరికట్టడానికి స్మార్ట రేషన్ కార్డులు ప్రవేశపెట్టినట్లు నిన్న విజయవాడలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియజేశారు.
- బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం కారణంగా నేడు శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం అనకాపల్లి జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవచ్చని అమరావతి వాతావరణ కేంద్రం అంచనా వేసింది.
- అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం లో ఏర్పాటు అయిన ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం దేశంలోనే తొలి స్మార్ట్ యూనివర్సిటీగా నిలిచినట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వెల్లడించారు.
- విద్య హక్కు చట్టం కింద ప్రైవేటు పాఠశాలలలో 25% కోటా కింద ఉచిత ప్రవేశాలకు విద్యార్థులకు కేటాయించిన 11వేల సీట్ల జాబితాను సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ నిన్న విడుదల చేశారు.
- రాష్ట్ర అధికార భాషా సంఘం పేరును "మండలి వెంకటకృష్ణ రావు అధికార భాషా సంఘం"గా మారుస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నిన్న ఉత్తర్వులు జారీ చేశారు.

<u>క్రీడా వార్తలు:</u>

- కజకిస్తాన్ లో జరుగుతున్న ఆసియా షూటింగ్ ఛాంపియన్షిప్ మహిళల ట్రాప్ లో నీరూ దండ స్వర్ణ పతకం, 25 మీటర్ల పిస్టల్ విభాగంలో హైదరాబాద్ కు చెందిన ఇషా సింగ్ తో కూడిన భారత జట్టు కాంస్య పతకం సాధించారు.
- ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్షిప్ లో అండర్ 21 పురుషుల కాంపౌండ్ టీమ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన తిరువూరు గణేష్ మణిరత్నం, మహిళల అండర్ - 19 విభాగంలో శార్వరి పాండే లు స్వర్ణ పతకాలు సాధించారు.
- యూఎస్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ విభాగంలో రష్యాకు చెందిన మెద్వెదేవ్ తొలి రౌండులో ఓటమి పాలయ్యాడు.
- అహ్మదాబాద్ లో జరుగుతున్న కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్స్ లో మహిళలు 48 కేజీల విభాగంలో మీరాబాయి చాను విజేతగా నిలిచింది.
- పారిస్ లో నిన్న ప్రారంభమైన ప్రతిష్టాత్మక ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ లో భాగంగా నిన్న జరిగిన తొలి రౌండు మ్యాచ్ లో భారత ఆటగాడు లక్ష్యసేన్ ఓటమిపాలయ్యాడు.
- సెయింట్ లూయిస్ లో జరుగుతున్న సింక్ఫీల్డ్ కప్ చెస్ టోర్నమెంట్ లో భారత గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద వరుసగా 5వ గేమ్ ను డ్రా గా ముగించాడు.

**Today's News (28.08.2025)**

---

***Today's Significance:***

- Birth anniversary of famous German writer, poet, playwright, and scientist Johann Wolfgang von Goethe (1749)
- Birth anniversary of renowned Indian sitar maestro Ustad Vilayat Khan (1928)
- Death anniversary of prominent Telugu writer, playwright, and actor Bhamidipati Kameswara Rao (1989)

***International News:***

- The negotiations held in Switzerland over the past few days between Iranian representatives and the three European countries regarding a nuclear agreement have failed. As a result, European sanctions on Iran will continue.
- In the ongoing war between Ukraine and Russia, Ukraine has revealed that Russian forces have entered the eighth newly occupied region of Ukraine.
- In Damascus, Syria, an Israeli drone attack on the southern part of the city yesterday killed six Syrian soldiers.
- In Pakistan, due to heavy rains, the Ravi River flooded the Kartarpur corridor, submerging the area and leaving more than 100 people stranded inside the Gurdwara.
- Nepal's Prime Minister K. P. Sharma Oli will depart for China this Saturday on a five-day visit. During the trip, he will participate in the Shanghai Cooperation Organisation (SCO) Summit and also attend the military parade in Beijing.

***National News:***

- Due to heavy rains, flash floods occurred on the route to Mata Vaishno Devi temple in Reasi district, Jammu & Kashmir, raising the death toll to 41 people.
- Prime Minister Narendra Modi will visit Japan on August 28 and later attend the Shanghai Cooperation Organisation (SCO) Summit in China.
- The Union Cabinet, chaired by the Prime Minister, has decided to bid for hosting the 2030 Commonwealth Games in India, with Ahmedabad as the central venue.
- The Central Government has ordered that all school students must either possess Aadhaar cards or update their existing Aadhaar to avail the benefits of government schemes.
- Due to heavy rains in Kamareddy and Medak districts of Telangana, low-lying areas were submerged, and in one incident of a wall collapse, one person died.
- The Union Cabinet, under Prime Minister Narendra Modi's leadership, approved four new railway projects worth ₹12,328 crore.

***State News:***

- Under the leadership of State Women's Commission Chairperson Rayapati Shailaja, three-day conferences are being organized from August 28 to raise awareness on women's protection, rights, and laws.
- The Indian Meteorological Department (IMD) has forecast heavy rainfall in Andhra Pradesh. Cities like Vijayawada, Visakhapatnam, and Kakinada are expected to witness heavy rains and possible flooding.
- Train services were disrupted in Kamareddy-Medak after floodwaters overflowed onto the railway tracks due to torrential rains.
- Andhra Pradesh's Education Minister Nara Lokesh announced that the state government will build the largest Central Library in the country at Amaravati, spread across 200,000 sq. ft., and complete it within one year.
- According to the ASER Report, Andhra Pradesh ranks 14th in Foundational Literacy and Numeracy (FLN). Education Minister Nara Lokesh stated that steps will be taken to improve this ranking.

***Sports News:***

- In the ICC One-Day Cricket Rankings announced yesterday, Indian players Shubman Gill and Rohit Sharma retained the top two positions.
- Indian cricketer and bowler Ravichandran Ashwin announced his retirement from the IPL.
- In the Commonwealth Weightlifting Championships being held in Ahmedabad, Ajit Narayan won a gold medal in the men's 71kg category, while Nirupama Devi Seram won a silver medal in the women's 63kg category.
- In the Asian Shooting Championships in Kazakhstan, Indian shooter Anish Bhanwala won a silver medal in the Rapid Fire Pistol category.
- In the Sinquefield Cup Grand Chess Tournament being held in St. Louis, USA, Indian Grandmaster Praggnanandhaa drew his 8th round match yesterday.

## నేటి వార్తలు(28.08.2025)

---

**నేటి ప్రత్యేకత:**

ప్రముఖ జర్మన్ రచయిత కవి నాటక రచయిత శాస్త్రవేత్త జోసెఫ్ వోల్ఫ్ గాంగ్ వాన్ గేథే జయంతి(1749)

ప్రముఖ భారతీయ సితార్ విద్వాంసుడు ఉస్తాద్ విలాయత్ ఖాన్ జయంతి(1928)

ప్రముఖ తెలుగు రచయిత నాటక కర్త నటుడు భమిడిపాటి కామేశ్వరరావు వర్ధంతి (1989)

**అంతర్జాతీయ వార్తలు:**

- అణు ఒప్పందం కోసం మూడు ఐరోపాదేశాల ప్రతినిధులకు ఇరాన్ ప్రతినిధులకు గత కొన్ని రోజులుగా స్విట్జర్లాండ్ లో జరుగుతున్న చర్చలు విఫలమవడంతో తిరిగి ఇరాన్ పై ఐరోపా ఆంక్షలు కొనసాగనున్నాయి.
- ఉక్రెయిన్, రష్యా ల యుద్ధం లో భాగంగా రష్యా సైన్యం ఉక్రెయిన్ లోని 8వ నూతన ప్రాంతం లోకి ప్రవేశించినట్లు ఉక్రెయిన్ వెల్లడించింది.
- సిరియా రాజధాని డమాస్కస్ లోని దక్షిణ ప్రాంతంపై నిన్న ఇజ్రాయిల్ దళాలు జరిపిన డ్రోన్ దాడిలో ఆరుగురు సిరియన్ సైనికులు మరణించారు.
- పాకిస్తాన్ లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రావి నదికి సంభవించిన వరదల వలన కర్తార్ పూర్ నడవా లోకి వరదనీరు ముంచేత్తడంతో 100 మందికి పైగా గురుద్వారా లో చిక్కుకున్నారు.
- నేపాల్ ప్రధానమంత్రి కె పి శర్మ ఓలి ఐదు రోజుల పర్యటన కోసం ఈ శనివారం చైనా బయలుదేరనుండగా ఈ పర్యటనలో షాంఘై సహకార సంస్థ సమావేశంలో పాల్గొనటమే కాకుండా బీజింగ్ లో జరగనున్న మిలటరీ పెరేడ్ లో పాల్గొననున్నారు.

**జాతీయవార్తలు:**

- భారీ వర్షాల కారణంగా జమ్మూకాశ్మీర్ లోని రియాసీ జిల్లా మాతా వైష్ణోదేవి ఆలయం వెళ్ళే దారిలో సంభవించిన భారీ వరదల కారణంగా మరణించిన వారి సంఖ్య 41 కి చేరుకుంది.
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 28వ తేదీన జపాన్ లో పర్యటించి తదనంతరం చైనాలో జరిగే షాంఘై సహకార సంస్థ (ఎస్ సి ఓ) సమావేశంలో పాల్గొననున్నారు.
- 2030 లో జరిగే కామన్వెల్త్ క్రీడలను భారత్ లోని అహ్మదాబాద్ కేంద్రంగా నిర్వహించడానికి బిడ్ వేయాలని నిన్న ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రిమండలి నిర్ణయించింది.
- పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రభుత్వ పథకాల నుంచి లబ్ధి పొందడానికి ప్రతి ఒక్కరికి ఆధార్ కలిగి ఉండటం లేదా ఇదివరకే ఉన్న ఆధార్ ను అప్ డేట్ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.
- తెలంగాణలోని కామారెడ్డి మెదక్ జిల్లాలలో నిన్న కురిసిన భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కాదా గోడ కూలిన సంఘటనలో ఒక వ్యక్తి మరణించాడు.
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన నిన్న సమావేశమైన కేంద్ర మంత్రిమండలి రూ 12,328 కోట్ల విలువైన నాలుగు రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది.

**రాష్ట్ర వార్తలు:**

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఆధ్వర్యంలో మహిళల రక్షణ, హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 28 నుంచి మూడు రోజులపాటు సదస్సులు నిర్వహిస్తున్నారు.
- భారత వాతావరణ శాఖ (IMD) ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ వంటి జిల్లాల్లో వర్షపాతం, వరదల ప్రమాదం ఉంది.
- రైలు రాకపోకలకు అంతరాయం: కుండపోత వర్షాల కారణంగా కామారెడ్డి-మెదక్ రైల్వే ట్రాక్‌పై వరద నీరు ప్రవహించడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.
- రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో దేశంలోనే అతిపెద్ద సెంట్రల్ లైబ్రరీని రెండు లక్షల చదరపు అడుగులలో నిర్మించనున్నామని, ఏడాదిలోపు పూర్తి చేస్తామని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు.
- ASER నివేదిక ప్రకారం, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (FLN)లో ఆంధ్రప్రదేశ్ 14వ స్థానంలో ఉండగా, దీనిని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు.

**క్రీడా వార్తలు:**

- అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఐసీసీ నిన్న ప్రకటించిన వన్డే క్రికెట్ ర్యాంకింగ్స్ లో భారత ఆటగాళ్లు శుభ్ మన్ గిల్, రోహిత్ శర్మ లు తొలి రెండు స్థానాలలో కొనసాగుతున్నారు.
- భారత క్రికెట్ క్రీడాకారుడు, బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ ఐపీఎల్ నుంచి రిటైర్ అవుతున్నట్లు ప్రకటించారు.
- అహ్మదాబాద్ లో జరుగుతున్న కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్స్ లో భాగంగా నిన్న జరిగిన పోటీలలో పురుషుల 71 కేజీలపై భాగంలో అజిత్ నారాయణ స్వర్ణ పతకం, నెల 63 కేజీల విభాగంలో నిరుపమా దేవి సేరం రజత పతకం సాధించారు.
- కజకిస్థాన్ లో జరుగుతున్న ఆసియా షూటింగ్ చాంపియన్షిప్స్ లో భాగంగా నిన్న భారత షూటర్ అనీష్ భన్వాలా రాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో రజత పతకం సాధించాడు
- అమెరికా లోని సెయింట్ లూయిస్ లో జరుగుతున్న సింక్విఫీల్డ్ కప్ గ్రాండ్ చెస్ టోర్నమెంట్ లో నిన్న జరిగిన 8 వ రౌండ్ మ్యాచ్ ను భారత గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద డ్రా గా ముగించాడు.